
బుధవారం 1 ఏప్రిల్ 2026

https://www.telugudesam.org



# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు




విద్యుత్‌రంగం

## బలోపేతమే లక్ష్యం

- వివరాలు 10 లో..

క్వాంటం హార్డ్ వేర్ లక్ష్యం

# మేడ్ ఇన్ అమరావతి



- క్వాంటం అప్లికేషన్లతో ఏపీకే తొలి ప్రయోజనాలు
- ఏప్రిల్ 14న దేశంలోనే తొలి ఓపెన్ క్వాంటం కంప్యూటర్ రాజధానిలో ప్రారంభం
- క్వాంటం హార్డ్ వేర్ మాన్యుఫాక్చరింగ్ ఎకో సిస్టం రౌండ్‌టేబుల్ సదస్సులో సీఎం చంద్రబాబు



ఏప్రిల్ నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వైద్యా ధికారులు ప్రజల్లోకి వెళ్లాలని సీఎం సూచించారు. ప్రతీ నెల 4వ శనివారం 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్మెంట్' గ్రామసభలు, హెల్త్ క్యాంపులు,అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సంజీవని ప్రాజెక్టుపై క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం, నారావారిపల్లెలో సమర్ధవంతంగా అమలవుతోన్న ప్రాజెక్టును జూలై కల్లా రాష్ట్రమంతటా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. వచ్చే ఏడాదిలోగా రాష్ట్రంలో 56.40 లక్షల మందికి వైద్య పరీక్షలు జరపాలనే లక్ష్యాన్ని అధికారులకు సీఎం నిర్దేశించారు.

3



## ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి

- యూనిట్, బూత్‌లను బలోపేతంచేయాలి
- ఒక వ్యవస్థలా టీడీపీని తీర్చిదిద్దుతాం
- విజన్ నాయకుడు చంద్రబాబు ఉండటం మన అదృష్టం
- మీరంతా తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నేతలు
- క్లస్టర్ ఇన్‌ఛార్జిలతో 'కాఫీ కబుర్లు'లో లోకేష్ దిశానిర్దేశం

5



## అధికారుల పనితీరును ఇకపై నేరుగా ప్రజలకే చెబుతా

- పరిపాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తాం
- ఉద్యోగుల పనితీరు మెరుగుకు శిక్షణ కేంద్రాలు
- ఆర్టీజీఎస్ నుంచి శాఖల పనితీరుపై సీఎం సమీక్ష


4

ప్రతీ నెల 4వ శనివారం

## 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్‌మెంట్

- మెరుగైన ప్రజారోగ్యం కోసం గ్రామ సభలు, హెల్త్ క్యాంపులు
- ఏడాదిలో 56.4 లక్షలమందికి వైద్య పరీక్షలు -రూ.162 కోట్ల వ్యయం
- 5 పిల్లర్లతో పటిష్టంగా 'ఏపీ హెల్త్ మేనేజ్మెంట్ పాలసీ'
- సంజీవని ప్రాజెక్టుపై సమీక్షలో అధికారులతో సీఎం చంద్రబాబు
- జూలైకల్లా రాష్ట్రమంతటా సంజీవని అమలు

2



నెల్లూరు, కడప జిల్లాల్లో

## నేడు చంద్రబాబు పర్యటన

- వింజమూరులో పింఛన్ల పంపిణీ
- ఒంటిమిట్టలో సీతారాములకు పట్టువస్త్రాలు
- హాజరవుతున్న సీఎం దంపతులు
- రాత్రికి ఒంటిమిట్టలోనే సీఎం బస

- వివరాలు 2 లో..

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో మంత్రి లోకేష్ 86వ రోజు ప్రజాదర్బార్

- ప్రజలనుంచి వినతులు స్వీకరించిన మంత్రి
- అండగా ఉంటామని బాధితులకు భరోసా



6



## జగన్ క్రిమినల్ క్రెడిట్‌ను ఎవ్వరూ చోరీ చేయలేరు

- బాబాయిని చంపి, చిన్నమ్మ తాళితెంచిన వారిని కాపాడుతున్న జగన్
- రాష్ట్రానికి రాజధాని ఉండడం వైసీపీ నేతలకు ఇష్టం లేదు
- ఎక్సైజ్, గనుల మంత్రి కొల్లు రవీంద్ర ధ్వజం

10



## ఇంధన కొరత లేదు

- ఓటీపీ ద్వారా ఇంటివద్దే గ్యాస్ సిలిండర్ల డెలివరీ
- త్వరలో పైప్డ్ నాచురల్ ద్వారా గ్యాస్ సరఫరా
- ఏమైనా ఫిర్యాదులుంటే 1967కి కాల్ చేయండి
- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

9

చైతన్యరథం

# ప్రతీ నెల 4వ శనివారం 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్‌మెంట్'

- మెరుగైన ప్రజారోగ్యం కోసం గ్రామ సభలు, హెల్త్ క్యాంపులు
- ఏడాదిలో 56.4 లక్షలమందికి వైద్య పరీక్షలు - రూ.162 కోట్ల వ్యయం
- 5 పిల్లర్లతో పటిష్టంగా 'ఏపీ హెల్త్ మేనేజ్మెంట్ పాలసీ'
- సంజీవని ప్రాజెక్టుపై సమీక్షలో అధికారులతో సీఎం చంద్రబాబు
- జూలైకల్లా రాష్ట్రమంతటా సంజీవని అమలు



అమరావతి (చైతన్య రథం): మెరుగైన ప్రజారోగ్యం కోసం అందరూ ఉద్యమంలా కృషి చేయాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. ఏప్రిల్ నుంచి ఎంపీలు, ఎమ్మెల్యేలు, కలెక్టర్లు, వైద్యాధికారులు ప్రజల్లోకి వెళ్లాలని సీఎం సూచించారు. ప్రతీ నెల 4వ శనివారం 'స్వర్ణాంధ్ర పాపులేషన్ మేనేజ్మెంట్' గ్రామసభలు, హెల్త్ క్యాంపులు, అవగాహనా కార్యక్రమాలను నిర్వహించాలన్నారు. సంజీవని ప్రాజెక్టుపై క్యాంప్ కార్యాలయంలో మంగళవారం ముఖ్యమంత్రి చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. ఇప్పటికే చిత్తూరు జిల్లా, కుప్పం, నారావారిపల్లెలో సమర్ధవంతంగా అమలవుతోన్న ప్రాజెక్టును జూలై కల్లా రాష్ట్రమంతటా అమలయ్యేలా చూడాలని స్పష్టం చేశారు. వచ్చే ఏడాదిలోగా రాష్ట్రంలో 56.40 లక్షల మందికి వైద్య పరీక్షలు జరపాలనే లక్ష్యాన్ని అధికారులకు సీఎం నిర్దేశించారు. వైద్య పరీక్షల ఫలితాలను వాట్సప్ ద్వారా నేరుగా 48 గంటల్లో వారికి అందించాలన్నారు. అయితే ఇందుకోసం 904 మొబైల్ మెడికల్ యూనిట్ అవసరం కానున్నాయని, రూ.162 కోట్లు వ్యయం అవుతుందని అధికారులు వివరించగా... ముఖ్యమంత్రి అంగీకారం తెలిపారు. రాష్ట్రంలో ఇప్పటివరకు 3.14 లక్షల మంది సంజీవని డిజిటల్ నెర్వ్ సెంటర్ డేటాబేస్‌లో నమోదు చేసుకున్నారని అధికారులు వివరించారు. మరోవైపు వ్యక్తిగత హెల్త్ రికార్డ్ ఎప్పటికప్పుడు అప్డేట్ అయ్యేలా చూడాలని సీఎం ఈ సందర్భంగా అన్నారు. భవిష్యత్‌లో వైద్య ఖర్చులు తగ్గేలా సేవలు అందించగలగాలని, ప్రివెంటివ్ హెల్త్‌పై దృష్టి పెట్టాలన్నారు. యోగా, న్యూట్రిషన్, మెడిటేషన్, ప్రాణాయామం వంటివి తప్పనిసరిగా అనుసరించడం వల్ల చాలా వరకు ఆరోగ్య సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సీఎం చెప్పారు. సంజీవని ప్రాజెక్టు అమలవుతున్న చిత్తూరు జిల్లాలో ప్రజారోగ్యం ఏమేరకు మెరుగయ్యిందో పరిశీలించాలని సూచించారు.

### త్వరలో 'యూనివర్సల్ హెల్త్ పాలసీ'

మాతృత్వ, శక్తి, నైపుణ్యం, క్షేమ,సంజీవని... ఈ 5 పిల్లర్లతో త్వరలో 'ఏపీ హెల్త్ మేనేజ్మెంట్ పాలసీ' తీసుకురావాలని అధికారులకు సీఎం నిర్దేశించారు. త్వరలో ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ ద్వారా రాష్ట్రంలో యూనివర్సల్ హెల్త్ పాలసీ అమలుపైనా సీఎం సమీక్షించారు. యూనివర్సల్ హెల్త్ పాలసీలో భాగస్వామి అయ్యేందుకు పలు బీమా సంస్థలు ముందుకు వస్తున్నట్టు అధికారులు తెలిపారు. పీపీపీ విధానంలో చేపట్టదలచిన మెడికల్ కాలేజీల నిర్మాణంపై సీఎం చర్చించారు. వైద్యారోగ్య శాఖలో ఎక్కడా ఖాళీలు ఉండకూడదని, రేషనలైజేషన్ ద్వారా ఖాళీలు ఎప్పటికప్పుడు భర్తీ చేయాలని స్పష్టం చేశారు. ఫార్మసీ నెట్వర్క్, ల్యాబొరేటరీ ఇంటిగ్రేషన్ జరగాలన్నారు. అనారోగ్య సమస్యలు, అత్యవసరవ వైద్య పరిస్థితులు, వైద్య బృందం సూచనల మేరకు మాత్రమే గర్భిణులకు ఇకపై సిజేరియన్లు చేయాలని, మిగిలిన సమయంలో నార్మల్ డెలివరీలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. 20 శాతానికి మించి సిజేరియన్లు జరిగితే ఆడిటింగ్ చేయాలన్నారు. సమీక్షలో వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సాయిప్రసాద్, వైద్యారోగ్య శాఖ కార్యదర్శి సౌరబ్ గౌర్, సంయుక్త కార్యదర్శి రోణంకి గోపాలకృష్ణ పాల్గొన్నారు.


## నెల్లూరు, కడప జిల్లాల్లో నేడు చంద్రబాబు పర్యటన

- వింజమూరులో పింఛన్ల పంపిణీ
- ఒంటిమిట్టలో సీతారాములకు పట్టువస్త్రాలు
- హాజరవుతున్న సీఎం దంపతులు
- రాత్రికి ఒంటిమిట్టలోనే సీఎం బస

అమరావతి (చైతన్య రథం): నెల్లూరు, కడప జిల్లాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు బుధవారం పర్యటించనున్నారు. ఓవైపు పేదల సేవలో, మరోవైపు భగవంతుని సేవలో అన్నట్టుగా ఒకే రోజు రెండు కార్యక్రమాల్లో సీఎం చంద్రబాబు పాల్గొనున్నారు. మొదట నెల్లూరు జిల్లా, వింజమూరులో పేదల సేవలో కార్యక్రమంలో పాల్గొని లబ్దిదారులకు పింఛన్లు అందించనున్నారు. ఈ కార్యక్రమం అనంతరం సీఎం చంద్రబాబు నేరుగా ఒంటిమిట్టకు వెళ్లి సీతారాముల వారి కళ్యాణ మహోత్సవం సంధర్భంగా సీతారాముల వారికి సతీసమేతంగా పట్టువస్త్రాలు, తలంబ్రాలను సమర్పిస్తారు.

### 22 నెలల్లో రూ.60,437 కోట్లు పంపిణీ

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పేదలకు నేరుగా అతిపెద్ద నగదు బదిలీ ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పథకం ద్వారా జరుగుతోంది. 22 నెలల్లోనే రూ.60,437 కోట్లను ప్రభుత్వం పింఛన్ల



రూపంలో పేదలకు అందించింది. ఈ ఏప్రిల్ నెలలో రాష్ట్ర వ్యాప్తంగా 62.60 లక్షల మందికి పింఛనుదారులకు రూ.2,724 కోట్లను విడుదల చేసింది. ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో సీఎం పాల్గొనే నెల్లూరు జిల్లాలో 2.91 లక్షల మందికి రూ.128 కోట్లు, ఉదయగిరి నియోజకవర్గంలో 39,330 మందికి రూ.17.81 కోట్లు, వింజమూరు మండలంలో 5,484 మందికి రూ.2.47 కోట్లను ప్రభుత్వం పింఛన్లు ఇవ్వనుంది. నెల్లూరు జిల్లా వింజమూరు పర్యటన అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా కడప జిల్లా ఒంటిమిట్ట చేరుకుంటారు. ఒంటిమిట్టలో సీతారాముల కళ్యాణ మహోత్సవం సందర్భంగా పట్టువస్త్రాలు, తలంబ్రాలు సమర్పిస్తారు.

### సీఎం పర్యటన జరిగేదిలా...

బుధవారం ఉదయం 10 గంటలకు అమరావతి నుంచి బయలుదేరి 11 గంటలకు సీఎం చంద్రబాబు వింజమూరు చేరుకుంటారు. వింజమూరులోని ఉత్తర ఎస్సీ కాలనీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీని చేపడతారు... లబ్ధిదారుల యోగక్షేమాలను అడిగి తెలుసుకుంటారు. అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు పాతూరు ట్యాంక్ బండ్ వద్ద ఏర్పాటు చేసిన ప్రజావేదిక సభలో పాల్గొంటారు. 02.15 గంటలకు ఉదయగిరి నియోజకవర్గ టీడీపీ నేతలు, కార్యకర్తలతో సమావేశమవుతారు. ఈ కార్యక్రమాన్ని ముగించుకుని సాయంత్రం 04.25 గంటలకు ఒంటిమిట్టకు సీఎం చేరుకుంటారు. 06.15 గంటలకు కోదండ రామస్వామికి పట్టువస్త్రాలు సమర్పిస్తారు. 06.45 గంటలకు కళ్యాణవేదికలో నిర్వహించే సీతారాముల వారి కళ్యాణ మహోత్సవంలో పాల్గొని స్వామి వార్లకు పట్టువస్త్రాలు, తలంబ్రాలను అందజేస్తారు. ఈ కార్యక్రమంలో సీఎం సతీమణి భువనేశ్వరి పాల్గొంటారు. బుధవారం రాత్రికి ఒంటిమిట్టలోనే ముఖ్యమంత్రి చంద్రబాబు బస చేయనున్నారు.

## కార్యకర్త కుటుంబానికి మంత్రి లోకేష్ అండ



- గతేడాది కర్నూలు వద్ద విద్యుత్ షాక్ తగిలి అర్జున్ మృతి
- బాధిత కుటుంబాన్ని కలిసిన మంత్రి లోకేష్
- ధైర్యంగా ఉండాలని, జీవితాంతం అండగా ఉంటానని భరోసా

మంగళగిరి(చైతన్యరథం): తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులకు ఎప్పుడు,ఏ ఆపద వచ్చినా అండగా నిలిచే మంత్రి నారా లోకేష్ మరోసారి తన ఉదారత చాటుకున్నారు. గతేడాది కర్నూలుజిల్లా నన్నూరు వద్ద విద్యుత్ షాక్ తగిలి మునగాలపాడు గ్రామానికి చెందిన టీడీపీ కార్యకర్త ఎమ్. అర్జున్ మృతిచెందాడు. అర్జున్ కుటుంబ సభ్యులను మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయానికి మంత్రి పిలిపించారు. దివంగత అర్జున్ తల్లిదండ్రులు మస్టిక్ మద్దిలేటి, రాణితోపాటు సోదరి కోమలితో మంత్రి ప్రత్యేకంగా మాట్లాడారు.వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.అర్జున్ మరణంబాధించిందని చెప్పారు. కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు. అర్జున్ సోదరి కోమలి చదువు వివరాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ బాధ్యత తాను తీసుకుంటానని, జీవితాంతం అండగా ఉంటానని మంత్రి వారికి భరోసా ఇచ్చారు. తమ కుటుంబానికి అండగా నిలవడంపట్ల మంత్రి నారా లోకేష్‌కు అర్జున్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు.



చైతన్యరథం

## క్వాంటం హార్డ్ వేర్ లక్ష్యం

# మేడ్ ఇన్ అమరావతి

- క్వాంటం అప్లికేషన్లతో ఏపీకే తొలి ప్రయోజనాలు
- ఏప్రిల్ 14న దేశంలోనే తొలి ఓపెన్ క్వాంటం కంప్యూటర్ రాజధానిలో ప్రారంభం
- క్వాంటం హార్డ్ వేర్ మాన్యుఫాక్చరింగ్ ఎకో సిస్టం రౌండ్‌టేబుల్ సదస్సులో సీఎం చంద్రబాబు



అమరావతి (చైతన్య రథం): రాజధాని అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీ దేశానికి ఓ నూతన దిశను అందిస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు. జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యాలను తొలిగా అందిపుచ్చుకుని ఏర్పాటు చేసిన అమరావతి క్వాంటం వ్యాలీ దేశానికి ప్రగతి ప్రేరకంగా మారుతుందన్నారు. సచివాలయంలో ఏర్పాటు చేసిన అమరావతి క్వాంటం వ్యాలీ క్వాంటం హార్డ్‌వేర్ మాన్యుఫాక్చరింగ్ ఎకోసిస్టమ్‌పై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశానికి ముఖ్యమంత్రి హాజరయ్యారు. కార్యక్రమానికి నేషనల్ క్వాంటం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి, స్టేట్ క్వాంటం మిషన్ డైరెక్టర్ సీవీ శ్రీధర్, ఐబీఎం డైరెక్టర్ అమిత్ సింఘీ, కేంద్ర ప్రభుత్వరంగ సంస్థలు సీడాక్, సీడాట్, డీఆర్ డీఓ, నేవల్ సైన్స్ టెక్నాలాజికల్ లేబొరేటరీ, బార్క్ సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు. క్యూబిట్ ఫోర్స్, క్యూబీట్స్, క్వాంటం ఏఐ గ్లోబల్, క్యూపిఐ ఏఐ, ఆటోమియోనిక్స్ , తిరుపతి ఐఐటీ ప్రొఫెసర్ సత్యనారాయణ హాజరయ్యారు. మద్రాస్ ఐఐటీ ప్రొఫెసర్ కామకోటి వర్చువల్ గా ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి క్వాంటం కంప్యూటర్ పరికరాల తయారీ కంపెనీలు, క్రయోజనిక్స్, ఫోటోనిక్స్, పవర్ ఎలక్ట్రానిక్స్ కంపెనీల ప్రతినిధులు సైతం హాజరయ్యారు. వారిని ఉద్దేశించి సీఎం ప్రసంగిస్తూ.. రెండేళ్లలో దేశీయంగా క్వాంటం కంప్యూటింగ్ పరికరాల ఉత్పత్తి దిశగా కార్యాచరణ చేపట్టాలని సూచించారు. త్వరలో సిద్ధం కానున్న ఏక్యూవీ నుంచి క్వాంటం కంప్యూటింగ్ పరికరాలు, ఇతర హార్డ్ వేర్ ఉత్పత్తి, అల్గారిథమ్స్ రూపకల్పన వంటివి చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. 2030 నాటికి ప్రపంచ వ్యాప్తంగా 5 గ్లోబల్ క్వాంటం హబ్స్‌లో ఒకటిగా ఏపీని తీర్చిదిద్దేలా కార్యాచరణ చేపట్టాలని రౌండ్ టేబుల్ సమావేశంలో అభిప్రాయం వ్యక్తమైంది. అమరావతి క్వాంటం వ్యాలీలో దీనికి అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనతోపాటు హార్డ్‌వేర్, ఎకోసిస్టం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. బయోఫౌండ్రీ సహా వివిధ స్టార్టప్ ల సహకారంతో డిజైన్లు, ఆవిష్కరణలు, పరిశోధన చేపట్టాలని సమావేశంలో చర్చించారు. మేడ్ ఇన్ అమరావతి క్వాంటం కంప్యూటర్ పరికరాల ఉత్పత్తికి విస్తృత ప్రయత్నాలు చేయాలని సూచించారు. దేశంలో తొలి క్వాంటం కంప్యూటింగ్ పాలసీ కలిగిన రాష్ట్రంగా ఏపీ ఇప్పటికే క్వాంటం టెక్నాలజీ ప్రయాణాన్ని ప్రారంభించిందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విజయవాడలోని మేధా టవర్స్‌లో ఇప్పటికే తాత్కాలికంగా క్వాంటం కంప్యూటింగ్ మిషన్ కార్యాలయం కార్యకలాపాలు ప్రారంభం అయ్యాయని వివరించారు.

### ఏపీకే క్వాంటం తొలి ప్రయోజనాలు

మూడు దశాబ్దాల క్రితం ఐటీని, ఇప్పుడు క్వాంటం కంప్యూటింగ్ టెక్నాలజీని ఫస్ట్ మూవర్ అడ్వాంటేజ్ గా అందిపుచ్చుకుంటున్నామని ముఖ్యమంత్రి వివరించారు. గతంలో ఐటీలో నిపుణుల్ని తయారుచేయడానికి ఇంజనీరింగ్ కాలేజీలు, ట్రిపుల్ ఐటీలను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేసుకున్నామని... ఇప్పుడు క్వాంటం టెక్నాలజీని అందిపుచ్చుకునేలా నిపుణులకు శిక్షణ ఇస్తున్నామని వివరించారు. వైసర్, ఐబీఎం లాంటి సంస్థల సహకారంతో యువతకు క్వాంటంలో నైపుణ్యాలు పెంచుతున్నామన్నారు. అవేర్ ద్వారా రియల్ టైమ్ డేటా సేకరించటంతో పాటు రియల్ టైమ్‌లో నిర్ణయాలు జరిగేలా చర్యలు చేపట్టామన్నారు. ఏఐ డాక్టర్, ఏఐ ట్యూటర్, ఏఐ అగ్రానమిస్ట్ లాంటి సేవలు పౌరులకు అందాల్సి ఉందన్నారు. ఆధునిక టెక్నాలజీలను తొలిగా అందిపుచ్చుకున్న వారికే ఎప్పుడూ ప్రయోజనాలు దక్కుతాయని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. ఐటీ ద్వారా హైదరాబాద్ నాలెడ్జి ఎకానమీగా మారిందని తద్వారా సేవల రంగం పెరిగి దేశానికి ప్రయోజనం కలుగుతోందన్నారు. భవిష్యత్తు అంతా ఇక క్వాంటం కంప్యూటింగ్‌దేనని జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యానికి అనుగుణంగా ఏక్యూవీని ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. ఐబీఎం, టీసీఎస్, ఎల్‌అండ్ టీ సహకారంతో దేశంలోనే తొలి క్వాంటం కంప్యూటర్ ఏపీలో ఏర్పాటు అవుతోందని సీఎం వివరించారు.

రాజధాని అమరావతిలో క్వాంటం వ్యాలీలో నిర్మిస్తున్న 8 టవర్లలో క్వాంటం కంప్యూటింగ్ సెంటర్‌తో పాటు ఆవిష్కరణలు, పరిశోధనలతో పాటు స్టార్టప్‌లకు కూడా అవకాశం కల్పిస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. క్వాంటం హార్డ్ వేర్ దిగుమతి కాకుండా ఇక్కడే తయారు చేసుకోవాలన్న లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలియచేశారు. క్వాంటం పరికరాలు, టెక్నాలజీ, క్రయోజనిక్స్, అల్గారిథమ్స్ ఇలా మనమే తయారు చేసుకునేలా కార్యాచరణ చేపట్టాలని ముఖ్యమంత్రి దిశానిర్దేశం చేశారు. క్వాంటం కంప్యూటింగ్ వ్యాలీతో అమరావతి ఇక భవిష్యత్ నగరంగా అత్యుత్తమ లివబుల్ సిటీగా మారుతుందన్నారు. దీనికి అవసరమైన టెక్నాలజీని, భాగస్వామ్యాన్ని అందించాలని జాతీయ క్వాంటం మిషన్ ను ముఖ్యమంత్రి కోరారు.

### ఏప్రిల్ 14న అందుబాటులోకి తొలి ఓపెన్ క్వాంటం కంప్యూటర్

దేశంలోనే తొలి ఓపెన్ క్వాంటం కంప్యూటర్ అమరావతిలో ఏప్రిల్ 14 తేదీ నుంచి అందరికీ అందుబాటులోకి తీసుకురానున్నట్టు క్యూబిట్ ఫోర్స్ సంస్థ డైరెక్టర్ వెంకట్ సుబ్రమణ్యన్, ఎస్‌ఆర్‌ఎం యూనివర్సిటీ వీసీ ప్రొఫెసర్ సతీష్‌కుమార్ ముఖ్య మంత్రికి వివరించారు. విద్యార్థులు, పరిశోధకులకు ఈ క్వాంటం కంప్యూటర్ టెస్టింగ్ కోసం సిద్ధంగా ఉంటుందని తెలిపారు. క్వాంటం ఎకోసిస్టమ్‌కు అనువుగా టెస్ట్ బెడ్స్, సర్టిఫికేషన్ లాంటివి ఉండాలని కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ సీడాక్ ఈడీ సుదర్శన్ వివరించారు. క్వాంటం సిమ్యులేటర్స్ తో పాటు బయోసెన్సార్స్, మినరల్ సెన్సార్స్, లేజర్ అప్లికేషన్స్ అమరావతి క్వాంటం వ్యాలీలో అందించేందుకు సిద్ధమని వివిధ క్వాంటం కంప్యూటింగ్ సంస్థలు ముఖ్యమంత్రికి తెలియచేశాయి. జాతీయ క్వాంటం మిషన్ లక్ష్యాలను అందిపుచ్చుకోవటంలో ఏపీ అగ్రస్థానంలో ఉందని ఎన్ క్యూఎం మిషన్ డైరెక్టర్ జేబీవీ రెడ్డి ముఖ్యమంత్రికి తెలిపారు. మొత్తంగా 30కి పైగా క్వాంటం కంప్యూటింగ్ పరికరాల తయారీ కంపెనీలు ఈ రౌండ్ టేబుల్ సమావేశానికి హాజరయ్యాయి. 15 కంపెనీలతో ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వం అవగాహనా ఒప్పందాలను కుదుర్చుకుంది. విజయవాడలోని మేధా టవర్స్‌లో 7 సంస్థలు ఇప్పటికే తమ కార్యకలాపాలను ప్రారంభించాయి.







జైనుల ఆధ్యాత్మిక గురువు మహావీర్ జయంతి సందర్భంగా మంగళవారం ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళి అర్పిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు.






ఒప్పో ఎండి తస్లీమ్ ఆరిఫ్ సీఎం చంద్రబాబును సచివాలయంలో కలిసి రూ.50.59 లక్షల చెక్కును అందజేశారు. స్వర్ణాంధ్ర పీ4 ఫౌండేషన్ కోసం చెక్కును అందిస్తున్నట్టు తెలిపారు. తస్లీమ్‌ను ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు అభినందించారు. పేదరిక నిర్మూలన కోసం తెచ్చిన పీ4 కార్యక్రమం స్ఫూర్తిదాయకమని తస్లీమ్ ఆరిఫ్ కొనియాడారు.

# అధికారుల పనితీరును ఇకపై నేరుగా ప్రజలకే చెబుతా

- పరిపాలనలో పారదర్శకతకు పెద్దపీట వేస్తాం
- ఉద్యోగుల పనితీరు మెరుగుకు శిక్షణ కేంద్రాలు
- ఆర్టీజీఎస్ నుంచి శాఖల పనితీరుపై సీఎం సమీక్ష



అమరావతి (చైతన్యరథం): పరిపాలనలో ఎలాంటి లోపాలు.. అధికారుల పనితీరులో ఎలాంటి లోటు పాట్లు ఉండకూడదని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టంచేశారు. ఇకపై ఉన్నతస్థాయి ఉద్యోగులు మొదలుకుని... క్షేత్రస్థాయిలో పనిచేసే ఉద్యోగులందరి పనితీరును ఎప్పటికప్పుడు బేరీజు వేస్తామన్నారు. పనితీరు బాగున్న అధికారులను మరింత ప్రోత్సహిస్తామని...పనితీరు సరిగా లేనివారిని గాడిలో పెడతామని.. అప్పటికీ మారకుంటే నిబంధనల ప్రకారం వ్యవహరిస్తామని చెప్పారు. ఇకపై జిల్లాల పర్యటనకు వెళ్లే సందర్భంలో వివిధశాఖల పనితీరును నేరుగా పరిశీలిస్తానని వెల్లడించారు. మంగళవారం రాష్ట్ర సచివాలయంలోని ఆర్టీజీఎస్ నుంచి వివిధ శాఖల పనితీరుపై ముఖ్యమంత్రి సమీక్షించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ..." ప్రభుత్వం చాలా మంచి కార్యక్రమాలు చేపడుతోంది. గతంలో ఎప్పుడూ లేని విధంగా పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోంది. వీటిని సమర్థవంతంగా అమలు చేయడాన్ని ప్రాధాన్యతగా తీసుకుంటూనే... వీటిని ప్రజల్లోకి తీసుకెళ్లడాన్ని కూడా అంతే ప్రాధాన్యతగా తీసుకోవాలి. జిల్లాల్లోని పరిపాలనా యంత్రాంగం కూడా సోషల్ మీడియాలో చురుగ్గా ఉండాలి. తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టడమే కాకుండా... ప్రభుత్వం చేసే మంచి కార్యక్రమాలను, అభివృద్ధిని ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలి. ఈ మేరకు సోషల్ మీడియా ఇన్ ఫ్లూయన్సర్ల సేవలు వినియోగించుకోవాలి. ఇకపై నేను జిల్లాల పర్యటనలకు వెళ్లిన సందర్భాల్లో పరిస్థితిని బట్టి ఆకస్మిక తనిఖీలు చేస్తాను. శాఖల పనితీరును.. అధికారులు, ఉద్యోగుల పనితీరును కూడా క్షేత్ర స్థాయిలోనే విశ్లేషిస్తా. ప్రజలకు వాస్తవాలను స్వయంగా నేనే వివరిస్తాను. ప్రభుత్వం పారదర్శకంగా పని చేస్తుందనే విషయం ప్రజలకు అర్థం కావాలి. అధికారులు, ఉద్యోగులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విధులు నిర్వహించుకునేలా చూస్తాం. ప్రభుత్వ సేవలు అందించే విషయంలో ఏమైనా సాంకేతిక, పరిపాలనా పరమైన ఇబ్బందులుంటే వాటిని తొలగించాలి. ఉద్యోగుల పనితీరును మెరుగుపరిచేలా.. వారికి అవసరమైన శిక్షణ ఇస్తాం. ఈ మేరకు అమరావతిలో రాష్ట్రస్థాయి శిక్షణ కేంద్రాన్ని, వివిధ ప్రాంతాల్లో జోనల్ వారీగా శిక్షణ కేంద్రాలను ఏర్పాటు చేసుకోవాలి."అని ముఖ్యమంత్రి సూచించారు.

### కుల ధృవీకరణ పత్రాల జారీలో లోటుపాట్లను సరిదిద్దాలి

"ప్రభుత్వం అందించే ప్రతి సేవలో ప్రజా కోణం అనేది మరిచిపోకూడదు. మనం అందించే సేవలు ప్రజలకు చేరువ కావడంతోపాటు... వారిని సంతృప్తి పరిచేలా చూడాలి. ప్రభుత్వం మన కోసం ఉంది.. మనకు అండగా నిలిచేందుకు ఉంది అనే నమ్మకాన్ని ప్రజల్లోకలిగించేలా ఉద్యోగులు విధులు నిర్వర్తించాలి. ఎలాంటి ఫలితం ఆశించకుండా... ప్రజలకు అద్భుతంగా సేవలందించే ఉద్యోగులు ఉంటారు. సంజీవని సహా వివిధ ప్రభుత్వ సేవలను టెక్నాలజీ ద్వారా ఏ విధంగా అందుకోవచ్చనే అంశంపై ప్రజలకు అగాహన కల్పించాలి. అలాంటి వారికి గుర్తింపు దక్కేలా చూస్తాం. కుల ధృవీకరణ పత్రాల విషయంలో కొన్ని పొరపాట్లు చోటు చేసుకుంటన్నాయి. పొరపాట్లు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. గత ప్రభుత్వ హయాంలో జరిగిన పొరపాట్ల కారణంగా కుల ధృవీకరణ పత్రాల విషయంలో తేడాలు జరిగాయి. అలాంటి వాటిని సరి చేయాలి. కుల ధృవీకరణ పత్రాలు దుర్వినియోగం కాకుండా అధికారులు శ్రద్ధ తీసుకోవాలి. శాంతి భద్రతల విషయంలో... మిస్సింగ్ పర్సన్స్ ట్రేస్ చేసే అంశంలో, సంఘ విద్రోహ శక్తులను గుర్తించే విషయంలో టెక్నాలజీని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలి. సీసీటీవీ నెట్ వర్క్ ను మరింత బలోపేతం చేసుకోవాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ద్వారా యువతలో ఉన్న టాలెంట్ వెలికి తీయాలి. స్టార్టప్ కంపెనీలను ప్రోత్సహించాలి. ఎన్విడియా వంటి ప్రముఖ సంస్థలతో రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ ఎంఓయూ కుదుర్చుకుని కలిసి పని చేయాలి. రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ కేంద్రాలను త్వరలో సందర్శిస్తాను. యూనివర్శిటీల్లో కూడా రతన్ టాటా ఇన్నోవేషన్ హబ్ అందిస్తున్న సేవలను ప్రమోట్ చేయాలి. కుప్పంలో ఆగస్త్య వంటి సంస్థలు పిల్లల్లో నైపుణ్యాలను వెలికి తీస్తున్నాయి. అలాంటి సంస్థలతో అధికారులు సంప్రదింపులు జరపాలి. ఈ సమీక్షలో సీఎస్ సాయి ప్రసాద్ సహా వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.



కూటమి ప్రభుత్వం మహిళల భద్రతకు తీసుకుంటున్న చర్యలకు మద్దతుగా బోయ మంజునాథ్ హిందూపురం నుంచి సైకిల్ యాత్ర చేపట్టి అమరావతికి చేరుకున్నారు. సచివాలయంలో మంగళవారం సీఎం చంద్రబాబును కలిసి తన సైకిల్ యాత్రను వివరించారు. 14 రోజులపాటు 726 కి.మీమేర సైకిల్‌పై ప్రయాణించి అమరావతి వచ్చినట్టు తెలిపారు. మైనర్ బాలికలపై లైంగిక దాడులు, వేధింపులనుంచి రక్షణ కోసం తీసుకొచ్చిన పోక్సో చట్టంపై మరింత ప్రచారాన్ని కల్పించడంతో పాటు చైతన్యాన్ని తీసుకురావాలని కోరారు. మహిళలపట్ల గౌరవాన్ని కలిగి ఉన్న మంజునాథ్‌ను సీఎం చంద్రబాబు అభినందించారు. అనంతరం మంజునాథ్ కోరిక మేరకు సీఎం చంద్రబాబు సైకిల్ తొక్కారు.

## ఏపీ పంచాయతీరాజ్ శాఖకు ఐదు జాతీయ అవార్డులు

### ప్రశంసలు కురిపించిన సీఎం చంద్రబాబు

అమరావతి(చైతన్యరథం): ఏపీ పంచాయతీ రాజ్‌శాఖను ఐదు జాతీయఅవార్డులు వరించాయి. రెండువిభాగాల్లో ప్రథమ, ఒక విభాగంలో ద్వితీయ, మరో రెండింట తృతీయ పురస్కారాలు లభించాయి. రాష్ట్రీయ గ్రామస్వరాజ్ అభియాన్, జల్ సంచయ్-జన్ భాగీదారిలో దేశంలోనే ఏపీ ప్రథమస్థానంలో నిలిచింది. వైకాపా హయాంలో 24వ స్థానంలో ఉన్న ఏపీ పంచాయతీరాజ్‌శాఖ..నేడు దేశంలోనే తొలిస్థానానికి చేరింది. జాతీయస్థాయి అవార్డులు సాధించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాభివృద్ధే రాష్ట్రాభివృద్ధి అని బలంగా విశ్వసించే ప్రభుత్వంగా పల్లెల్లో వెలుగులు నింపుతున్నామని ముఖ్యమంత్రి అన్నారు. సుపరిపాలన, పేదరిక నిర్మూలన-జీవనోపాధి, మౌలిక సదుపాయాలు, ఉత్తమ మండలం, మహిళా స్నేహపూర్వక పంచాయతీవంటి ఐదు అంశాల్లో వచ్చిన అవార్డులు 21 నెలల సుపరిపాలనకు అద్దం పడుతున్నాయని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. అత్యుత్తమ విధానాలు, సంస్కరణలతో పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖను ముందుకు నడిపిస్తున్న ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్‌కు,ఆశాఖ అధికారులకు, ఉద్యోగులకు సీఎం అభినందనలు తెలిపారు. గ్రామ స్వరాజ్య స్థాపనలో మరెన్నో విజయాలు అందుకోవాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు.

## నెరవేరిన మరో యువగళం హామీ

### చేనేతలపై అభిమానాన్ని మరోమారు చాటుకున్న లోకేష్

అమరావతి(చైతన్యరథం): చేనేతలు తమ ఆత్మబంధువులని చెప్పే మంత్రి, యువనేత నారా లోకేష్ వారిపై తమ అభిమానాన్ని మరోమారు చాటుకున్నారు. యువగళం పాదయాత్రలో యువనేత నారా లోకేష్ ఇచ్చిన మరో హామీని ప్రజాప్రభుత్వం నెరవేర్చింది. అనంతపురం జిల్లా ధర్మవరం నియోజకవర్గంలో పాద యాత్ర సందర్భంగా చేనేతలు పడుతున్న కష్టాలను చూసిన లోకేష్ చలించిపోయారు. తాము అధికారం లోకి వచ్చాక మగ్గాలున్న చేనేతలకు ఉచిత విద్యుత్ ఇస్తామని అప్పట్లో హామీ ఇచ్చారు. ఆ మాట మేరకు నేతన్నలకు ఏపీ ప్రభుత్వం తాజాగా గుడ్ న్యూస్ చెప్పింది. చేనేత మగ్గాలకు నెలకు 200యూనిట్లు, మరమగ్గాలకు నెలకు 500యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించిన ప్రభుత్వం... బుధవారంనుంచే ఈ పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించింది.

## చల్లపల్లి స్టేషన్‌లో పేలుడు

- ఘటనపై స్పందించిన హోంమంత్రి అనిత.
- ఎస్పీతో మాట్లాడి వివరాలు తెలుసుకున్న మంత్రి
- పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశం

చల్లపల్లి (చైతన్యరథం): కృష్ణా జిల్లాలోని చల్లపల్లి పోలీస్‌స్టేషన్‌లో జరిగిన బాణసంచా పేలుడు ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఘటన దురదృష్టకరమన్నారు. వెంటనే స్పందించిన మంత్రి జిల్లా ఎస్పీతో ఫోన్‌లో మాట్లాడి పూర్తివివరాలు తెలుసుకున్నారు. ప్రమాదంలో గాయపడిన ఎస్ఐ దుర్గాంజనేయులు, కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా సహా ఇతర సిబ్బందికి తక్షణం మెరుగైన వైద్య చికిత్స అందించాలని మంత్రి ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన వారిని విజయవాడలోని ఆస్పత్రికి తరలించి ప్రత్యేక వైద్యం అందించాలని అధికారులను సూచించారు. బాధితులకు ప్రభు త్వం అన్ని విధాలా అండగా ఉంటుందని మంత్రి హామీ ఇచ్చారు. ఘటనకు సంబంధించి సమగ్ర నివేదికను సేకరించాలని, భవిష్యత్తులో ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆమె ఆదేశాలు జారీ చేశారు.

# ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి









- యూనిట్, బూత్‌లను బలోపేతంచేయాలి
- ఒక వ్యవస్థలా టీడీపీని తీర్చిదిద్దుతాం
- వినే నాయకుడు చంద్రబాబు ఉండటం మన అదృష్టం
- మీరంతా తెలుగుదేశం పార్టీ భవిష్యత్ నేతలు
- క్లస్టర్ ఇన్‌ఛార్జిలతో 'కాఫీ కబుర్లు'లో లోకేష్ దిశానిర్దేశం

మంగళగిరి (చైతన్య రథం): టీడీపీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై వారిసమస్యల పరిష్కారానికి కృషిచేయాలని విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ పిలుపునిచ్చారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ క్లస్టర్ ఇంఛార్జ్‌లకు శిక్షణ తరగతుల్లో భాగంగా 'కాఫీ కబుర్లు' కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. "మిమ్మల్నందరినీ నాయకులుగా చూస్తున్నాం. తెలుగుదేశంపార్టీ భవిష్యత్‌గా మిమ్మల్నిచూస్తున్నాం. రాబోయే నాలుగు దశాబ్దాలు పార్టీ ఏవిధంగా నడవాలో ఇక్కడున్న మీరే నిర్ణయించబోతున్నారు. తెలుగుదేశం పార్టీ యూనివర్సిటీలాంటిది.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, రెండో ముఖ్యమంత్రి తెలుగుదేశం ప్రొడక్ట్. టీడీపీ నాయకులను తయారుచేసే కార్ఖానా. తెలుగుదేశం పార్టీ నిరంతరం మారుతూ వచ్చింది. మారుతున్న కాలానికి అనుగుణంగా పార్టీ నిరంతరం మారుతూ ఉండాలి. గ్రామస్థాయి నాయకుడు బాగా పనిచేస్తే వారిని గుర్తించి పొలిట్ బ్యూరోలో కూర్చోబెట్టాలి. రాబోయే పొలిట్‌బ్యూరోలో మీరు ఆ మార్పును చూడబోతున్నారు. మనందరి అదృష్టం వినే నాయకుడు చంద్రబాబు ఉన్నారు. పార్టీలో మార్పులు రావాలని, యువకులు రావాలని, పార్టీనీ మరింత బలోపేతం చేయాలని ఆయన మాకు దిశానిర్దేశం చేశారు. అందుకే మార్పులు తీసుకువచ్చి ముందుకు తీసుకెళుతున్నాం" అన్నారు.

### ఆశించిన మార్పు రావాలంటే కష్టపడాలి

"కార్యకర్తే అధినేత అనేశాసనాన్నిఅందరూ పాటించాలి. క్లస్టర్ ఇంఛార్జ్‌లు తమ పరిధిలోని యూనిట్, బూత్‌ల బలోపేతానికి కృషిచేయాల్సిన బాధ్యత ఉంది. మనం ఆశించిన మార్పు పార్టీలో తీసుకురావాలంటే చాలా కష్టపడాలి. పార్టీలో సంస్క రణల కోసం నేను చాలా పోరాడాను. పార్టీ ఒక్కసారి నిర్ణయం తీసుకున్న తర్వాత తూచాతప్పకుండా అమలుచేయాలి. చంద్రబాబు గారే మన అధినేత. మనందరం కార్యకర్తలం. ఆయనే మన సేనాధిపతి. మనం సైనికులం. దీనిని ప్రతిఒక్కరూ గుర్తుపెట్టుకోవాలి. నమ్ముకున్న సిద్ధాంతం కోసం ఎంతకాలమైనా పార్టీలో అంతర్గతంగా పోరాడాలి. పార్టీ ఆరు శాసనాలను ముందుకు తీసుకెళ్లాలి. పార్టీ నేతలు అలక వీడాలి. 2019-24 మధ్య ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నాం. మనం దేవాలయం అయిన పార్టీ కార్యాలయంపైనే దాడి చేశారు. చంద్రబాబు గారిని 53 రోజుల పాటు అక్రమంగా జైలులో నిర్బంధించారు. అమర్నాథ్ గౌడ్, దళిత డ్రైవర్ సుబ్రహ్మణ్యం, ఓంప్రతాప్ ను చంపారు. డాక్టర్ సుధాకర్ ను హింసించారు. అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించడంతో ఆత్మహత్యకు పాల్పడ్డారు. టీడీపీ కార్యకర్త తోట చంద్రయ్యను చంపారు. కోడెల శివప్రసాదరావును వేధించి ఆత్మహత్య చేసుకునే పరిస్థితి తీసుకువచ్చారు" అన్నారు.

### తెలుగుదేశం పార్టీ శాశ్వతం

"దేశంలో ఏ రాజకీయ పార్టీ కార్యకర్తలకు ఈ విధంగా శిక్షణ తరగతులు నిర్వహించడం లేదు. పార్టీ అనేది ఒక వ్యవస్థ. ఈ భూమిపైన మీరు, నేను శాశ్వతం కాదు. కానీ తెలుగుదేశం పార్టీ శాశ్వతం. ఒక వ్యవస్థలా తయారుచేయాలనేది నా లక్ష్యం. వ్యవస్థలో ఎప్పుడైతే నా అవసరం ఉండదో నేను విజయం సాధించినట్లు. వ్యవస్థ బలోపేతం కోసం అందరూ కృషిచేయాలి. 'మై టీడీపీ' యాప్ ద్వారా పార్టీలో కష్టపడి పనిచేసే వారిని గుర్తిస్తాం. పనిచేసే వారిని డైరెక్ట్ గా చంద్రబాబు గారు గుర్తించి పదవులు ఇస్తున్నారు. ఎవరి సిఫార్సులు చెల్లవు. 'మై టీడీపీ' యాప్ ద్వారా ఎవరైనా తమ అభిప్రాయాలు తెలియజేయవచ్చు" అని పేర్కొన్నారు.

### జగన్‌రెడ్డికి క్రెడిట్ చోరీ డిజార్డర్ వ్యాధి

"జగన్‌రెడ్డి క్రెడిట్ చోరీ డిజార్డర్ (సీసీడీ) వ్యాధితో బాధపడుతున్నారు. అనకాపల్లిలో ఆర్సెలార్ మిత్తల్ స్టీల్ ప్లాంట్, విశాఖలో డేటా సెంటర్, అనంతపురంలో కియా కార్ల పరిశ్రమ, భోగాపురం విమానాశ్రయం, బల్క్ డ్రగ్ పార్క్‌వంటి పరిశ్రమలు తానే తెచ్చానంటూ క్రెడిట్ చోరీకి పాల్పడుతున్నారు. ఆ జబ్బునుంచి త్వరగా కోలుకోవాలని కోరుకుంటున్నా" అంటూ లోకేష్ ఎద్దేవా చేశారు.

### ప్రజలతో మమేకమై సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి


"వైసీపీ అహంకార ధోరణి వల్ల 151 సీట్లు 11 అయ్యాయి. పార్టీ నేతలు, కార్యకర్తలు ఓర్పు, సహనంతో వ్యవహరించాలి. ప్రజలతో మమేకమై వారి సమస్యల పరిష్కారానికి కృషిచేయాలి. ప్రతి బూత్ కు వెళ్లడం ద్వారా 1985 తర్వాత మంగళగిరి నియోజకవర్గంలో విజయం సాధించాం. పార్టీ సొంతిల్లు, ప్రభుత్వం కిరాయి ఇల్లు వంటిది. పార్టీ కోసం ఎక్కువ సమయం కేటాయిస్తున్నాం. పార్టీ వల్లే మనకు ఈ గౌరవం లభిస్తోంది. మనం ఈ స్థాయిలో ఉన్నామంటే చంద్రబాబు గారి కృషే కారణం. కలిసికట్టుగా పనిచేయాలి. నమ్ముకున్న సిద్ధాంతం కోసం పోరాడాలి. పార్టీ పిలుపునిచ్చే కార్యక్రమాలు తూచా తప్పకుండా అమలుచేయాలి" అని ఈ సందర్భంగా మంత్రి లోకేష్ నిర్దేశించారు.







నేటి శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవానికి ముస్తాబైన ఒంటిమిట్ట ఆలయం చిత్రాలు..



చైతన్యరథం

## టీడీపీ కేంద్ర కార్యాలయంలో

# మంత్రి లోకేష్ 86వ రోజు ప్రజాదర్బార్

**ప్రజలనుంచి వినతులు స్వీకరించిన మంత్రి - అండగా ఉంటామని బాధితులకు భరోసా**











మంగళగిరి (చైతన్య రథం): మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో విద్య, ఐటీ మంత్రి నారా లోకేష్ 86వ రోజు ప్రజాదర్బార్ నిర్వహించారు. వివిధ జిల్లాల నుంచి వచ్చిన ప్రజలు, టీడీపీ కార్యకర్తలను కలిసి వారు ఎదుర్కొంటున్న సమస్యలపై వినతులు స్వీకరించారు. బ్రెయిన్ సంబంధిత వ్యాధితో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న తమ తండ్రికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా వైద్య సాయం అందించి ఆదుకోవాలని పశ్చిమగోదావరి జిల్లా తాడేపల్లిగూడెంకు చెందిన ఏ.అరవింద్ మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. కాకినాడ జిల్లా సామర్లకోట మండలం ఆర్.చంద్రంపాలెం గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నెలకొల్పాలని డి.తేజ కోరారు. అనకాపల్లిజిల్లా మాడుగుల గ్రామంలో ఉన్న మసీదు శిథిలావస్థకు చేరుకుందని, నూతన మసీదు నిర్మాణానికి సాయంఅందించాలని జామియా మసీదు కమిటీ సభ్యులు మంత్రి నారా లోకేష్‌ను కలిసి విజ్ఞప్తి చేశారు. వారసత్వంగా సంక్రమించిన తమ 0.36 ఎకరాల వ్యవసాయ భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని ప్రకాశం జిల్లా జరుగుమల్లి మండలం, కె.బిట్రగుంటకు చెందిన మన్నేపల్లి రజని విజ్ఞప్తి చేశారు. ఆయా వినతులను పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని మంత్రి హామీ ఇచ్చారు.

### బోయ మంజునాథ్‌కు మంత్రి లోకేష్ అభినందనలు

అంతకుముందు సామాజిక అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు హిందూపూర్ నుంచి ప్రజా రాజధాని అమరావతి వరకు 713కి.మీల మేర సైకిల్ యాత్ర చేపట్టిన బోయ మంజునాథ్‌ను పార్టీ కేంద్ర కార్యాలయంలో కలిసి మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా యాత్ర విశేషాలను అడిగి తెలుసుకున్నారు. అన్నివిధాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు.









# పేదల పక్షపాత ప్రభుత్వం మాది

- ఇంటింటికీ వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్న నారాయణ
- 40ఏళ్లనాటి సమస్యకు నెల రోజుల్లోనే పరిష్కారం
- జూన్ 12కల్లా కోట్లాది అభివృద్ధి పనులు పూర్తి
- రాష్ట్రానికే ఆదర్శంగా నగరాన్ని తీర్చిదిద్దుతాం
- పేద విద్యార్థులకు అంతర్జాతీయ విద్య
- లోకేష్ విజన్‌తో టిడ్కో ప్రాంగణంలో హైటెక్ స్కూలు




నెల్లూరు (చైతన్య రథం): నగర అభివృద్ధిపై రాష్ట్ర పురపాలక మంత్రి పొంగూరు నారాయణ ప్రత్యేక దృష్టి సారించారు. అందులో భాగంగా నగరంలో మంగళవారం సుడిగాలి పర్యటన నిర్వహించారు. పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ప్రధానంగా పొర్లుకట్ట ప్రాంతంలో 1.2 కోట్లతో చేపట్టిన సీసీ రోడ్డు పనులను స్వయంగా పరిశీలించారు. 40 ఏళ్లనాటి స్థానికుల సమస్యకు నెల రోజుల్లోనే పరిష్కారం చూపుతామన్నారు. నాణ్యతలో రాజీ పడకుండా పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ప్రతీ వీధిలో పర్యటించి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆత్మకూరు బస్టాండ్ వద్ద 28 లక్షలతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసారు. ఇచ్చిన మాట ప్రకారం నిర్ణీత కాలంలోనే రోడ్డు పూర్తి చేస్తామన్నారు. జేమ్స్ గార్డెన్‌లో ఎన్టీఆర్ సుజల 30వ వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు. భవిష్యత్తులో నగరవ్యాప్తంగా 120 ప్లాంట్లు ఏర్పాటు చేసి, రోజుకు 6 లక్షల లీటర్ల మినరల్ వాటర్‌ను కేవలం 2 రూపాయలకే 20 లీటర్ల చొప్పున అందజేస్తామని ప్రకటించారు.

అనంతరం 53, 54 డివిజన్‌లోని ప్రభుత్వ పాఠశాలలతోపాటు టిడ్కో సముదాయంలో వైఎస్సార్సీపీ నిర్వీర్యం చేసిన పాఠశాల భవనాలను పరిశీలించారు. వెంకటేశ్వరపురం సచివాలయంలో అధికారులు, సిబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రజా సమస్యల పరిష్కారం, ప్రభుత్వ పథకాల అమలుపై దిశానిర్దేశం చేశారు.సచివాలయానికి వచ్చే దరఖాస్తులను సకాలంలో పరిష్కరించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉంటూ, ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా అంకితభావంతో పనిచేయాలని సూచించారు .అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ మాది పేదల పక్షపాత ప్రభుత్వమని తెలిపారు.ప్రతీ పేదవాడికీ కూడు, గూడు, నీడ కల్పించాలన్నదే సీఎం చంద్రబాబు సంకల్పమన్నారు. పేదరిక నిర్మూలనకు పక్కా ప్రణాళికతో ముందుకెళ్తున్నామని, గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిన 5 వేల టిడ్కో ఇళ్లను పునరుద్ధరించడమే కాకుండా, యువనేత లోకేష్ విజన్‌కు అనుగుణంగా ఆ ప్రాంతంలో అంతర్జాతీయ స్థాయి పాఠశాలను నిర్మించి పేద విద్యార్థులకు అత్యున్నత విద్యను అందిస్తామని హామీ ఇచ్చారు.జూన్ 12 కల్లా నగరంలో కోట్లాది రూపాయలతో చేపట్టిన అన్ని అభివృద్ధి పనులను పూర్తి చేసి, నెల్లూరును ఒక సుందర నగరంగా తీర్చిదిద్ది రాష్ట్రానికే రోల్ మోడల్‌గా నిలబెడతామన్నారు. కార్యక్రమంలో కమిషనర్ నందన్, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్ళపాక అనూరాధ, టీడీపీ పార్లమెంట్ మహిళా అధ్యక్షురాలు కపిర రేవతి, టీడీపీ నేతలు ధర్మవరం సుబ్బారావు, పెంచల బాబు, పోకల రవి, సుజన్, జహీర్, జమీర్, జంషీద్, సుధాకర్‌రెడ్డి, కార్పొరేషన్ చవిద్యాశాఖ అధికారులు పాల్గొన్నారు.

## పార్లమెంటులో బిల్లు ఆమోదిస్తే..

# శాశ్వత రాజధానిగా అమరావతి

### టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య

అమరావతి (చైతన్యరథం): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్తుకు, ఆత్మగౌరవానికి ప్రతీక అయిన అమరావతి విషయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు వర్ల రామయ్య కొనియాడారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.."2014లో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పుడు, అమరావతిని ఏదో ఆషామాషీ రాజధానిగా ప్రకటించలేదు. ఎంతోమంది మేధావులు, నిష్ణాతులు,చరిత్రకారులు, రచయితల అభిప్రాయాలను సేకరించి, అందరి ఆమోదంతోనే ఈ పవిత్ర భూమిని రాజధానిగా ఎంపిక చేశాం. కానీ, 2019లో వచ్చిన జగన్ మోహన్ రెడ్డికి అమరావతి అంటే ఎందుకు అంత ద్వేషమో అర్థం కాదు. అక్కడ ఉన్న రైతులంటే పడదా? లేక ఆ పేరు అంటే పడదా? కారణం ఏదైనా, 'మూడు రాజధానులు' అనే తుగ్లక్ నిర్ణయంతో రాష్ట్రాన్ని అయోమయంలోకి నెట్టారని విమర్శించారు. ఒక రాష్ట్రానికి మూడు రాజధానులు ఏంటి అని భారతదేశం మొత్తం ఫక్కున నవ్వింది. 'ఎవరయ్యా ఈ ముఖ్యమంత్రి? ఎక్కడైనా ఇలాంటి విడ్డూరం ఉంటుందా?' అని దేశమంతా ఉలిక్కిపడింది. అసలు రాజ్యాంగం మీద, చట్టాల మీద జగన్‌కి ఏమాత్రం అవగాహన ఉంది? ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ (పునర్విభజన చట్టం)లో 'క్యాపిటల్' అని స్పష్టంగా ఉంది. అంటే ఒక రాజధాని అని అర్థం. దాన్ని పట్టుకుని విపరీతార్థాలు తీస్తూ కాలయాపన చేశారు. మొన్న 28న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ ఒక అద్భుతమైన తీర్మానం చేసింది. 'అమరావతియే ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని' అని చట్టబద్ధత కల్పిస్తూ ఏకగ్రీవంగా నిర్ణయం తీసుకున్నాం. ఇకపై ఎవరూ కూడా, ఏ శక్తులు కూడా రాజధానిని కదిలించే సాహసం చేయలేవు. ఇతర రాష్ట్రాలకు ఎలాగైతే పర్మనెంట్ రాజధాని ఉందో, మన రాష్ట్రానికీ అమరావతి అలాగే ఉంటుంది. శాసనసభలో ఈ కీలక చర్చ జరుగుతుంటే, 11మంది ఎమ్మెల్యేలున్న జగన్ మోహన్‌రెడ్డి ఎందుకు రాలేదు? సభకు వచ్చి తన అభిప్రాయం చెప్పడానికి ఆయనకు భయమా? లేక తాను చేసిన తప్పుకు సిగ్గుపడుతున్నారా? బయట ఉండి మాత్రం రాళ్లు వేయించడం, తాటాకు చప్పుళ్లు చేయడం ఆయనకు అలవాటుగా మారింది. ఆయన పార్టీ నేతలు ధర్మాన, బొత్సలాంటి వారు చరిత్ర తెలియకుండా మాట్లాడుతున్నారు. కర్నూలు, హైదరాబాద్ రాజధానులు మార్పు వీటి నేపథ్యాలు వేరు. భాషా ప్రయుక్త రాష్ట్రాల తర్వాత పరిస్థితులు వేరు. కానీ ఇప్పుడు అమరావతిని మార్చే హక్కు ఎవరికీ లేదు. అమరావతి అనేది ప్రజాభిప్రాయం. ఇది ఐదు కోట్ల ఆంధ్రుల ఆస్తి. శాసనసభ తీర్మానంతో దీనికి తిరుగులేని చట్టబద్ధత వచ్చింది. దీన్ని పార్లమెంటుకు కూడా పంపడం జరిగింది. ఇకపై ఉడత ఊపులకు ఎవరూ భయపడరు. అమరావతి వెలుగులను ఆపడం ఎవరితరం కాదు" అని వర్ల రామయ్య పేర్కొన్నారు.

జగన్ రెడ్డి, నేను మిమ్మల్ని సూటిగా అడుగుతున్నాను.. అమరావతి విషయంలో మీ పార్టీ 'స్టాండ్' ఏంటి? 2014లో అసెంబ్లీ సాక్షిగా 'అమరావతికి 30 వేల ఎకరాలు ఉండాలి' అని మద్దతు పలికింది మీరు కాదా? మరి 2019లో అధికారంలోకి రాగానే ఆ మాట ఎందుకు మార్చారు? ఐదేళ్లు సీఎంగా ఉండి కూడా, ఇంతవరకు అమరావతిపై మీ పార్టీ ఖచ్చితమైన విధానం ఏంటో ప్రజలకు ఎందుకు చెప్పలేకపోయారు? రాజధాని విషయంలో ఒక్కసారి గతాన్ని గుర్తు చేసుకోండి. కేంద్రం నియ మించిన జస్టిస్ శివరామకృష్ణన్ కమిటీ రిపోర్ట్ ఇచ్చాక, అమరావతిని రాజధానిగా నిర్ణయించి నప్పుడు మీరు కూడా అసెంబ్లీలో ఉన్నారు కదా? 'రాజధాని అంటే 30వేల ఎకరాల పైన ఉండాలి' అని ఆరోజు పెద్ద పెద్ద మాటలు చెప్పింది మీరు కాదా?మరి ఈరోజు ఎందుకు మాట మారుస్తున్నారు? అసలు మీకు అమరావతి అంటే ఎందుకు అంత కంటగింపు? అక్కడ ఉన్న పేద రైతులంటే నచ్చలేదా? లేక అమరావతిలో ఏదైనా నిర్దిష్టమైన కులం ఉందనే మీ అపోహ మిమ్మల్ని నిద్రపోనివ్వడం లేదా?" మీ పార్టీలోని బొత్స సత్యనారాయణ, ధర్మాన ప్రసాదరావు విడ్డూరంగా మాట్లాడుతున్నారు. వారికి తోడు కొంతమంది కుహనా మేధావులు వచ్చి రాజ్యాంగ సవరణ అంటూ కొత్త రాగాలు తీస్తున్నారు. ఒక్కటి గుర్తుపెట్టుకోండి.. ఇది ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ (పునర్విభజన చట్టం) 2014 ప్రకారం ఆ చట్టంలోని సెక్షన్ 5లో 'దేర్ షల్ బి ఏ క్యాపిటల్' అని చాలా స్పష్టంగా ఉంది. మీ ఇష్టం వచ్చినట్లు కుప్పిగంతులు వేయడానికి ఇది మీ ఇంటి వ్యవహారం కాదు. అమరావతిని ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధానిగా చేస్తూ అసెంబ్లీ తీర్మానం చేసి పార్లమెంటుకు పంపించాం. త్వరలోనే పార్లమెంట్‌లో దీనిపై బిల్లు పాస్ అవుతుంది. ఒక్కసారి పార్లమెంటులో బిల్లు పాస్ అయ్యి, రాజ్యసభ ఆమోదం పొందిన తర్వాత.. ఇక దాన్ని టచ్ చేసే ధైర్యం ఎవరికీ ఉండదు. ఆ తర్వాత జగన్ గారు వచ్చినా, బొత్స గారు వచ్చినా, మీ భజన బృందం వచ్చినా ఒక్క ఇటుకను కూడా కదపలేరు. అమరావతికి ఇక తిరుగులేని చట్టబద్ధత లభిస్తుంది. జగన్ మోహన్ రెడ్డి, ప్రజల్ని పక్కదారి పట్టించడం మానుకోండి. మీరు ఎలాగూ బెంగుళూరు ప్యాలెస్‌లో విశ్రాంతి తీసుకుంటున్నారు, అలాగే ఉండండి. మీతో పాటు మీ నోటికి, మీ తప్పుడు ఆలోచనలకు కూడా కొంచెం విశ్రాంతి ఇవ్వండి. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే చరిత్ర మిమ్మల్ని క్షమించదు. అమరావతి ఈ రాష్ట్రానికి శాశ్వత రాజధాని, ఇది ఐదు కోట్ల ఆంధ్రుల నిశ్చయం" అని వర్ల భావోద్వేగంతో ప్రకటించారు.



"జగన్ మోహన్‌రెడ్డి దగ్గర భజన చేసే కొంతమంది మేధావులు ఆర్టికల్ 368 ప్రకారం రాజ్యాంగ సవరణ జరగాలని మాట్లాడుతున్నారు. అసలు మీకు రాజ్యాంగం మీద కనీస అవగాహన ఉందా? ఆర్టికల్ 368 ఎప్పుడు వస్తుంది? ఉన్న రాజధానిని మార్చాలన్నప్పుడు వస్తుంది. కానీ ఇక్కడ అమరావతి అనేది ఏపీ రీఆర్గనైజేషన్ యాక్ట్ (పునర్విభజన చట్టం) ప్రకారం ఏర్పడుతున్న పర్మనెంట్ క్యాపిటల్. దీనికి ఆర్టికల్ 368తో సంబంధం లేదు. మీ మిడిమిడి జ్ఞానంతో రాష్ట్ర ప్రజలను తప్పుదారి పట్టించాలని చూడకండి. జగన్ రెడ్డి ఎన్ని పొర్లుదండాలు పెట్టినా, తలకిందులుగా తపస్సు చేసినా అమరావతిని ఆపడం మీ వల్ల కాదు. బొత్స సత్యనారాయణ తన గొంతు చించు కుని అరిచినా, ధర్మాన ప్రసాదరావు ముసిముసి నవ్వులు నవ్వుకుంటూ ఎన్ని పెడర్థాలు తీసినా.. అమరావతి పురోగతిని అడ్డుకోవడం మీ శక్తికి మించిన పని. అమరావతి అంటే నాడు దేవతల రాజధాని, నేడు ఐదు కోట్ల ఆంధ్రుల ప్రజా రాజధాని. అసెంబ్లీలో తీర్మానం అయిపోయింది, రేపు పార్లమెంటులో బిల్లు పాస్ అవుతుంది. ఒక్కసారి రాష్ట్రపతి ముద్ర పడిన తర్వాత.. ఇక ఎవడబ్బ సొత్తని అమరావతిని కదిలిస్తారు? ఇకపై అమరావతిని టచ్ చేసే ధైర్యం ఎవరికీ ఉండదు. జగన్ తాబేదారులు, భజనపరులు ఇప్పటికైనా ఈ అమరావతి జోలికి రావడం మానుకుంటే మీకు మంచిది. మళ్ళీ మేము అధికారంలోకి వస్తాం, మార్చేస్తాం అని ఎవరో మాట్లాడుతున్నారు. మీరు అధికారంలోకి వచ్చేదీ లేదు, చచ్చేదీ లేదు.. రాజధానిని మార్చేదీ లేదు. ఆ పగటి కలల నుంచి బయటకు రండి. బెంగుళూరులో విశ్రాంతి తీసుకుంటున్న జగన్, ఇప్పటికైనా ఈ తప్పుడు మాటలు కట్టిపెట్టి రాష్ట్ర ప్రజల ఆకాంక్షను గౌరవించడం నేర్చుకోండి" అని వర్ల హితవు పలికారు.

"వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అసలు ఒక రాజకీయ పార్టీయేనా? మీకు ఒక సిద్ధాంతం అంటూ ఉందా? మాయ మాటలు చెప్పి, అసాధ్యమైన వాగ్దానాలు చేసి, అబద్ధాలతో అధికారంలోకి వచ్చారు తప్ప.. ప్రజల్లోకి ఒక ఐడియాలజీని తీసుకెళ్లి గెలిచిన పార్టీ మీది కాదు. అందుకే ఈరోజు ఇష్టం వచ్చినట్లు అవాకులు చవాకులు పేలుతున్నారు. మిస్టర్ జగన్ మోహన్ రెడ్డి.. అమరావతి మీద మీ పార్టీ విధానం ఏంటో ఇప్పటికైనా స్పష్టం చేశారా? మీ విధానాన్ని కనీసం రాష్ట్రపతికైనా నివేదించారా? ఏమీ లేని మీరు రాజధాని గురించి మాట్లాడటం హాస్యాస్పదం. మీకు నిజంగా చిత్తశుద్ధి ఉంటే, మీ 10మంది ఎమ్మెల్యేలను వెంటబెట్టుకుని అసెంబ్లీకి రావాల్సింది. అక్కడ మీ వాదన వినిపించాల్సింది. కానీ అసెంబ్లీ అంటే మీకు భయం, వణకు! లోపలికి రావడానికి ధైర్యం లేక, బయట కూర్చుని మీ తాబేదారులతో తప్పుడు మాటలు మాట్లాడిస్తున్నారు. 11మంది ఎమ్మెల్యేలు ఉన్నా, ప్రజాస్వామ్యబద్ధంగా చర్చకు రాలేని మీరు రాజధాని గురించి విమర్శలు చేయడం సిగ్గుచేటు. రాష్ట్ర ప్రజలందరికీ నేను ఒకటే విన్నవిస్తున్నాను.. ఒక్క రోజు ఓపిక పట్టండి. రేపు పార్లమెంటులో అమరావతి రాజధానిగా బిల్లు ఆమోదం పొందుతుంది. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆకాంక్ష, ఇది తథ్యం దేవతలు కూడా 'తథాస్తు' అని దీవిస్తున్నారు. మా అధినేత చంద్రబాబు చెప్పినట్లు..ఇది మీ దింపుడు కళ్లం ఆశ మాత్రమే.మీ కుట్రలు, కుతంత్రాలు అమరావతి వెలుగును ఆపలేవు. జగన్..నోటికి వచ్చినట్టు మాట్లాడటం కట్టిపెట్టండి.అమరావతి ఆంధ్రప్రదేశ్ శాశ్వత రాజధాని. ఇది సత్యం, ఇది నిత్యం, ఇది ధర్మం. మీ తప్పుడు ఆలోచనలకు ఇకనైనా స్వస్తి పలకండి. అమరావతి కల్పలేనంత పటిష్టంగా, శాశ్వత రాజధానిగా వెలుగొందబోతోంది" అని వర్ల రామయ్య పేర్కొన్నారు.

# శరవేగంగా గ్రీన్ ఫీల్డ్ పోర్టు

- **2026 డిసెంబర్‌కు మూలాపేట పోర్టు నిర్మాణం పూర్తి**
- **రోజుకో అజెండా.. పూటకో ఈవెంట్‌తో వైసీపీ కుటిల రాజకీయం**
- **వైసీపీ అసత్య ప్రచారాలపై మంత్రి జనార్ధన్ రెడ్డి ఫైర్**

శ్రీకాకుళం (చైతన్య రథం): శ్రీకాకుళం జిల్లాలోని మూలాపేట గ్రీన్ ఫీల్డ్ పోర్టును అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకుని కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని.. ఈ ఏడాది డిసెంబర్‌నాటికి పోర్టు నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఆధ్వర్యంలో ముందుకు సాగుతున్నట్టు పెట్టుబడులు మౌలిక సదుపాయాల మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి వెల్లడించారు. రామాయపట్నం, మచిలీపట్నం పోర్టులతో పాటు మూలాపేట పోర్టును కూడా 2026 చివరినాటికి పూర్తి చేసి రాష్ట్రానికి మౌలిక సదుపాయాల హబ్‌గా మారుస్తామని మంత్రి ఒక ప్రకటనలో తెలిపారు. కేవలం రాజకీయ ఉనికి కోసం రోజూ ఏదో ఒక అంశాన్ని తెరపైకి తీసుకొచ్చి.. తమ పబ్బం గడుపుకోవడం వైసీపీ నేతలకు ఆనవాయితీగా మారిందన్నారు. ఒక కుటిల అజెండాతో మూలాపేట పోర్టు అభివృద్ధిపై అసత్యాలు ప్రచారం చేస్తూ, ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాతే మూలాపేట పోర్టు పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టిందని, ప్రస్తుతం పనులు అత్యంత శరవేగంగా జరుగుతున్నాయని మంత్రి స్పష్టం చేశారు.

గత వైసీపీ ప్రభుత్వం కేవలం పోర్టు శంకుస్థాపనలకే పరిమితమైందని, భూసేకరణ మరియు పరిహారం చెల్లింపుల్లో విఫలమై ప్రాజెక్టు జాప్యానికి కారణమైందని ఆగ్రహం వ్యక్తం చేశారు.. వైసీపీ హయాంలో జరిగిన జాప్యాన్ని కప్పిపుచ్చుకోవడానికే ఆ పార్టీ నేతలు ఇప్పుడు ఎదురుదాడి చేస్తున్నారని, అభివృద్ధికి సహకరించాల్సింది పోయి అడ్డుతగలడం ఎంతమాత్రం సరికాదని మంత్రి హితవు పలికారు. పోర్టుకు అవసరమైన భూసేకరణ, పరిహారం పంపిణీ మరియు కనెక్టివిటీ రోడ్ల నిర్మాణాన్ని ప్రాధాన్యత క్రమంలో తమ ప్రభుత్వం పూర్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. వైసీపీ నేతల "చలో మూలాపేట" వంటి రాజకీయ జిమ్మిక్కులను నమ్మవద్దని, ప్రభుత్వం ఉత్తరాంధ్ర అభివృద్ధికి కట్టుబడి ఉందని ప్రజలకు మంత్రి భరోసా ఇచ్చారు.

వైసీపీ హాయాంలో మూలపేట పోర్టు పనులు 70 శాతం పూర్తి చేశారనే ప్రచారం పూర్తిగా అవాస్తవమని, ఇదంతా కరపత్రికను అడ్డం పెట్టుకుని చేస్తున్న రాజకీయమన్నారు.. కూటమి పాలనలో మూలపేటలో గ్రీన్‌ఫీల్డ్ పోర్టు నిర్మాణం అత్యంగా వేగంగా సాగుతూ ఇప్పటికే దాదాపు 70శాతం పనులు పూర్తి చేశామన్నారు. 2014-2019లో తెలుగుదేశం ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆధ్వర్యంలోనే ఫిబ్రవరి 2018న



పీపీపీ విధానంలో భావనపాడు పోర్ట్ అభివృద్ధికి పునాది పడిందన్నారు.. అనంతరం వైసీపీ ప్రభుత్వంలో అదానీ పోర్ట్స్ సంస్థకు ఇచ్చిన కాంట్రాక్ట్ ను క్యాన్సిల్ చేసి పోర్టు నిర్మాణంలో జాప్యానికి వైసీపీ కారమైందన్నారు.. అదే సమయంలో పోర్టుకు అవసరమైన భూసేకరణ, ఉప్పు భూములు సమస్య, ఆర్అండ్ఆర్ కాలనీ, ల్యాండ్ ఎక్విజేషన్, పీడీఎఫ్‌లు చెల్లింపులు, రోడ్డు, రైలు కనెక్టివిటీలకు అవసరమైన భూసేకరణ ఏదీ పూర్తిస్థాయిలో చేపట్టకుండానే గత వైసీపీ ప్రభుత్వం హడావుడిగా 2023 ఏప్రిల్ 19 న మూలపేట పోర్టు నిర్మాణానికి శంకుస్థాపన చేసిందన్నారు. వైసీపీ ప్రభుత్వంలో జూన్ 2024లో అధికారం నుంచి దిగిపోయే నాటికి కేవలం రూ. 718 కోట్లు వెచ్చించి 25.02 శాతం పనులు మాత్రమే చేయగలిగిందన్నారు.. అయితే వైసీపీ నేడు రోజుకో మాట, పూటకో ఈవెంట్‌తో నిజాలను వక్రీకరిస్తూ అసత్యాలతో ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తోందన్నారు.

2024 లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పోర్టు నిర్మాణంపై ప్రత్యేకంగా దృష్టి సారించడం జరిగిందన్నారు.. దీంతో మొత్తంగా ఇప్పటి వరకు రూ. 1,835 కోట్లు వెచ్చించి 69.57 శాతం పనులు పూర్తి చేయగలిగామన్నారు... గత 20 నెలల్లో దాదాపుగా 44 శాతం పైగా పనులను రూ. 1117 కోట్లు వెచ్చించి చేయడం జరిగిందన్నారు. ఈ గణంకాలు చూస్తే, ఎవరూ క్రెడిట్ చోరీనో, ఎవరూ క్రెడిట్ చోరీకి బ్రాండ్ అంబాసిడర్ అనే విషయం ప్రజలకు అర్ధమవుతుందన్నారు. 2024 జూన్ నాటికి పోర్టు భౌతిక పురోగతి మొత్తం 25.02 శాతంగా ఉండగా ప్రస్తుతం 69.57% పనులు శరవేగంగా పూర్తి చేశామని చెప్పగలం.. గత 20 నెలల్లో దాదాపు 44.55 శాతం పనులు పూర్తి చేశామన్నారు. బ్రేక్‌వాటర్ పనులు జూన్ 2024 నాటికి 28.9శాతం పూర్తయితే గత 20 నెలల్లో 59.92శాతం పూర్తి చేశాం.. మొత్తంగా 88.82శాతం శాతం పనులు పూర్తి చేశామన్నారు. డ్రెడ్జింగ్ మరియు రిక్లమేషన్ పనులు జూన్ 2024 నాటికి 37.8శాతం పూర్తయ్యితే గత 20 నెలల పాలనలో 43.67 శాతం పనులు పూర్తి చేశాం. మొత్తంగా ఇప్పటి వరకు 81.47శాతం పనులు పూర్తయ్యాయన్నారు. బెర్త్‌లకు సంబంధించి జూన్ 2024 నాటికి 26.3శాతం పనులు పూర్తయితే, గత 20 నెలల్లో 50.25శాతం పనులు పూర్తి చేశాం.. మొత్తంగా 76.55శాతం పనులు పూర్తయ్యాయి. ఆన్‌షోర్ మౌలిక వసతులు వైసీపీ హాయాంలో ప్రారంభమే కాలేదు.. గత 20 నెలల్లో దాదాపు 8.99శాతం పనులు పూర్తి చేశాం.

బాహ్య మౌలిక వసతులు కల్పన పనులకు సంబంధించి 2024 జూన్ నాటికి 2.3శాతం పూర్తయితే గత 20 నెలల్లో 24.26 శాతం పూర్తి చేశాం.. మొత్తంగా ఇప్పటి వరకు 26.56శాతం పనులు పూర్తయ్యాయి. ఆర్ధిక పురోగతికి సంబంధించి 2019-24లో రూ. 718.50 కోట్లు వైసీపీ ప్రభుత్వం ఖర్చు చేస్తే.. ప్రస్తుతం రూ. 1835.98 కోట్ల మేర పనులు చేపట్టడం జరిగింది.. మొత్తంగా గత 20 నెలల పాలనలో రూ. 1117.48 కోట్లు వెచ్చించడం జరిగిందన్నారు. పోర్టుకు సంబంధించి ఉప్పు భూముల సేకరణ విషయంలో నాటి వైసీపీ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎటువంటి ప్రయత్నం చేసిన పాపాన పోలేదు.. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, 385.24 ఎకరాల భూసేకరణకు అనుమతి పొందడం జరిగింది. గత వైసీపీ ప్రభుత్వంలో మూలాపేట, విష్ణుచక్రం గ్రామాల్లో పునరావాసం కోసం సీరియస్‌గా ఎటువంటి చర్యలు చేపట్టలేదు.. గత 20 నెలల కూటమి ప్రభుత్వంలో విష్ణుచక్రం గ్రామంలో పూర్తిగా పునరావాసం కల్పించడం జరిగింది. అలాగే మూలపేట గ్రామంలో పునరావాసం పనులు ఇప్పటికే పురోగతిలో ఉన్నాయి. మొత్తంగా మూలాపేట పోర్టు నిర్మాణానికి సంబంధించి వాస్తవాలు ఇలా ఉండగా జగన్ మోహన్‌రెడ్డి, వైసీపీ నేతలు కూటమి ప్రభుత్వంపై దుష్ప్రచారం చేయడంతోపాటు ప్రజల్లో అనుమానాలు తావిచ్చేలా, ప్రజలను రెచ్చగొట్టేలా రాజకీయ కార్యక్రమాలు చేపట్టడం అత్యంత దురదృష్టకరం.. మూలాపేట పోర్టులో 4 వ వంతు పనులు కూడా పూర్తి చేయని, వైసీపీ నేడు 70 శాతం పనులు పూర్తి చేశామని చెప్పడం చూస్తే నిజమైనా క్రెడిట్ చోరీ ఎవరో ఉత్తరాంధ్రతో పాటు రాష్ట్ర ప్రజలందరికీ అర్ధమవుతుందన్నారు.. గతంలో విశాఖను పరిపాలనా రాజధాని చేస్తానన్న మీ మాయ మాటలు నమ్మకుండా మీకు ఉత్తరాంధ్ర ప్రజలు బుద్ధి చెప్పిన విషయం అప్పుడే మర్చిపోయారా అని మంత్రి ప్రశ్నించారు. ఇటువంటి చెత్త రాజకీయాలు చేయడం వల్లే ఉత్తరాంధ్రలోని 34 సీట్లలో వైసీపీకి ప్రజలు గుండు సున్నా చుట్టారనే విషయం మర్చిపోవద్దు.. ఇప్పటికైనా వైసీపీ ఆలోచన విధానం మారకపోతే, భవిష్యత్తులో ఆ పార్టీ నామ రూపాల్లేకుండా పోయే పరిస్థితి వస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు..

# మూలపేట పోర్టుపై వైసీపీ దుష్ప్రచారం



- **మూలపేట పోర్టుకు శ్రీకారం చుట్టింది చంద్రబాబే**
- **అభివృద్ధి, సంక్షేమం చూడలేక.. జగన్ క్రెడిట్ చోరీ డ్రామా**
- **ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ**

అమరావతి (చైతన్య రథం): ఐదేళ్లప్రాటు మూలపేట పోర్టును పూర్తిగా నిర్లక్ష్యం చేసి, ఇప్పుడు కూటమి ప్రభుత్వం అభివృద్ధి పనులు చేపడుతుంటే చూసి ఓర్వలేక వైసీపీ నేతలు దుష్ప్రచారం చేస్తున్నారని ఎమ్మెల్సీ కావలి గ్రీష్మ మండిపడ్డారు. ఈ సందర్భంగా మంగళవారం విడుదల చేసిన వీడియో సందేశంలో ఆమె మాట్లాడుతూ... "స్థానిక ప్రజలకు వాస్తవాలు తెలుసు, అదే నిజం రాష్ట్ర ప్రజలకూ తెలియాల్సిన అవసరం ఉంది. మూలపేటలో పోర్టు నిర్మాణానికి ప్రతిపాదనలు తీసుకువచ్చి, భూసేకరణ ప్రక్రియను కూడా 2014-19లో నాడు తెలుగుదేశం ప్రభుత్వం ప్రారంభించింది. 2019లో జగన్ అధికారంలోకి వచ్చాక పోర్టు నిర్మాణ పనులను పూర్తిగా పక్కన పెట్టేసింది. గతంలో తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చిన ప్రాజెక్టులను రద్దు చేయడం, పరిశ్రమలను వెళ్లగొట్టడం చేసినట్లే ఈ పోర్టును కూడా నిలిపివేశారు. నాలుగేళ్లు ప్రాజెక్టను నిర్లక్ష్యం చేసి తీరా 2024 ఎన్నికలు దగ్గరపడుతుండడంతో, రాజకీయ లాభాల కోసం, ప్రాజెక్టు నిర్మాణానికి కొబ్బరికాయ కొట్టి ప్రారంభించినట్లు నాటకాలు ఆడారు. కానీ పనులు మాత్రం నత్తనడకనే నడిచాయి. 2024లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పనులు వేగంగా సాగుతున్నాయి. వైసీపీ పాలనలో కేవలం 22 శాతం పనులు మాత్రమే పూర్తయితే, కూటమి ప్రభుత్వం ఇప్పటికే 75 శాతం పనులను పూర్తి చేసింది" అని తెలిపారు.

**జగన్‌కు క్రెడిట్ చోరీ డిసార్డర్ ఉంది**

"కూటమి ప్రభుత్వం ఏ మంచి పనులకు శ్రీకారం చుట్టినా జగన్ రెడ్డి , అతని భజన బృందం కూటమి క్రెడిట్‌ను క్రెడిట్ కొట్టేసే ప్రయత్నం చేస్తున్నారు. ఇది వారి స్వభావంగా మారిపోయింది. ప్రజలకు నిజాలు తెలియకపోతే వారు చెప్పేదే నిజమని భావించే ప్రమాదం ఉందని, అందుకే వాస్తవాలను బయటపెడుతున్నాం. వైసీపీ ప్రభుత్వం ఐదేళ్లలో ఒక్క పరిశ్రమను కూడా తీసుకురాక పోగా, ఉన్న పరిశ్రమలను కూడా తరిమేసింది. రాష్ట్రాభివృద్ధి కంటే రాజకీయ లాభాలకే గత పాలకులు ప్రాధాన్యం ఇచ్చారు. 2014-19 మధ్య సీఎం చంద్రబాబు నాయుడు తీసుకువచ్చిన కార్యక్రమాలను కంటిన్యూ చేస్తే దాని క్రెడిట్ చంద్రబాబుకే దక్కుతుందనే భావనతో ఎన్నో ప్రాజెక్టులను రద్దు చేశాడు. మూలపేట పోర్టు అభివృద్ధికి అవసరమైన అన్ని అనుమతులు, వనరులు సమకూర్చేందుకు కూటమి ప్రభుత్వం ప్రధాని మోడీతో పాటు కేంద్ర మంత్రులను కలిసి ప్రాజెక్టును ముందుకు తీసుకువచ్చింది. 360 ఎకరాల ఉప్పు భూమిని 99 ఏళ్ల లీజుకు తీసుకోవడం కూడా ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనం. నేడు పోర్టు వద్దకు వెళ్ళి నిరసనలు, ధర్నాలు చేస్తున్న వైసీపీ నాయకుల్లో ఏ ఒక్కరూ కూడా గతంలో పోర్టు నిర్మాణం గురించి పట్టించుకోలేదు. జగన్ రెడ్డి ఇచ్చిన స్క్రిప్ట్ ప్రకారం మాట్లాడటం వారి పని. జగన్ రెడ్డికి "క్రెడిట్ చోరీ డిసార్డర్" ఉంది. ప్రజల ముందుకు వచ్చి అబద్ధాలు చెప్పడం వల్లే వైసీపీకి కేవలం 11 సీట్లు మాత్రమే మిగిలాయి. ఇదే పరిస్థితి కొనసాగితే 2029 నాటికి పార్టీ పరిస్థితి మరింత దిగజారుతుంది. ఐదేళ్లలో తాను చేయలేనిదాన్ని ఇప్పుడు కూటమి ప్రభుత్వం చేస్తుందన్న అక్కసుతో సాక్షి పత్రిక ద్వారా తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలి. మూలపేట పోర్టు ద్వారా వందలాది, వేలాది ఉద్యోగాలు వస్తాయి, యువతకు మంచి భవిష్యత్తు కలుగుతుంది. తప్పుడు ప్రచారాలతో ప్రజల్లో అపోహలు కలిగించేందుకు వైసీపీ నేతలు ప్రయత్నిస్తున్నారు. ఎన్ని కుతంత్రాలు చేసినా అభివృద్ధిని అడ్డుకోలేరు. వైసీపీ చేస్తున్న దుష్ప్రచారాలను ప్రజలు నమ్మరు" అని అన్నారు.

# నేతన్నల కుటుంబాల్లో వెలుగులు

- నేటినుంచి ఉచిత విద్యుత్ అమలు
- మగ్గం నేతన్నలకు 200 యూనిట్లు
- మర మగ్గాలకు 500 యూనిట్లు ఉచిత విద్యుత్
- ఏడాదికి రూ.150 కోట్ల వ్యయం
- ఏడాదికి మగ్గం నేతన్నలకు రూ.8,640లు
- మరమగ్గం నేతన్నలకు రూ.21,600 ఆదా
- రాష్ట్రవ్యాప్తంగా క్లస్టర్లు, మినీ కస్టర్ల ఏర్పాటు
- నేతన్నల గౌరవప్రద జీవనమే కూటమి లక్ష్యం
- రాష్ట్ర చేనేత, జౌళి మంత్రి సవిత వెల్లడి



అమరావతి (చైతన్య రథం) రాష్ట్రంలో చేనేత పరిశ్రమ అభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యమిస్తోందని చేనేత, జౌళి మంత్రి ఎస్ సవిత పేర్కొన్నారు. ఈమేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ.. "నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగించేలా ఒకవైపు సంక్షేమ పథకాలు అమలు చేస్తూనే, మరో పరిశ్రమ అభివృద్ధికి ప్రభుత్వం పాలసీలు తీసుకొస్తోంది. ఆనాడు అన్న ఎన్టీఆర్ కూడు, గూడు, గుడ్డ నినాదంతో చేనేత రంగానికి అండగా నిలిచారు. ఆయన స్ఫూర్తితో పాలన సాగిస్తున్న సీఎం చంద్రబాబునాయుడు చేనేత రంగ అభివృద్ధికి ఎన్నో ప్రణాళికలు రూపొందిస్తూ వస్తున్నారు. నూతన టెక్స్ టైల్స్ పాలసీలు అమలు చేయడం, మెగా క్లస్టర్లు, టెక్స్ టైల్స్ పార్కులు ఏర్పాటు చేయడంతో పాటు నేతన్నలకు వ్యక్తిగత లబ్ధి కలిగేలా సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నారు. దీనిలో భాగంగానే బుధవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న లక్షా నాలుగు వేల చేనేతల కుటుంబాలకు మేలు కలిగే ఉచిత విద్యుత్ పథకానికి కూటమి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. ఈ పథకం ద్వారా ఏటా రూ. 150 కోట్ల భారం ప్రభుత్వంపై పడనుంది.

**కూటమి రాకతో చేనేతకు మహర్దశ**

జగన్ ప్రభుత్వ తీరుతో పూర్తిగా నిర్వీర్యమైపోయిన చేనేత రంగానికి 2024లో సీఎం చంద్రబాబు ఏర్పాటుతో మహర్దశ ప్రారంభమైంది. నేతన్నలకు ఏడాది పాటు ఉపాధి కల్పనే లక్ష్యంగా సీఎం చంద్రబాబునాయుడు ప్రణాళికలు అమలు చేస్తున్నారు. ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల కింద 92,724 మంది నేతన్నలకు రూ. 3 వేల నుంచి రూ. 4 వేలకు పెన్షన్ మొత్తం పెంచారు. చేనేతలకు త్రిఫ్ట్ కింద ప్రభుత్వ వాటాను 8 నుంచి 16 శాతానికి పెంచారు. ఈ పథకం కింద ప్రతి బడ్జెట్ లోనూ రూ. 5 కోట్లు చొప్పున్న కేటాయిస్తూ వస్తున్నారు. క్యాష్ క్రెడిట్ కార్డులతో సహకార సంఘాలకు బ్యాంకు రుణాలు అందజేస్తున్నారు. స్మాల్ క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం(ఎస్.డి.పి.) కింద 10 చిన్న క్లస్టర్లను మంజూరు చేశారు. 15 శాతం రాయితీపై నూలు సబ్సిడీ పథకం అమలు చేస్తున్నారు. 2,640 మంది చేనేత కార్మికులకు ముద్ర పథకం కింద రూ. 24.43 కోట్లు అందజేశారు. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా చర్యలు తీసుకుంటూ, రాష్ట్ర వ్యాప్తంగా చేనేత ఎగ్జిబిషన్లు ఏర్పాటు చేస్తున్నారు. 2024 ఏప్రిల్ నుంచి 109 ప్రాథమిక చేనేత సహకార సంఘాలకు రూ. 78.73 కోట్ల నగదు పరపతి సౌకర్యం కల్పించాం. నేతన్నల ఆరోగ్య పరిరక్షణకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది. దీనిలో భాగంగా యూనివర్సల్ హెల్త్ పాలసీ ద్వారా నేతన్నల ఆరోగ్య రక్షణకు చర్యలు తీసుకుంటున్నారు. త్వరలోనే నేతన్న భరోసా పథకం కింద చేనేతలకు రూ. 25 వేల ఆర్థిక సాయం అందించనున్నాం.

గత వైసీపీ ప్రభుత్వం కంటే అదనంగా రూ.వెయ్యిలు ఇవ్వనున్నారు. చీరాలలో నేతన్నల ఆదాయంతో పాటు చేనేత ఉత్పత్తుల పెంపుదలకు జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్(ఎన్ఆర్ఎల్ఎం) కింద రూ. 4.17 కోట్లు మంజూరయ్యాయి. జాతీయ చేనేత అభివృద్ధి కార్యక్రమం(ఎన్. హెచ్. డి. పి)లో భాగంగా ధర్మవరంలో రూ. 38.31 కోట్లతో మెగా హ్యాండ్లూమ్ క్లస్టర్ ఏర్పాటు చేస్తున్నారు. పిఠాపురంలో రూ. 12 కోట్లు, మంగళగిరిలో రూ. 22.35 కోట్లతో ప్రత్యేక ప్రాజెక్టుల ఏర్పాటు చేయబోతున్నారు. రాష్ట్రంలో చిన్న క్లస్టర్ అభివృద్ధి కార్యక్రమం(ఎస్. సి. డి. పి)లో భాగంగా రూ. 10.44 కోట్లతో పది క్లస్టర్లను మంజూరయ్యాయి. సహాయక క్లస్టర్లతో పాటు ఇతర క్లస్టర్లకు కూడా ఆర్థిక సాయం చేస్తున్నాం. రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా క్లస్టర్లు ఏర్పాటు చేస్తున్నారు. చేనేత రంగ అభివృద్ధి కోసం ముడి సరుకులపై సబ్సిడీ, నెట్ ఫండ్ అందజేస్తూ, ఆధునిక డిజైన్లపై శిక్షణ అందిస్తున్నారు. పనిముట్ల కొనుగోలుకు 90 శాతం వరకు సబ్సిడీతో అందజేస్తున్నారు.

**అవార్డుల వెల్లువ**

కూటమి ప్రభుత్వ ప్రోత్సాహంతో ఏపీ చేనేత రంగం అభివృద్ధి పథంలో దూసుకెళుతోంది. 'వన్ డిస్ట్రిక్ట్ -- వన్ ప్రొడక్ట్' పథకం కింద రాష్ట్రానికి వచ్చిన 10 అవార్డులలో 4 అవార్డులు చేనేత రంగానికే దక్కడం విశేషం. ఆప్కోలో డిజిటలైజేషన్ చేపట్టినందుకు ప్రతిష్టాత్మక స్కోచ్ అవార్డు లభించింది. ఫోన్ పే ద్వారా వస్త్రాలు కొనుగోలు, విధుల్లో పారదర్శకతకు ముఖాధారిత హాజరు, కొనుగోలు చేసిన వస్త్రాలకు కంప్యూటర్ బిల్లింగ్ వంటి ఎన్నో సాంకేతికతను ప్రవేశపెట్టాం. ఈ కామర్స్ సంస్థల ద్వారా వినియోగదారుల ఇళ్లకు నేరుగా చేనేత వస్త్రాలను ఆప్కో ద్వారా డోర్ డెలివరీ చేస్తున్నారు. ఆప్కో చేపట్టిన సంస్కరణలతో చేనేత అమ్మకాలు పెరిగాయి. ఈ నేపథ్యంలో ఆప్కో చేపట్టిన డిజిటిలైజేషన్ కు కేంద్ర ప్రభుత్వం స్కోచ్ అవార్డు ప్రకటించింది.


**ఉచిత విద్యుత్ నేతన్నలకు ఆర్థిక పరిపుష్టి**

నేతన్నల కుటుంబాల్లో వెలుగులు నింపేలా కూటమి ప్రభుత్వం కీలకమైన ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చుడుతోంది. ఏప్రిల్ ఒకటో తేదీ నుంచి ఉచిత విద్యుత్ పథకాన్ని అమలు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేసింది. మగ్గంపై నేసే నేతన్నలకు 200 యూనిట్లు, పవర్ లూమ్ మగ్గాల నేతన్నలకు 500 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందజేయబోతున్నాం. ఈ పథకం ద్వారా ఏడాదికి మగ్గం నేతన్నలకు రూ. 8,640లు, మర మగ్గం నేతన్నలకు రూ. 21,600లు ఆదా అవుతుంది. 1, 04,000 మంది చేనేత కుటుంబాలు ఉచిత విద్యుత్ పథకం ద్వారా లబ్ధి పొందుతాయి. ఈ పథకం అమలైతే నేతన్నలకు ఆర్థిక వెసులుబాటు కలుగుతుందనడంలో సందేహం లేదు.

**నేతన్నల గౌరవప్రద జీవనమే లక్ష్యం**

గత ప్రభుత్వ తీరు వల్ల ఆప్కో నష్టాల్లో కూరుకుపోయింది. ఆప్కో పేరుతో కేంద్ర ప్రభుత్వం నుంచి రూ. 120 కోట్లను గత ప్రభుత్వం తీసుకొచ్చి, పక్కదారి పట్టించింది. దీనివల్ల ఆప్కో సంస్థ తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో కూరుకుపోయింది. కూటమి ప్రభుత్వం వచ్చిన తరవాత ఆప్కోను గాడిలో పెడుతున్నాం. చేనేత సహకార సంఘాల బకాయిలను చెల్లిస్తున్నాం. చేనేత వస్త్రాలపై ఆప్కో, చేనేత సంఘాలకు జీఎస్టీ మినహాయింపు చేయాలనే ప్రతిపాదనను పరిశీలిస్తున్నాం. చేనేత వస్త్రాల అమ్మకాలు పెంచేలా ప్రత్యేక ఎగ్జిబిషన్లు నిర్వహించి 40 శాతం, 50 శాతం డిస్కౌంట్లలో చేనేత ఉత్పత్తులు విక్రయిస్తున్నాం. కూటమి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలతో ఆప్కో షో రూమ్ ల్లో అమ్మకాలు పెరిగాయి. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఆయన సతీమణి నారా భువనేశ్వరి, మంత్రి నారా లోకేష్, ఆయన సతీమణి నారా బ్రాహ్మణి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేనేత వస్త్రాలను ధరిస్తూ కళాకారులను ప్రోత్సహిస్తున్నారు. ప్రతి పండుగకు, వారానికోసారి రాష్ట్ర ప్రజలందరూ చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి కళాకారులకు తోడ్పడాలని పిలుపునిస్తున్నారు. ఉచిత విద్యుత్ నేతన్నలకు మరింత ఆర్థిక దన్ను లభించనుంది. మా కూటమి ప్రభుత్వ లక్ష్యం ఒక్కటే.. చేనేత కుటుంబాలు గౌరవమైన, ఆర్థిక భరోసాతో కూడిన జీవనం సాగించడం. ఇందుకోసం ఎన్ని కోట్లయినా వెచ్చించడానికి సిద్ధంగా ఉన్నాం" అని మంత్రి సవిత పేర్కొన్నారు.

# ఇంధన కొరత లేదు



- ఓటీపీ ద్వారా ఇంటివద్దే గ్యాస్ సిలిండర్ల డెలివరీ
- త్వరలో పైప్డ్ నాచురల్ ద్వారా గ్యాస్ సరఫరా
- ఏమైనా ఫిర్యాదులుంటే 1967కి కాల్ చేయండి
- పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్

విజయవాడ (చైతన్య రథం): ఇతర రాష్ట్రాలతో పోల్చుకుంటే కూటమి ప్రభుత్వం అధికారంలో ఉన్న ఏపీలో పెట్రోల్, డిజిల్, గ్యాస్‌లకు ఏవిధమైన కొరత లేదని పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. విజయవాడ కానూరులో సివిల్ సప్లైస్ రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో పౌర సరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాలో కొరతలేదని ప్రజలు ఎటువంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గ్యాస్, డీజిల్, పెట్రోల్ సరఫరాలపై అనేక అసత్యాలు ప్రచారం చేస్తున్నారని, ప్రతి రోజూ సరఫరా, డిమాండ్‌పై డీలర్లు, అధికారులతో సమీక్షిస్తున్నామన్నారు.

సరఫరా విషయంలో ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేదని, వదంతుల వల్ల ఐదు లక్షల బుకింగ్ లు ఒకేసారి జరగడంతో స్వల్ప బ్యాక్ లాగ్ ఏర్పడిందని, ప్రస్తుతం 2,70,000 సిలిండర్లను ఎలాంటి ఆటంకాలు లేకుండా సరఫరా చేస్తున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్బన్ ప్రాంతాల్లో 25 రోజులు, గ్రామీణ ప్రాంతాల్లో 45 రోజులు గడవకముందే సిలిండర్ రీ-బుకింగ్ చేయడం సాధ్యపడదన్నారు. వినియోగదారులు గ్యాస్ ఏజెన్సీల వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదని, ఆన్ లైన్ బుకింగ్ ద్వారానే కేవలం ఓటీపీ తో ఇంటి వద్దకే సిలిండర్ డెలివరీ చేస్తున్నామన్నారు. ఏమైనా ఫిర్యాదుల కోసం 1967 కాల్ సెంటర్‌ను సంప్రదించవచ్చు అని అన్నారు.

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 4,510 రిటైల్ అవుట్‌లెట్లలో కేవలం 4 చోట్ల మాత్రమే సరఫరాలో లో కొంత ఇబ్బంది ఉందని, ఇది కేవలం ఆ డీలర్ల వ్యక్తిగత క్రెడిట్ సమస్యల వల్లే తప్ప, సరఫరా చైన్ లోపం కాదు అని అన్నారు. రాష్ట్రంలో రోజువారీ సగటు వినియోగం పెట్రోల్ 7,900 కిలో లీటర్లు, డీజిల్ 20,000 కిలో లీటర్లు ఉండగా, ప్రస్తుతం డీజిల్ సరఫరాను 8%, పెట్రోల్‌ను 2.4% అదనంగా పెంచడం జరిగిందన్నారు.

ప్రజలు ఆందోళనతో ఫుల్ ట్యాంకులు చేయించుకోవాల్సిన అవసరం లేదు అని, తగినంత నిల్వలు అందుబాటులో ఉన్నాయన్నారు.

నాన్-డొమెస్టిక్ (కమర్షియల్) సిలిండర్ల కోటాను కేంద్ర ప్రభుత్వం 10శాతం నుండి 70శాతానికి పెంచిందని, దీనివల్ల హోటళ్లు, రెస్టారెంట్లు మరియు ఆసుపత్రులకు మరింత గ్యాస్ అందుబాటులోకి వస్తుందన్నారు. బ్లాక్ మార్కెటింగ్, అక్రమ నిల్వలు చేస్తున్న 146 గ్యాస్ ఏజెన్సీలపై 6ఏ కేసులు నమోదు చేసి, 4,285 సిలిండర్లను సీజ్ చేయడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం, ఆయిల్ కంపెనీలు, డీలర్ల అసోసియేషన్లతో నిరంతరం సమన్వయం చేసుకుంటూ సరఫరాను పర్యవేక్షిస్తున్నామని మంత్రి స్పష్టం చేశారు. మూడు ఆయిల్ కంపెనీలతో ప్రతిరోజూ మాట్లాడి గ్యాస్ ఇబ్బందులు లేకుండా చేస్తున్నామన్నారు.

గ్రామీణ ప్రాంతాలలో కూడా ఎటువంటి కొరత లేకుండా చూస్తున్నామన్నారు. ప్రజలు కూడా ఏజెన్సీలు, గోడౌన్ల వద్దకు వెళ్లి హడావుడి చేయవద్దని మంత్రి విజ్ఞప్తి చేశారు. డేటా షెరింగ్ ప్రతిరోజూ రెండుసార్లు జరుగుతుందని, ఎప్పటికప్పుడు పరిస్థితిని పరిశీలించి ప్రజలకు ఆటంకం లేకుండా చేస్తున్నామన్నారు. గల్ఫ్ లో జరుగుతున్న యుద్ధం వల్ల వచ్చే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అవసరమైన చర్యలు తీసుకుంటున్నామన్నారు. గ్యాస్ పైప్ లైన్ అవకాశం ఉన్న ప్రాంతాలలో యల్. పి. జి నుంచి నాచురల్ గ్యాస్ కు మారాలని కోరుతున్నామన్నారు. మూడు నెలల్లో లక్ష మంది వినియోగదారులను ఈ న్యాచురల్ గ్యాస్ వైపు తీసుకు వచ్చే విధంగా చేస్తున్నామన్నారు. పది లక్షల మందిని ఇటువైపు మళ్లించేలా లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు.

దీపం పథకం కింద ఉన్న వారికి అవగాహన కల్పించి పి.ఎం.జీ వైపు మారేలా చేస్తామన్నారు. సోషల్ మీడియా ప్రభావం ద్వారా అనేక వదంతలుతో ప్రజల్లో గందరగోళం నెలకొంటుందని, అటువంటి వాటిని నమ్మవద్దన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ అవసరమైన చర్యలు తీసుకునేలా ఆదేశాలు ఇస్తున్నారన్నారు. విజయవాడ, మచిలీపట్నం మెగా గ్యాస్ డిస్ట్రిబ్యూషన్ , చిత్తూరు, నెల్లూరు, కడప, అనంతపురంలో థింక్ గ్యాస్ డిస్ట్రిబ్యూషన్, ఈస్ట్, వెస్ట్ గోదావరి జిల్లాల్లో గోదావరి గ్యాస్ డిస్ట్రిబ్యూషన్, విజయవాడ, కాకినాడ ప్రాంతాల్లో భాగ్యనగర్ గ్యాస్ లు అందుబాటులోకి వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వం పైప్డ్ నేచురల్ గ్యాస్ సరఫరా కు అనుమతి ఇచ్చిందన్నారు. పైపు లైన్లు ఏర్పాటు చేయించుకుని, నేచురల్ గ్యాస్ వైపు వెళ్లే ఆలోచన చేయాలని ప్రజలను కోరుతున్నామన్నారు. యల్. పి. జి వినియోగదారులను పి. ఎం. జీ వైపు మళ్లించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి మనోహర్ తెలియజేశారు.

# జగన్ క్రిమినల్ క్రెడిట్‌ను ఎవ్వరూ చోరీ చేయలేరు

- బాబాయిని చంపి, చిన్నమ్మ తాళితెంచిన వారిని కాపాడుతున్న జగన్
- రాష్ట్రానికి రాజధాని ఉండడం వైసీపీ నేతలకు ఇష్టం లేదు
- ప్రజా రాజధాని అమరావతి కేంద్రంగా అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుంది
- ఎక్సైజ్, గనుల మంత్రివర్యులు కొల్లు రవింద్ర ధ్వజం

అమరావతి (చైతన్య రథం): జగన్ క్రిమినల్ క్రెడిట్‌ను ఎవ్వరూ చోరీ చేయలేరు అని, చంద్రబాబుది అభివృద్ధి క్రెడిట్ అని, దాని దరిదాపులకు కూడా జగన్ చేరుకోలేడని ఏపీ ఎక్సైజ్ మరియు గనుల శాఖ మంత్రివర్యులు కొల్లు రవింద్ర దుయ్యబట్టారు. మంగళవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశంలో పాల్గొన్న ఆయన కూటమి చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల క్రెడిట్‌ను జగన్ చోరీ చేయడంపై ధ్వజమెత్తారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... "ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో అన్ని రంగాల్లో ఆంధ్రప్రదేశ్ అగ్రస్థానంగా నిలిచింది. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తూ ఒక వైపు సంక్షేమాన్ని, మరో వైపు అభివృద్ధిని చేస్తున్నాం. దేశానికే పాలనలో ఆదర్శంగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిలిచింది. ప్రభుత్వం తలపెడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను, చంద్రబాబు నాయకత్వంపై విశ్వాసంతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడానికి వస్తున్నా.. వాటి క్రెడిట్‌ను కొట్టేసే పనిలో జగన్ రెడ్డి ఉన్నాడు. చంద్రబాబు, లోకేష్ బాబు కృషి వలనే ఆర్సెలార్ మిట్టల్ రూ.1.35 లక్షల కోట్లతో రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తే.. ఆ కంపెనీతో నేనే మాట్లాడాను.. నేను తెచ్చిన కంపెనీలే ఇవి అంటూ సెల్ఫ్ డబ్బా కొట్టుకొని క్రెడిట్ చోరీ చేస్తున్నాడు. నిజంగా 2021లో జగన్ ఆర్సెలార్ మిట్టల్‌తో మాట్లాడి పెట్టుబడుల ఒప్పందం చేసుకొని ఉంటే 2024 వరకు ఎందుకు గ్రౌండ్ చేయించలేకపోయారు? కడప స్టీల్ ప్లాంట్‌ను కూడా పూర్తి చేయలేని క్రెడిట్ జగన్‌ది. చరిత్రలో చరిత్రహీనులుగా జగన్ రెడ్డి మిగిలిపోయాడు. జగన్ తరిమేసిన సంస్థలను కూడా మేము తిరిగి తెస్తున్నాం. చంద్రబాబు బ్రాండ్ వలన రాష్ట్రానికి గూగుల్, టీసీఎస్, ఆర్సెలార్ మిట్టల్, కాగ్నిజెంట్ వంటి గొప్ప సంస్థలు వస్తున్నాయి" అని తెలిపారు.

### క్రిమినల్ క్రెడిట్ జగన్‌ది... అభివృద్ధి క్రెడిట్ చంద్రన్నది

"తన అవలక్షణాలను ఎదుటివారిపై అంటగట్టి, చెప్పిన అబద్ధమే 100 సార్లు చెప్పి మభ్య పెట్టడమే జగన్ నైజం. అవే అబద్ధాలను ఆయన సైకో బ్యాచ్ మోస్తూ ఉంటుంది. జగన్ క్రిమినల్, దోపిడీ, అవినీతి, విధ్వంసాల క్రెడిట్ ను ఎవ్వరూ చోరీ చేయలేరు. ప్రజలు తమ సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకువచ్చే ప్రజా వేదికను కూల్చారు. 9 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచారు. రూ.32 వేల కోట్లు ప్రజలపై భారం మోపారు. రివర్స్ టెండరింగ్ పేరుతో పోలవరం ప్రాజెక్టు పనులను, నదుల అనుసంధానాన్ని అటకెక్కించారు. ప్రపంచస్థాయి నగరంగా తీర్చిదిద్దాలనుకున్న ప్రజా రాజధాని అమరావతి నిర్మాణానికి అడ్డుపడి మూడు రాజధానులు అంటూ మూడు ముక్కలాట ఆడారు. ఉద్యమం చేసిన రైతులపై దాడులు చేశారు. చంద్రబాబు కృషితో రాష్ట్రానికి వచ్చిన అనేక పరిశ్రమలను కమిషన్ల కోసం కక్కుర్తి పడి తరిమేశారు. జగన్ స్వార్ధ ప్రయోజనాల కోసం అధికారులను, సహచరులను ఇరికించాడు. రాష్ట్ర అభివృద్ధిని తాకట్టు పెట్టి, స్వార్ధ రాజకీయాలు, అక్రమాస్తులను కాపాడుకోవడం కోసం ప్రజా ధనాన్ని వాడి తన కేసులను జగన్ వాదించుకున్నాడు. వెలిగొండ ప్రాజెక్టు కోసం చంద్రబాబు వేగంగా పనులు చేస్తుంటే.. అది నేనే పూర్తి చేశానని అవాస్తవాలు పలుకుతున్నాడు. సుమారు 5 వేల కోట్ల ఖర్చు అయ్యే వెలిగొండ ప్రాజెక్టుకు ఐదేళ్లలో జగన్ రెడ్డి కేటాయించింది కేవలం రూ.500 కోట్లే. నేడు రూ.4,500 కోట్లతో ప్రాజెక్టును వేగంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాం. ఆ క్రెడిట్‌ను కూడా జగన్ చోరీ చేయాలని ప్రయత్నిస్తున్నాడు. సొంత బాబాయిని హత్య చేసి, పిన్నమ్మ మెడలో తాళి తెంచిన హంతకులకు జగన్ అండగాస్తున్నాడు. బాబాయి హత్య కేసులు జగన్ ఆడించిన డ్రామాల క్రెడిట్‌ను ఎవ్వరూ కోరుకోరు. ఆ క్రెడిట్ కేవలం జగన్‌కే దక్కుతుంది. సొంత తల్లి, చెల్లిని రోడ్డున పడేసిన క్రెడిట్ జగన్‌ది. జగన్ తన అక్రమార్జన కోసం నకిలీ మద్యం ద్వారా ప్రజల జీవితాలతో ఆడుకున్నాడు. నేడు భారతదేశంలోనే రూ.3,500 కోట్ల అతిపెద్ద స్కాం.. జగన్ హయాంలోనే జరిగింది. ప్రజలు ప్రాణాలు కోల్పోయారు. మహిళల మాంగల్యాలను మంటగల్పాడు. ల్యాండ్, స్యాండ్, మైన్, వైన్, గంజాయి ద్వారా కోట్లు దండుకున్నాడు. యువతకు ఉద్యోగాలు దొరకకుండా చేసి గంజాయికి బానిసలను చేశారు. కులాలు, మతాలు, ప్రాంతాల మధ్య చిచ్చు పెట్టి రాష్ట్రంలో శాంతిభద్రతలు లేకుండా చేసి, రాజకీయ లబ్ది చేకూర్చుకోవాలని చూస్తున్నారు. ప్రజలు వైసీపీకి 151 సీట్లు ఇస్తే రాష్ట్రాన్ని సర్వనాశనం చేశారు. దాంతో రాష్ట్ర ప్రజలు వీరికి 11 సీట్లే ఎక్కువ అని దిగ జార్చిన క్రెడిట్ జగన్‌ది" అని మంత్రి కొల్లు దుయ్యబట్టారు

### అమరావతిపై వైసీపీకి ఎందుకంత విద్వేషం?

"గతంలో అమరావతి ఒక స్మశానం.. బూత్ బంగ్లాలే ఉంటాయి.. ఎందుకూ పనికిరానిదని ప్రజా రాజధానిపై విషం చిమ్మారు. నేడు కూటమి



ప్రభుత్వం రాకతో అమరావతి వైభవంగా వెలుగుతుంది. ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆకాంక్షను నిజం చేయడమే కాదు శాశ్వతం చేయడం కోసం అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపించాం. పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టి దానికి చట్టబద్ధత తీసుకువచ్చేలా సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్, యువనేత నారా లోకేష్ చర్యలు తీసుకున్నారు. అమరావతి చట్టబద్ధత తీర్మానంపై అసెంబ్లీకి వచ్చి చర్చించకుండా బయట నోటికి వచ్చినట్లు బొత్స సత్యనారాయణ, ధర్మాన ద్వారా జగన్ మాట్లాడిస్తున్నాడు. రాష్ట్రానికి రాజధాని ఉండడం వైసీపీకి ఇష్టం లేదు. ఉత్తరాంధ్రకు ఆర్సెలార్ మిట్టల్, భోగాపురం ఎయిర్ పోర్ట్, మూలపేట్ పోర్టు, గూగుల్, టీసీఎస్ కంపెనీలు వచ్చాయి. రాయలసీమలో ఎలక్ట్రానిక్, సోలార్, మాన్యుఫాక్చరింగ్, హార్టీకల్చర్ వంటి రంగాల్లో రెన్యూ, కియా, డైకిన్, రేమాండ్, రిలయన్స్ వంటి ఎన్నో పరిశ్రమలు వచ్చాయి. అమరావతి రాజధాని కేంద్రంగా అభివృద్ధి వికేంద్రీకరణ జరుగుతుంది. ఇరిగేషన్ ప్రాజెక్టులు పరుగులు పెడుతున్నాయి. కుప్పం నియోజకవర్గానికి కృష్ణా నది నీళ్లను తీసుకువెళ్ళాం. చివరికి పులివెందుల నియోజకవర్గానికి కూడా నీళ్లు తీసుకువెళ్ళిన ఘనత నారా చంద్రబాబు నాయుడిదే. ఇలా ప్రతి ప్రాంతాన్ని అభివృద్ధి పరుస్తున్నాం. అమరావతిపై ఒక్కోసారి ఒక్కో మాట వైసీపీ నాయకులు చెప్తున్నారు. అమరావతిపై ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లా వైసీపీ నేతలు, మాజీ ఎమ్మెల్యేలు ఎందుకు నోరు మెదపడం లేదు? ఏ మాత్రం మానవత్వం ఉన్నా వైసీపీ నేతలు అమరావతిపై వారి అభిప్రాయాన్ని తెలపాలి. రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలనే తపనతో చంద్రబాబు చేస్తున్న కృషిని చూసి ఓర్వలేక జగన్ చేస్తున్న కుటిల రాజకీయాలను సమర్థిస్తే వైసీపీ నేతలకు భవిష్యత్ ఉండదు. వారి భవిష్యత్ ఇక అంధకారమే. చరిత్రలో చరిత్రకారుడిగా చంద్రబాబు నిలిస్తే.. చరిత్రహీనుడిగా జగన్ మిగిలిపోతాడు. ప్రాంతాల మధ్య చిచ్చుపెట్టాలని వైసీపీ ఎంత ప్రయత్నించినా రాష్ట్రాభివృద్ధిని ఎవ్వరూ అడ్డుకోలేరు" అని హెచ్చరించారు.

### బందరులో ఒక బఫూన్ ఉన్నాడు

"షాడోలను అడ్డు పెట్టుకుని అక్రమంగా చెరువులు తవ్వించాడు. మడ అడవులను ఆక్రమించి చెరువులు తవ్వుకున్నాడు. కూటమి అధికారంలోకి వచ్చాక అక్రమంగా చెరువులు తవ్వితే ఉపేక్షించబోము. అధికారుల్ని బ్లాక్ మెయిల్ చేసి భూములు దోచేయడానికి పేర్ని నాని ప్రయత్నిస్తున్నాడు. తప్పు చేస్తే ఎవర్నీ వదలొద్దని అధికారులకు ఆదేశించాం. తప్పు చేస్తే ఏ ఒక్కరినీ వదిలిపెట్టం" అని మంత్రి కొల్లు రవీంద్ర హెచ్చరించారు

# విద్యుత్‌రంగ బలోపేతమే లక్ష్యం

- నిరంతరం నాణ్యమైన విద్యుత్ అందరికీ అందాలి
- సూర్యఘర్, కుసుమ్, ఆర్డీఎస్ఎస్ పనులు వేగవంతం
- ప్రతీ నియోజకవర్గంలో 'మోడల్ సోలార్ విలేజ్'
- వినియోగదారుల సంతృప్తిస్థాయి 90 శాతానికి పెరగాలి
- ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్

అమరావతి: రాష్ట్రంలో విద్యుత్ రంగాన్ని మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తుందని ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. సీపీడీసీఎల్, ఎస్పీడీసీఎల్ తో పాటు నెడ్ క్యాప్ అధికారులతో మంత్రి గొట్టిపాటి సచివాలయంలో మంగళవారం నాడు సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి గొట్టిపాటి మాట్లాడుతూ., ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్రంలోని ప్రజలందరికీ నిరంతరం నాణ్యమైన విద్యుత్ సరఫరా అందించేందుకు అవసరమైన అన్ని చర్యలూ చేపట్టాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఆర్డీఎస్ఎస్, పీఎం సూర్యఘర్, అగ్రికల్చర్ కనెక్షన్లు, లో ఓల్టేజ్ సమస్యలపై అధికారులతో సమీక్షించారు. పనులను మరింత వేగవంతం చేయాలన్నారు. పెండింగ్ లో ఉన్న వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను సీజన్ మొదలయ్యేనాటికి మంజూరు చేయాలన్నారు. వీటితో పాటు గ్రామీణ ప్రాంతాల్లో లో ఓల్టేజ్ సమస్య పరిష్కరించడానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు. విద్యుత్ భారాలను, నష్టాలను తగ్గించుకోవడానికి సోలార్ వంటి పునరుత్పాదక ఇంధనాల వినియోగం పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికో మోడల్ సోలార్ విలేజ్ ను అభివృద్ధి చేయాలని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. అదే విధంగా వినియోగదారుల సంతృప్త స్థాయిని 90 శాతానికి పెంచాలని అధికారులకు దిశా నిర్దేశం చేశారు.

### ముందుగా ఏపీసీపీడీసీఎల్, నెడ్ క్యాప్ అధికారులతో....

సచివాలయంలోని మంత్రి కార్యాలయంలో ముందుగా సీపీడీసీఎల్, నెడ్ క్యాప్ అధికారులతో మంత్రి గొట్టిపాటి సమీక్ష నిర్వహించారు. వివిధ



అంశాలపై చర్చించిన ఆయన, సౌర విద్యుత్ వినియోగాన్ని విస్తృతం చేసే దిశగా., వినియోగదారుల అనుమతితో పీఎం సూర్యఘర్ కనెక్షన్లు మంజూరు చేయాలన్నారు. దీనికి సంబంధించి ప్రతి జిల్లాలోనూ అధికారుల సమన్వయంతో పనులు వేగవంతం చేయాలని సూచించారు. మెటీరియల్ కొరత లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఎస్సీ, ఎస్టీ కుటుంబాలకు ఉచిత సోలార్ కనెక్షన్లతో పాటు వేసవి ముగిసే నాటికి ప్రతి నియోజకవర్గంలో కనీసం 6 వేల సూర్యఘర్ కనెక్షన్లు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకోవాలని పేర్కొన్నారు. అదే విధంగా, వచ్చే నాలుగు నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 6 లక్షల పీఎం సూర్యఘర్ కనెక్షన్లను పూర్తి చేయాలని మంత్రి పేర్కొన్నారు. సోలార్ ప్యానెల్స్ వినియోగం, పీఎల్ఎఫ్ పెంచేందుకు ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపట్టాలని మంత్రి సూచించారు. ఆర్డీఎస్ఎస్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు తెలిపిన మంత్రి గొట్టిపాటి.. పీఎం కుసుమ్ పనులను వేగవంతం చేయాలని, భూ కేటాయింపుల విషయంలో జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని అధికారులకు సూచించారు. సీపీడీసీఎల్ పరిధిలో పెండింగ్‌లో ఉన్న 11 వేల వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లను తక్షణం మంజూరు చేయాలని తెలిపారు. గ్రామాల్లో ట్రాన్స్‌ఫార్మర్ దొంగతనాలను అరికట్టేందుకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని మంత్రి గొట్టిపాటి అధికారులను ఆదేశించారు. ట్రాన్స్‌ఫార్మర్ల దొంగతనాల్లో కొనుగోలుదారులపైనా కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. పోలీసుల సహకారంతో కేసులు నమోదు చేయించాలని సూచించారు. లో ఓల్టేజ్ సమస్యల పరిష్కారానికి ఇప్పటికే 980 ప్రాంతాల్లో కొత్త ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లు అధికారులు ఈ సందర్భంగా మంత్రికి వివరించారు.

### ఎస్పీడీసీఎల్ పరిధిలో.....

సచివాలయంలో మంగళవారం నాడు మంత్రి గొట్టిపాటి ఎస్పీడీసీఎల్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మంత్రి గొట్టిపాటి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సూచనలతో మూడు నెలల్లో ఆర్డీఎస్ఎస్ పనులను పూర్తి చేయాలన్నారు. పీఎల్ఎఫ్ ను పెంచే దిశగా వినియోగదారులకు అవగాహన కల్పించాలని ఆయన స్పష్టం చేశారు. ఎస్పీడీసీఎల్ పరిధిలో పీఎం సూర్యఘర్, ఆర్డీఎస్ఎస్, అగ్రికల్చర్ కనెక్షన్లు, లో ఓల్టేజ్ సమస్యలపై ఆరా తీసిన మంత్రి వాటిని పరిష్కరించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్రానికి ఎంతో ఉపయుక్తమైన పీఎం సూర్యఘర్, పీఎం కుసుమ్ వంటి కేంద్ర ప్రభుత్వ పథకాలను గత ప్రభుత్వం ఉపయోగించుకోలేదని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. ప్రస్తుతం రాష్ట్రంలో చేపడుతున్న సూర్యఘర్ పనుల్లో అత్యధిక నాణ్యతా ప్రమాణాలు పాటించాలన్నారు. పీఎం సూర్యఘర్, కుమమ్ పథకాల ద్వారానే ట్రాన్స్ మిషన్ నష్టాలను తగ్గించుకోవచ్చని ఆయన పేర్కొన్నారు. వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ల మంజూరులో ఆటంకాలు తొలగించి ఆలస్యం లేకుండా చూడాలని మంత్రి గొట్టిపాటి స్పష్టం చేశారు. గ్రామీణ ప్రాంతాల్లో లో ఓల్టేజ్ సమస్యలు లేకుండా చూడటం ద్వారా వినియోగదారుల సంతృప్త స్థాయి పెంచవచ్చని తెలిపారు. అదే విధంగా వినియదారుల సమ్మతి మేరకు మాత్రమే స్మార్ట్ మీటర్లను బిగించాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు సూచించారు. సమీక్షల్లో సీపీడీసీఎల్ సీఎండీ పుల్లారెడ్డి, ఎస్పీడీసీఎల్ సీఎండీ శివశంకర్, డైరక్టర్లు, నెడ్ క్యాప్ అధికారులతో పాటు ఇంధన శాఖకు చెందిన పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

చైతన్యరథం

# సంక్షేమం, అభివృద్ధే కూటమి ప్రభుత్వ ధ్యేయం

- **అధికారమిచ్చిన 21 నెలల్లోనే 'సూపర్ సిక్స్' అమలు**
- **రూ.60 వేల కోట్లను పెన్షన్లుగా పంపిణీ చేశాయి**
- **సక్సెస్ చూసి మతిభ్రమించి జగన్ విష ప్రచారం**
- **కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్**

రామచంద్రపురం (చైతన్య రథం): ఆంధ్ర రాష్ట్ర ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం, కేవలం 21 నెలల స్వల్ప కాలంలోనే 'సూపర్ సిక్స్' పథకాలను 'సూపర్ హిట్'గా అమలు చేసి చూపించిందని కార్మిక మంత్రి వాసంశెట్టి సుభాష్ పేర్కొన్నారు. గత ప్రభుత్వం రాష్ట్రాన్ని ఆర్థికంగా అస్తవ్యస్తం చేసినప్పటికీ, వాటన్నింటినీ అధిగమించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, లోకేష్ అహర్నిశలు శ్రమిస్తున్నారని కొనియాడారు. నేడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. "కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు సుమారు రూ.60 వేల కోట్లు పెన్షన్లుగా పంపిణీ చేసింది. దేశంలో ఎక్కడా లేని విధంగా రూ. 4000 నుండి రూ.15000 వరకు పెన్షన్లు అందిస్తూ ఆదర్శంగా నిలిచాం. మార్చి 8 మహిళా దినోత్సవం సందర్భంగా ఒక్క రోజే లక్షమంది మహిళలను పారిశ్రామికవేత్తలుగా ప్రకటించి కొత్త చరిత్ర సృష్టించాం. రైతు పెట్టుబడి సాయం కింద మూడో విడతగా 47 లక్షల మంది రైతులకు రూ.2676 కోట్లు నేరుగా వారి ఖాతాల్లో జమ చేశాం. ఉగాది కానుకగా నిరుద్యోగుల కోసం 10 వేల పోస్టులతో జాబ్ క్యాలెండర్ విడుదల చేయడం జరిగింది.

దివ్యాంగ శక్తి పేరుతో 12.76 లక్షల మంది దివ్యాంగులకు, వారి సహాయకులకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించాం. ఉగాది రోజున 6,787 మంది పేదలకు రూ. 56 కోట్ల ఆర్థిక సాయం అందించాం. రంజాన్ తోఫాగా ఇమామ్ మౌజన్లకు రూ. 45 కోట్ల గౌరవ వేతనాలు, పోలవరం నిర్వాసితులకు రూ. 226 కోట్ల పునరావాస నిధులు విడుదల చేశాం. ఆర్సెలర్ మిట్టల్ ప్లాంట్ తో రూ. 1.36 లక్షల కోట్ల పెట్టుబడితో లక్ష ఉద్యోగాల కల్పనకు వెసులుబాటు కలిగింది. గత ప్రభుత్వం నిలిపివేసిన రూ. 2000



కోట్ల చిన్న కాంట్రాక్టు బిల్లులను క్లియర్ చేసి 50 వేల కుటుంబాల్లో వెలుగులు నింపాం. అమరావతికి చట్టభద్దత కోసం తీర్మానం చేశాం. అలాగే టిట్కో ఇళ్లతో కలిపి మొత్తం 2,50,893 ఇళ్లను పేద అక్కచెల్లెమ్మలకు అందజేశాం.

అభివృద్ధిని చూసి ఓర్వలేక జగన్ మోహన్ రెడ్డి గారు, ఆయన బ్యాచ్ విష ప్రచారం చేస్తున్నారు. ఇవన్నీ అసాధ్యం అన్న వారే, ఈరోజు ఇవన్నీ నేనే చేశానని సిగ్గులేకుండా మాట్లాడుతున్నారు. గత ఐదేళ్లలో ప్రశ్నించే గొంతుకలని అక్రమ కేసులతో ఇబ్బంది పెట్టిన చరిత్ర మీది. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అవ్వడంతో మీకు మతి భ్రమించి పిచ్చి మాటలు మాట్లాడుతున్నారు. చంద్రబాబు గారు ముందే చెప్పారు.. జగన్ గారు అండ్ కో కి ఇప్పుడు 'యోగా' చాలా అవసరం. యోగా ప్రాక్టీస్ చేయండి, అప్పుడైనా మీకు మానసిక ఉల్లాసం కలిగి, జనాన్ని ఫేస్ చేసినప్పుడు స్పృహలో ఉండి నిజాలు మాట్లాడే తత్వం అలవడుతుంది. రాష్ట్రాన్ని 'స్వర్ణాంధ్ర' గా మార్చడానికి చంద్రబాబు గారు, లోకేష్ గారు, పవన్ కళ్యాణ్ గారు అహర్నిశలు కష్టపడుతున్నారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను వైసీపీ వాళ్ళు నాశనం చేసినప్పటికీ, వాటన్నింటినీ అధిగమించి ఈరోజు 'సూపర్ సిక్స్' పథకాలను సూపర్ హిట్ చేశాం. నెలకు రూ. 4000 నుండి రూ. 15000 వరకు పెన్షన్లు ఇస్తున్నాం. ఇలాంటి సంక్షేమం దేశంలోనే కాదు, ప్రపంచంలో ఎక్కడా లేదు. రాష్ట్రానికి వస్తున్న భారీ పెట్టుబడులను బట్టి చూస్తుంటే, రానున్న 10 ఏళ్లలో మన ఆంధ్రప్రదేశ్ దేశంలోనే నెంబర్ 1 స్థానంలో నిలవడం ఖాయం. అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్ళలా ముందుకు సాగుతున్నాయి. కూటమి ప్రభుత్వంపై ప్రజల్లో బలమైన నమ్మకం ఏర్పడింది. రానున్న రోజుల్లో ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకుపోతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

### ఫ్రెష్ వేస్ట్ ప్రాసెస్ కేంద్రాలపై

# స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ ప్రత్యేక శ్రద్ధ



## సత్వరం పనులు చేపట్టాలని ఏజన్సీలకు చైర్మన్ పట్టాభిరామ్ ఆదేశాలు

అమరావతి (చైతన్య రథం): 'స్వర్ణాంధ్ర- స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాలలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ఫ్రెష్ వేస్ట్ ప్రాసెస్ చేసే కార్యక్రమాలను స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ వేగవంతం చేసింది. తడి చెత్త, పొడి చెత్త ప్రాసెస్ చేసే షెడ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టేందుకు ఆయా ఏజన్సీల ప్రతినిధులతో స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మంగళవారం అమరావతిలోని కార్పొరేషన్ కార్యాలయంలో సమావేశమయ్యారు. గృహ, వాణిజ్య వ్యర్థాలనుంచి ప్లాస్టిక్, కాగితం, లోహాలు, గాజు వంటి వస్తువులను వేరుచేసి, శుద్ధిచేసి, ప్యాక్ చేసి, రీసైక్లింగ్ పరిశ్రమలకు విక్రయించే ఫ్రెష్ వేస్ట్ ప్రాసెస్ కేంద్రాల ఏర్పాటుకు కావలసిన భూమి సమకూర్చడం, స్టోరేజీ ట్యాంకులు, షెడ్ల నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఫ్రెష్ వేస్ట్ ప్రాసెస్ కేంద్రాలలో తయారయ్యే కంపోస్ట్‌ని వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అందజేస్తారు. వేరుచేసిన ప్లాస్టిక్, ఇతర పొడి వ్యర్థాలను రీసైక్లింగ్ యూనిట్స్‌కు పంపుతారు. మొత్తం 107 నగరాలు, పట్టణాలలో 58చోట్ల ఈ కేంద్రాల ఏర్పాటుకు కావలసిన భూమి అందుబాటులో ఉన్నట్లు చైర్మన్ పట్టాభిరామ్ తెలిపారు. మిగిలిన ప్రాంతాలలో కూడా మున్సిపల్ కమిషనర్లు, ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి త్వరితగతిన భూమి కేటాయించేలా చూస్తామని చెప్పారు. మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడి కేంద్రాలకు విద్యుత్, నీరు, రోడ్ల సౌకర్యం కల్పించే ఏర్పాటు చేస్తామన్నారు. ఏజన్సీల ప్రతినిధులు భూముల స్వాధీనం విషయమై ఆయా కమిషనర్లు, రీజినల్ డైరెక్టర్లను కలిసి, సమన్వయంతో పనులు మొదలుపెట్టాలని ఆదేశించారు. భూములు కేటాయించిన ప్రాంతాలలో వెంటనే సాయిల్ టెస్ట్ చేయమని చెప్పారు. వేగంగా పనులు మొదలు పెట్టాలని చెప్పారు. ఈ యూనిట్లలో వినియోగించే మిషనరీలను మంచి పేరున్న కంపెనీల నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. తొలుత కార్పోరేషన్ అధికారులు ఎంఆర్ఎఫ్ కేంద్రాలు, షెడ్ల నిర్మాణం ఎలా ఉండాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. సమావేశంలో మొత్తం 10 ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్‌లో వెల్లువెత్తిన భూవివాదాలు

- **అన్నీ వైసీపీ ప్రభుత్వ హయాంలో దారుణాలు, దౌర్జన్యాలే**
- **వారసత్వ భూమిపై రౌడీషీటర్ కన్ను..**
- **భూమి అమ్మకంలో భారీ మోసం**
- **అర్జీలు స్వీకరించి సమస్యల పరిష్కారానికి హామీనిచ్చిన నేతలు**
- **మంత్రి వాసంశెట్టి, గుంటూరు మేయర్ కోవెలమూడి అర్జీలు స్వీకరణ**



మంగళగిరి (చైతన్య రథం): మంగళగిరి తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో మంగళవారం గ్రీవెన్స్‌లో సమస్యల పరిష్కారానికి అర్జీలు సమర్పించారు. కర్నూలు జిల్లా పత్తికొండ మండలం జూటూర్ గ్రామానికి చెందిన హుస్సేన్ సాహెబ్ అర్జీని ఇస్తూ.. తన 1.64 ఎకరాల భూమిని గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అన్యాయంగా 'చుక్కల భూమి'గా నమోదు చేసిందని, రెవెన్యూ కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా సమస్య పరిష్కారం కావడం లేదని బోరుమన్నాడు. తప్పుడు నమోదుకు కారకులపై చర్యలు తీసుకొని.. సమస్య పరిష్కరించాలని మంత్రి వాసంశెట్టి సుభాష్, గుంటూరు మేయర్ కోవెలమూడి రవీంద్రలను అభ్యర్థించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా రామచంద్రపురం మండలం తోటపేట గ్రామానికి చెందిన జొన్నలగడ్డ శ్రీనివాసరావు గ్రీవెన్స్‌లో అర్జీనిస్తూ.. అయినవిల్లి మండలం తొత్తరమూడి అగ్రహారంలోని తమ భూమిని అమ్ముకోకుండా అదే గ్రామానికి చెందిన రౌడీషీటర్ గిడ్ల వెంకటేశ్వరరావు అడ్డుపడుతున్నాడని పేర్కొన్నాడు. "ఈ భూమి నీది కాదు, వదిలేయ్.. లేదంటే చంపేస్తాను" అని బెదిరించడమే కాదు, పాత హత్యోదంతాలను గుర్తు చేస్తూ భయపెడుతున్నాడని పేర్కొంటూ.. అతనిపై చర్యలు తీసుకోని తమ భూమి సమస్యను పరిష్కరించాలని కోరాడు. బాపట్లకు చెందిన సాయికృష్ణ గ్రీవెన్స్‌లో అర్జీనిస్తూ.. పొటారి వెంకటేశ్వరరావు అనే వ్యక్తి తక్కువ భూమిని ఎక్కువగా చూపించి అగ్రిమెంట్ చేయించుకున్నాడని, అదేమని అడిగితే ఇచ్చిన అడ్వాన్స్ కూడా ఇచ్చేది లేదని బెదిరిస్తూ.. అదనంగా మరికొంత డబ్బుకు దౌర్జన్యం చేస్తున్నాడని పేర్కొన్నారు. లేనిపక్షంలో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరిస్తున్నారని, పోలీసులకు ఫిర్యాదు చేసిన న్యాయం జరగలేదని వాపోయాడు. తగురీతిన విచారించి.. చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశాడు.

గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన విమల గ్రీవెన్స్‌లో అర్జీనిస్తూ.. తన భర్తకు చదువు లేకపోవడాన్ని ఆసరాగా చేసుకున్న మేనల్లుడు గుడిసె సునీల్ అవసరానికి డబ్బులు ఇప్పిస్తానని నమ్మబలికాడు. 4 సెంట్ల ఇంటి స్థలాన్ని కేవలం 'తనఖా' పెడుతున్నామని చెప్పి, అసలు విషయం చెప్పకుండా తన పేరిట రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడు. విషయం తెలిసి పెద్దల సమక్షంలో నిలదీయగా.. "ఆరు నెలల్లో తిరిగి ఇచ్చేస్తాను" అని నమ్మబలికి కాలయాపన చేశాడు. నేటికి 9 ఏళ్లు గడుస్తున్నా సదరు వ్యక్తి ఆ స్థలాన్ని తిరిగి అప్పగించడం లేదు. ప్రస్తుతం అద్దె ఇళ్లలో ఉంటూ ఆర్థికంగా ఎన్నో ఇబ్బందులు పడుతున్నారు. ఈ కాగితాల గొడవవల్ల ఇంట్లో నిత్యం అశాంతి నెలకొంది. మోసగాడిపై చర్యలు తీసుకోని తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. భూవివాదాల అర్జీలతోపాటు పలువురు పింఛన్, రేషన్, ఇళ్ల నిర్మాణాల సమస్యలపై అర్జీలు ఇచ్చి పరిష్కరించాలని కోరారు. మరికొందరు ఉద్యోగాల కోసం రెస్యూమ్‌లు ఇచ్చారు. అనారోగ్య సమస్యలతో ఇబ్బంది పడుతున్నాం ఆర్థికతోడ్పాటు కల్పించాలని మరికొందరు అభ్యర్థనలు అందించారు.

# తిరుపతి అభివృద్ధి ఓర్వలేకే విష ప్రచారం

- ‘భూమన’ సినిమా కథలు ఆపాలి
- ‘శాప్’ చైర్మన్ రవినాయుడు



‘జీఎస్టీ జీవో నెం.11 తీసుకొచ్చింది వైసీపీ ప్రభుత్వం. ఒబరాయ్ హోటల్‌కు భూములు కేటాయించిందీ ఆ ప్రభుత్వమే. ఇప్పుడు కూటమి ప్రభుత్వంపై అభాండాలు వేయడం హాస్యాస్పదం’

తిరుపతి (చైతన్యరథం): ‘మైకులు ఉన్నాయి కదా అని ఏది పడితే అది మాట్లాడటం సరికాదు. తిరుపతిలో జరుగుతున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకు ఆ కుటుంబం దుర్మార్గపు ఆరోపణలు చేస్తోంది’ అని వైసీపీ నాయకుడు భూమన కరుణాకర్‌రెడ్డిపై శాప్ చైర్మన్ రవినాయుడు తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

మంగళవారం ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ టీడీఆర్ బాండ్ల వ్యవహారంలో భూమన కరుణాకర్‌రెడ్డి, అభినయ్‌రెడ్డి భారీ అవినీతికి పాల్పడ్డారని ఆరోపించారు. మాస్టర్ ప్లాన్ రోడ్ల చుట్టూ ఉన్న భూములను భూమన, సజ్జల రామకృష్ణారెడ్డి ముందే కొనుగోలు చేసి తమ స్వార్థం కోసం రోడ్లు వేయించుకున్నారని మండిపడ్డారు.

గరుడ వారధి ప్లానింగ్‌ను గత ప్రభుత్వం ఇష్టానుసారంగా మార్చడం వల్లే నేడు అక్కడ ప్రమాదాలు జరుగుతున్నాయని రవినాయుడు స్పష్టం చేశారు.

22 ఎకరాల భూమి కోసం మంత్రి లోకేష్ మంతనాలు జరిపారని భూమన చేస్తున్న ఆరోపణలను రవినాయుడు కొట్టిపారేశారు. ఇవన్నీ మీడియా ముందు చెబుతున్న సినిమా కథలని ఎద్దేవా చేశారు. కూటమి ప్రభుత్వం ఎప్పుడూ కక్ష సాధింపు చర్యలకు పాల్పడదని, కార్పొరేట్ కంపెనీలు అభివృద్ధి చేస్తామంటే వారికి పూర్తి సహకారం అందిస్తోందని తెలిపారు.

“భూమన అభినయ్ రెడ్డిని ప్రజలు ఓడించారనే కక్షతో తిరుపతి అభివృద్ధిని అడ్డుకుంటున్నారు. టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడుని టార్గెట్ చేసి భూమన కుటుంబం అభాసుపాలైంది. తిరుపతి నగరం బాగుపడుతుంటే ఓర్వలేక వారికి మైండ్ బ్లాక్ అవుతోంది. సజ్జల రామకృష్ణారెడ్డి ప్రయోజనాల కోసం మాస్టర్ ప్లాన్ రోడ్లు వేసింది మీరు కాదా?” అని భూమనను రవినాయుడు సూటిగా ప్రశ్నించారు. తిరుపతి ప్రజలు అన్నీ గమనిస్తున్నారని, తప్పుడు ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు.

### జగన్ రెడ్డి ‘ఫేక్’ ఫ్యాక్టరీ...

# అజ్ఞానానికి పరాకాష్ట!

రాష్ట్ర అసెంబ్లీలో అమరావతి రాజధానిగా చారిత్రాత్మక తీర్మానం జరుగుతుంటే కూటమి నేతల ధాటికి సమాధానం చెప్పలేక, ఆ దెబ్బకు తట్టుకోలేక ముఖం చాటేసిన జగన్ రెడ్డి అండ్ కో.. ఇప్పుడు తన ‘సాక్షి’ విష పత్రిక ద్వారా అచ్చెన్నాయుడుపై బురద జల్లేందుకు ఒక పచ్చి అబద్ధాల కథనాన్ని వండి వార్చింది. గతంలో ‘ఈనాడు’లో వచ్చిన ‘దొంగ మేక తలకాయ’ కార్టూన్‌ను తమ నేతకు ఆపాదించుకుని పరువు పోగొట్టుకున్న చందంగానే, ఇప్పుడు వేరుశనగ సాగుపై కనీసం ‘కార్తె’ జ్ఞానం కూడా లేని ఒక ఫేక్ స్టోరీతో అభాసుపాలైంది.

**కార్తె తెలియదు.. కోత తెలియదు.. అంతా సాక్షి మాయాజాలం!**

వ్యవసాయం అంటే కేవలం ‘బటన్ నొక్కడం’ అని భావించే ఈ సైకో ముఠాకు అసలు పంట ఎప్పుడు వేస్తారో, ఎప్పుడు కోస్తారో కూడా తెలియదు. వాస్తవం ఏంటంటే.. వేరుశనగను ఖరీఫ్ (పుష్యమి కార్తె) లో జూన్-జూలై నెలల్లో విత్తుతారు. రకాన్ని బట్టి 90 నుంచి 110 రోజుల్లో... అంటే సెప్టెంబరు-అక్టోబరుకల్లా కోతలు పూర్తవుతాయి. కానీ సాక్షి అజ్ఞాన పత్రికకు మాత్రం ఈ మార్చి నెలలో కోతలు కనిపిస్తున్నాయట! ఇప్పుడు ఎక్కడా కోతలు లేవు, పంట రాశులూ లేవు. కానీ లేని కోతలను సృష్టించి దళారులు వచ్చేశారని, ధరలు పడిపోయాయని ఎవరో ‘జమలయ్య’ అనే కల్పిత పాత్రతో అబద్ధాల ‘ఆవు వ్యాసం’ అచ్చేసింది. ఊరు లేదు, పేరు లేదు, కనీసం ఒక ఫొటో కూడా లేకుండా అచ్చెన్నాయుడిని బద్నాం చేయాలనే కక్కుర్తితో ఈ చెత్త రాతలు రాశారు. పంట కోతలే లేని సమయంలో పొలాల్లో రాశులు పోశారని కథలు అల్లడం చూస్తుంటే... ఇది రైతుల కోసం రాసిన కథనం కాదు కేవలం రాజకీయం కోసం వండిన పులిహోర అని స్పష్టమవుతోంది.

**సాక్షి ‘ఫేక్’ చరిత్ర: అబద్ధాల పుట్ట!**

సాక్షి పత్రికకు ఇలాంటి ఫేక్ స్టోరీలు వండటం కొత్తేమీ కాదు. గతంలో వీరు చేసిన కొన్ని ‘అద్భుతాలు’ చూస్తే జనం ఇప్పటికీ నవ్వుకుంటారు. ఉదాహరణకు కొన్ని :

**దొంగ మేక తలకాయ:**

ప్రముఖ కార్టూనిస్ట్ మాకిరెడ్డి ‘ఈనాడు’ పత్రికలో ఒక సామాజిక అంశంపై వ్యంగ్యంగా వేసిన ‘దొంగ మేక తలకాయ’ కార్టూన్, జగన్ రెడ్డి అండ్ కో అసహనానికి, సాక్షి పత్రిక అజ్ఞానానికి నిలువుటద్దంలా నిలిచింది. అసలు ఆ చిత్రంలో ఎక్కడా జగన్ రెడ్డి పేరు గానీ, వైసీపీ ప్రస్తావన గానీ లేకపోయినా, “దొంగ” అనే పదం ఎక్కడ వినిపించినా అది తమ నేతకే వర్తిస్తుందన్న ‘అపరాధ భావం’తో సాక్షి పత్రిక ఆ కార్టూన్‌ను తమకు ఆపాదించుకుంది. క్రియేటివిటీకి, రాజకీయ విమర్శకు మధ్య ఉన్న కనీస వ్యత్యాసాన్ని కూడా గుర్తించలేని స్థితిలో ఆ కార్టూన్ తమ నేతను కించపరిచేలా ఉందంటూ ఈనాడు పత్రికపై, మాకిరెడ్డిపై కేసులు పెట్టే స్థాయికి దిగజారింది. ఇలా ఒక సామాన్య వ్యంగ్య చిత్రాన్ని పట్టుకుని రాద్ధాంతం చేయడం ద్వారా తమ నేత పరువును తామే బజారున పడేశామని గ్రహించలేకపోయారు. ప్రశ్నించే గొంతులను, విమర్శించే కలాలను అణచివేయాలనే జగన్ రెడ్డి ‘సైకో’ ఆలోచనా విధానానికి ఈ ఘటన ఒక పరాకాష్టగా నిలిచిపోయింది.

పింక్ డైమండ్ కథలు:

తిరుమల శ్రీవారి పరమ పవిత్రతను కూడా రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్న జగన్ రెడ్డి ‘సైకో ముఠా’ కుటిల నీతికి ‘పింక్ డైమండ్’ కథ ఒక పరాకాష్ట. గత చంద్రబాబు ప్రభుత్వ హయాంలో తిరుమల వేంకటేశ్వరస్వామి ఆభరణాల్లోని అత్యంత విలువైన పింక్ డైమండ్ పోయిందని, అది లోకేష్ ఇంట్లోనే ఉందని సాక్షి పత్రిక, వైసీపీ నేతలు అప్పట్లో విపరీతమైన విష ప్రచారం చేశారు. భక్తుల మనోభావాలను దెబ్బతీస్తూ పవిత్రమైన తిరుమల ప్రతిష్టను గంగలో కలిపేలా గంటల తరబడి సాక్షిలో డిబేట్లు పెట్టి అబద్ధాలను వండివార్చారు. అయితే అసలు పింక్ డైమండ్ అనేదే లేదని, అది ఒక విదేశీ భక్తుడు సమర్పించిన రూబీ (కెంపు) అని, అది కూడా విరిగిపోయి ఆలయ రికార్డుల్లోనే భద్రంగా ఉందని సాక్షాత్తూ టీటీడీ అధికారులు, నిపుణులు స్పష్టం చేశారు. చివరకు ఈ అబద్ధపు ఆరోపణలపై కోర్టులో విచారణ జరగ్గా వైసీపీ నేతలు చేసినవన్నీ పచ్చి అబద్ధాలని తేలిపోయాయి. రాజకీయ లబ్ధి కోసం సాక్షాత్తూ ఆ ఏడుకొండల వాడినే అడ్డంపెట్టుకుని ఆడిన ఈ ‘డైమండ్ డ్రామా’ సాక్షి పత్రిక అబద్ధాల చరిత్రలో ఒక చెరపలేని మచ్చగా మిగిలిపోయింది.

**కోడి కత్తి డ్రామా...**

జగన్ రెడ్డి రాజకీయ ప్రయోజనాల కోసం ఆడిన అత్యంత హాస్యాస్పదమైన, కుట్రపూరితమైన నాటకం ఈ ‘కోడి కత్తి’ డ్రామా. 2018లో విశాఖపట్నం విమానాశ్రయంలో ఒక సామాన్య హోటల్ వర్కర్ కేవలం తన అభిమాన నేతను కలవాలనే ఉద్దేశంతో కోడి పందాలకు వాడే చిన్న కత్తితో చేసిన దాడిని.. సాక్షి పత్రిక, వైసీపీ సైకో ముఠా ఒక ‘అంతర్జాతీయ కుట్ర’గా, చంద్రబాబు చేయించిన ‘హత్యాయత్నం’గా చిత్రీకరించాయి. సాక్షి ఛానల్‌లో గంటల తరబడి గ్రాఫిక్స్‌తో భీభత్సమైన కథనాలు వండి-వార్చి, రాష్ట్రవ్యాప్తంగా సానుభూతి కోసం నానా హంగామా చేశారు. అయితే ఆపరేషన్ అవసరం లేని చిన్న గీతకు కూడా హైదరాబాద్ వెళ్ళి మరీ కార్పొరేట్ ఆసుపత్రిలో అడ్మిట్ అయి, తెల్లటి చొక్కాపై ఎర్రటి రక్తం మరకలతో ఫోజులిచ్చి ప్రజలను నమ్మించే ప్రయత్నం చేశారు. తీరా ఎన్ఐఏ విచారణలో అదంతా కేవలం పబ్లిసిటీ కోసం చేసిన ఒక ఉత్తుత్తి డ్రామా అని, అందులో ఎలాంటి రాజకీయ కుట్ర లేదని తేలిపోయింది. విచారణకు హాజరుకావాలని కోర్టులు ఎన్నిసార్లు పిలిచినా బాధితుడి స్థానంలో ఉన్న జగన్ రెడ్డి ముఖం చాటేయడం చూస్తుంటే ఆ కోడి కత్తి డ్రామా వెనుక ఉన్న అసలు మాస్టర్ ప్లాన్ ఎవరిదో ప్రజలకు అర్థమైపోయింది.

**వివేకా హత్య - నారాసుర రక్తచరిత్ర...**

సొంత బాబాయ్ వైఎస్ వివేకానంద రెడ్డిని ఇంట్లోనే గొడ్డలితో అతి దారుణంగా నరికి చంపిన ఘటనను రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకున్న జగన్ రెడ్డి ‘సైకో ముఠా’ కుటిల బుద్ధికి ‘నారాసుర రక్తచరిత్ర’ ఒక పరాకాష్ట. బాబాయ్ గుండెపోటుతో చనిపోయారని తొలుత సాక్షి పత్రికలో అబద్ధపు వార్తలు అచ్చేసి, ఆ తర్వాత రక్తపు మడుగులో ఉన్న సాక్ష్యాలను తుడిచిపెట్టే ప్రయత్నం చేశారు. ఆపై ఈ ఘోరకలిని చంద్రబాబు కి ఆపాదించేలా ‘నారాసుర రక్తచరిత్ర’ అనే హెడ్డింగులతో విషపూరిత కథనాలు వండివార్చి, ఎన్నికల ముందు ప్రజల్లో సానుభూతి పొందేందుకు నానా విన్యాసాలు చేశారు. అయితే సీబీఐ విచారణలో అసలు దోషులు ఎవరో, హంతకులు ఎవరి ఇంట్లో ఆశ్రయం పొందారో, ఆ గొడ్డలి పోటు వెనుక ఉన్న ‘అదృశ్య హస్తం’ ఎవరిదో ఆధారాలతో సహా బయటపడుతుంటే సాక్షి పత్రిక నోటికి తాళం పడింది. సొంత కుటుంబ సభ్యుడి ప్రాణం పోయినా, దాన్ని అధికారం కోసం వాడుకున్న ఈ కుట్రపూరిత రాజకీయం సాక్షి పత్రిక అబద్ధాల చరిత్రలో అత్యంత హేయమైన ఘట్టం.

**ఐదేళ్ల విధ్వంసం Vs కూటమి సంస్కరణలు**

జగన్ రెడ్డి ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ రంగం ఎదుర్కొన్న అత్యంత భయంకరమైన ‘విధ్వంసకర కాలం’ ఇది. నాడు రైతన్నల బతుకులు కేవలం ‘ధాన్యం బకాయిలు’, ‘నకిలీ విత్తనాలు’, ‘అప్పుల బాధతో ఆత్మహత్యల’ చుట్టూనే తిరిగాయి. రైతులకు అండగా ఉండాల్సిన రైతు భరోసా కేంద్రాలను వైసీపీ కార్యకర్తలు తమ సొంత అడ్డాలుగా మార్చుకుని విత్తనాలు, ఎరువుల పంపిణీలో సామాన్య రైతులను దోచుకున్న చరిత్ర రాష్ట్ర రైతాంగానికి ఇప్పటికీ గుర్తుంది. ముఖ్యంగా రాయలసీమలో వేరుశనగ సాగుకు జీవనాధారమైన డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థకు జగన్ సర్కార్ నిధులు ఆపేసి పూర్తిగా నిర్వీర్యం చేయడం వల్ల, గత్యంతరం లేక వేరుశనగ రైతులు సాగు విస్తీర్ణాన్ని తగ్గించుకుని ఉద్యానవన పంటల వైపు మళ్లాల్సి వచ్చింది. రైతులకు చెల్లించాల్సిన ఇన్‌పుట్ సబ్సిడీలు, క్రాప్ ఇన్సూరెన్స్ సొమ్ములను కూడా పక్కదారి పట్టించి తన సొంత రాజకీయ ‘బటన్ నొక్కుడు’ పనులకు వాడుకున్న ఘనత జగన్ రెడ్డిదే. గత ప్రభుత్వం వదిలిపెట్టిన వేల కోట్ల బకాయిల కొండను ఇప్పుడు కూటమి ప్రభుత్వం అచ్చెన్నాయుడు సారథ్యంలో ఒక్కొక్కటిగా తీరుస్తూ, వ్యవసాయ రంగాన్ని మళ్లీ పట్టాలెక్కిస్తోంది. సాక్షి పత్రిక ఇప్పుడు వండిన ‘వేరుశనగ పులిహోర’ కథనం గత ఐదేళ్ల తమ వైఫల్యాలను కప్పిపుచ్చుకునేందుకు చేస్తున్న ఒక విఫల ప్రయత్నం మాత్రమే.

**కూటమిపై కసితో ‘సెల్ఫ్ గోల్’!**

రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా మంత్రి అచ్చెన్నాయుడు గత ఐదేళ్ల వైసీపీ అరాచకాలను, జగన్ రెడ్డి ప్రభుత్వ వైఫల్యాలను ఆధారాలతో సహా చీల్చి చెండాడుతుంటే... ఆ ధాటికి తట్టుకోలేక వేసిన ‘సెల్ఫ్ గోల్’ ఈ వేరుశనగ ఫేక్ స్టోరీ. మంత్రిగా బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి అచ్చెన్నాయుడు వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారు. గతంలో వైసీపీ నేతలే దళారులుగా మారి సాగించిన దోపిడీకి అడ్డుకట్ట వేసి, రైతులకు నేరుగా లబ్ధి చేకూరేలా పారదర్శకతను పెంచారు. ఇది చూసి ఓర్వలేక, ఏదో ఒక రకంగా రైతుల్లో అలజడి సృష్టించి ప్రభుత్వంపై వ్యతిరేకత పెంచాలని సాక్షి పత్రిక ఈ కుట్రకు తెరలేపింది. అయితే ఏ జిల్లాలో ధరలు తగ్గాయో చెప్పలేని, ఏ మార్కెట్‌లో దళారులు ఉన్నారో కనీసం ఒక ఫొటో కూడా చూపలేని వీరి ‘నాన్న పులి’ కథలను చూసి రైతులు నవ్వుకుంటున్నారు.

**జగన్ రెడ్డికి చెంపపెట్టు!**

అన్నదాతల పేరు చెప్పి అబద్ధపు రాజకీయాలు చేయాలనుకున్న జగన్ రెడ్డికి, ఆయన ‘సైకో ముఠా’కు ఈ ‘వేరుశనగ’ ఫేక్ స్టోరీ ఒక బలమైన చెంపపెట్టు. గత ఎన్నికల్లో ప్రజలు 11 సీట్లకు పరిమితం చేసి బుద్ధి చెప్పినా, ఇంకా పాత అలవాట్లను వదులుకోకుండా ఇలాంటి అజ్ఞానపు రాతలతో బతుకుతామంటే.. వచ్చే ఎన్నికల్లో ఆ మిగిలిన 11 సీట్లు కూడా గల్లంతవ్వడం ఖాయం. అచ్చెన్నాయుడుపై బురద జల్లాలనే కక్కుర్తితో సాగు కాలం (సీజన్) మీద కనీస అవగాహన లేకుండా సాక్షి పత్రిక వండిన ఈ ‘పులిహోర’ కథనం.. వారి అజ్ఞానాన్ని, గతంలోని తప్పుడు చరిత్రను మరోసారి ప్రజల ముందు పచ్చిగా బయటపెట్టింది. వాస్తవాలను వక్రీకరించి రైతులను తప్పుదోవ పట్టించాలని చూసిన జగన్ రెడ్డికి, ఈ ఘటన ద్వారా తన పరువు తానే తీసుకోవడమే కాకుండా, కూటమి ప్రభుత్వం ముందు మరోసారి అభాసుపాలయ్యే పరిస్థితిని సాక్షి పత్రికే స్వయంగా కల్పించింది.

**ఎ నిర్మలాజ్యోతి,**
***(అనలిస్ట్, నాలెడ్జ్ సెంటర్)***

# ప్రజా సమస్యల పరిష్కారమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

**● నిమ్మాడలో ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన మంత్రి అచ్చెన్న**



టెక్కలి (చైతన్యరథం): ప్రజా సంక్షేమమే పరమావధిగా కూటమి ప్రభుత్వం పని చేస్తోందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. మంగళవారం నిమ్మాడలోని తన క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా దర్బార్' కార్యక్రమాన్ని నిర్వహించారు, నందిగాం, టెక్కలి మండలాల నుండి పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజల నుంచి వినతులను మంత్రి స్వయంగా స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ప్రజా దర్బార్‌కు వచ్చిన వినతుల్లో అత్యధికంగా భూమి సమస్యలకు సంబంధించిన ఫిర్యాదులు ఉన్నాయని తెలిపారు.గత ప్రభుత్వ పాలనలో జరిగిన తప్పిదాల వల్ల, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కారణంగా అనేకమంది పేదల భూములు ఇతరుల పేర్లకు మార్పిడి అయ్యాయి. బాధితులకు న్యాయం జరిగేలా రెవెన్యూ అధికారులతో మాట్లాడి ప్రతి ఫిర్యాదును క్షుణ్ణంగా పరిశీలించి న్యాయం జరిగేలా చేస్తామని తెలిపారు, మౌలిక సదుపాయాలకు పెద్దపీట గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో భాగంగా రహదారుల నిర్మాణం, గ్రామాల్లో సీసీ రోడ్లు లేని గ్రామం ఉండకూడదని అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. శాఖల సమన్వయం పంచాయతీరాజ్, రహదారులు, గ్రామీణ నీటి సరఫరా శాఖల అధికారులు అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని సూచించారు. వేసవి నేసథ్యంలో ఎక్కడా తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రజా సంక్షేమమే ప్రథమ ప్రాధాన్యత విద్య, వైద్యం మరియు ఆరోగ్య రంగాలకు ప్రభుత్వం అత్యున్నత ప్రాధాన్యత ఇస్తుందని, సామాన్య ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శక పాలన అందిస్తామని మంత్రి అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు. సమస్య ఏదైనా సరే, నేరుగా తన దృష్టికి తీసుకురావచ్చని ప్రజలకు భరోసా ఇచ్చారు.

# పొందూరులో టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం

**●క్యాన్సర్ రోగులకు పోషకాహార కిట్లు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కూన**



ఆముదాలవలస (చైతన్యరథం): శ్రీకాకుళం జిల్లా ఆముదాలవలస నియోజకవర్గంలోని పొందూరు పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో టిబి ముక్త భారత్ అభియాన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా క్యాన్సర్ రోగులకు న్యూట్రిషనల్ కిట్లను స్థానిక ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆముదాలవలస శాసనసభ్యులు, రాష్ట్ర పీఏసీ చైర్మన్ కూన రవికుమార్, డీఎంఎస్ఎల్ సంస్థ అందించిన ఆర్థిక సహకారంతో క్యాన్సర్ బాధితులకు పోషకాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... క్యాన్సర్ మరియు టిబి వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులకు సరైన పోషకాహారం ఎంతో అవసరమని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపట్టిన టిబి ముక్త భారత్ అభియాన్ ద్వారా ప్రజల్లో అవగాహన పెంపొందిస్తూ, రోగులకు అవసరమైన సహాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా హాస్పిటల్‌లో రోగులకు అందుతున్న సేవలు వైద్యులు హాజరును పరిశీలిస్తూ హాస్పిటల్ అభివృద్ధి కోసం సలహాలు సూచనలు సేకరిస్తూ హాస్పిటల్ సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అభివృద్ధి కావల్సిన నిధులు విడుదలకు కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆరోగ్య సిబ్బంది, ప్రజాప్రతినిధులు మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఆంధ్రప్రదేశ్ ప్రజలకు మరో గుడ్ న్యూస్!

ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని ఏపీ ప్రభుత్వం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర పథకం కింద ఈ–సైకిళ్లపై రూ.11,000 వరకు భారీ రాయితీ ప్రకటించింది. రూ.35,000 ధర గల అత్యాధునిక ఎలక్ట్రిక్ సైకిళ్లు కేవలం రూ.24,000కే అందుబాటులోకి వస్తాయి. కుప్పం నియోజకవర్గంలో ప్రారంభమైన ఈ పథకం ఇప్పుడు రాష్ట్రవ్యాప్తంగా విస్తరించింది. పర్యావరణ సంరక్షణ, పెట్రోల్ ఖర్చు తగ్గించడం, మహిళా సాధికారతతో పాటు యువతకు ఆర్థిక సహాయం అందించడమే లక్ష్యం. ఈ స్కీమ్‌తో ఒక్కసారి బ్యాటరీ ఛార్జ్ చేస్తే 40 కి.మీ వరకు ప్రయాణం సాధ్యం. గంటకు 30 కిలోమీటర్ల వేగంతో వెళ్లవచ్చు. బ్యాటరీ అయిపోతే సాధారణ సైకిల్‌లా తొక్కుకుంటూ వెళ్లొచ్చు. డిజిటల్ మీటర్‌లో స్పీడ్, బ్యాటరీ ఛార్జ్, దూరం అన్నీ సులభంగా తెలుస్తాయి. బ్యాటరీని తీసి ఇంట్లోనే 3 గంటల్లో ఛార్జ్ చేయవచ్చు. భవిష్యత్తులో సోలార్ ఛార్జింగ్ సదుపాయం కూడా ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం ప్రకటించింది.

# కేంద్ర మంత్రి రామ్మోహన్‌నాయుడు చొరవ...

**రూ.30 లక్షల సీఎస్ఆర్ నిధులతో స్కిల్ ల్యాబ్‌ల ఏర్పాటు**



శ్రీకాకుళం (చైతన్యరథం): విద్యార్థుల చదువుకు మరిన్ని నైపుణ్యాలు అందివ్వాలన్నదే తన లక్ష్యమని కేంద్ర పౌర విమానయాన మంత్రి రామ్మోహన్ నాయుడు అన్నారు. తాజాగా పియర్సన్ ఇండియా ఎడ్యుకేషన్ సర్వీసెస్ సంస్థ ప్రతినిధులు రామ్మోహన్ నాయుడుతో భేటి అయ్యారు. వారి కార్పొరేట్ సామజిక భాధ్యత (సీఎస్ఆర్) నిధులు జిల్లాలో వినియోగించాల్సిందిగా రామ్మోహన్ నాయుడు వారిని కోరారు. మంగళవారం ఈ నిధుల వినియోగానికి సంబంధించి శ్రీకాకుళం కలెక్టరేట్ కార్యాలయం నుంచి పరిపాలనా ఆమోదం వచ్చింది. ఈ ఉత్తర్వుల ప్రకారం పియర్సన్ ఇండియా ఎడ్యుకేషన్ సర్వీసెస్ సంస్థ నుంచి సీఎస్ఆర్ నిధులు రూ.30 లక్షలు మంజూరయ్యాయి. వీటిని శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్తో పాటు నిమ్మాడ జిల్లా పరిషత్ హైస్కూల్ స్కిల్ ల్యాబ్లను ఏర్పాటు చేయనున్నారు. వీటితో పాటు కాగ్నో స్పేస్ అనే సంస్థ ఈ రెండు ల్యాబ్ల నిర్వహణ చూస్తూ.. విద్యార్థులకు మరిన్ని నైపుణ్యాలు తోడయ్యేలా చేయాలని పేర్కొన్నారు. ప్రస్తుతానికి ఈ రెండు పాఠశాలల్లో పైలట్ ప్రాజెక్టుగా ఈ స్కిల్ ల్యాబ్లు సేవలందిచనున్నాయి. భవిష్యత్లో మరిన్ని పాఠశాలలకు ఈ కాన్సెప్ట్ను విస్తృతం చేసే ఆలోచన చేస్తున్నట్లు రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు. గతంలో శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ను పరిశీలించిన రామ్మోహన్ నాయుడు ఈ పాఠశాలను తాను దత్తత తీసుకుంటున్నట్లు ప్రకటించారు. ఈ నేపథ్యంలో అక్కడి అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నారు.

# ఆకివీడు పెదపేటలో రామాలయ పునర్నిర్మాణం

**● త్వరలోనే రామాలయాన్ని పునర్నిర్మిస్తామన్న ఏపీ శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు**



ఆకివీడు (చైతన్యరథం): పశ్చిమగోదావరి జిల్లా ఆకివీడు మండలంలోని పెదపేటలో త్వరలోనే రామాలయాన్ని పునర్నిర్మిస్తామని ఏపీ శాసనసభ ఉపసభాపతి రఘురామ కృష్ణరాజు తెలిపారు. ఇటీవల శ్రీరామనవమి సందర్భంగా ఆకివీడు పెదపేటలో ఘర్షణలు చోటుచేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే రఘురామకృష్ణరాజుపై దాడికి యత్నం జరిగింది. దీంతో ఈ వ్యవహారం తీవ్ర సంచలనంగా మారింది. ఆ తర్వాత పెదపేటలో పురాతన రామాలయ పునర్నిర్మాణం చేపట్టాలని పలు హిందూ సంఘాలు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే. అయితే తాజాగా రఘురామకృష్ణరాజు పెదపేటలోని పురాతన రామాలయ పునర్నిర్మాణాన్ని ప్రకటించారు. ఈ మేరకు సోషల్ మీడియాలో ఓ దేవాలయం డిజైన్ చిత్రాన్ని పోస్టు చేశారు. పెదపేటలోని పురాతన రామాలయ పునర్నిర్మాణాన్ని ప్రముఖ హిందూ సంస్థల ఆధ్వర్యంలో, ప్రముఖ స్థపతి డా. ఈమని శివనాగిరెడ్డి నేతృత్వంలో శిల్పకళ, వాస్తు, ఆగమ శాస్త్రం ప్రకారం చేపడతామని చెప్పారు. పూర్తిగా కృష్ణ శిలతో అద్భుతంగా కనీసం 8 శతాబ్దాల పాటు చెక్కు చెదరని విధంగా త్వరలో నిర్మాణం ప్రారంభించనున్నట్టుగా తెలిపారు.

గత కొద్ది రోజులుగా పెదపేటలోని పురాతన ఆలయంకు సంబంధించి వివాదం కొనసాగుతుంది. చాలా ఏళ్ల కిందట పెదపేట ప్రాంతంలో ఈ ఆలయాన్ని నిర్మించారు. హిందువులు ఈ ఆలయంలో నిరంతరాయంగా పూజలు నిర్వహిస్తూ వస్తున్నారు. గతంలో శ్రీరామనవమి వేళ వేడుకలు నిర్వహించినట్టుగా చెబుతున్నారు. అయితే అక్కడ పునర్నిర్మాణం చేపట్టాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు నిర్ణయించారు.

అయితే ఆ ప్రాంతంలో నివసించే కొందరు స్థానికులు అక్కడ రామాలయ పునర్నిర్మాణాన్ని వ్యతిరేకిస్తున్నారు. ఈ ఆలయంలో ప్రధాన దైవం వాస్తవానికి గొంతెనమ్మ అని వారు చెబుతున్నారు. అయితే రఘురామకృష్ణరాజు అక్కడ రామాలయం పునర్నిర్మాణం చేపట్టాలనే నిర్ణయంతో ఉన్నారు. తాజాగా రఘురామకృష్ణరాజు శ్రీరామ నవమి సందర్భంగా శుక్రవారం ఉదయం పెదపేటకు చేరుకున్నారు. అక్కడ స్థానికులు ఆయన కాన్వాయ్‌ను అడ్డుకుని నిరసన తెలిపారు. ఆలయంలో గొంతెనమ్మ, నందీశ్వరుణ్ని మాత్రమే పూజించాలని డిమాండ్ చేశారు.

పోలీసులు భద్రత మధ్య రఘురామకృష్ణ రాజు సీతారాముల విగ్రహాలకు పూలమాలలు వేసి, తిరిగి వెళ్తుండగా పరిస్థితి ఒక్కసారిగా ఉద్రిక్తంగా మారింది. కొందరు రఘురామకృష్ణరాజు కాన్వాయ్‌పై దాడికి యత్నించారు. రఘురామకృష్ణరాజు కాన్వాయ్ వెళ్లిన తర్వాత అక్కడ ఘర్షణ మరింతగా పెరిగింది. కూటమి నాయకులు, రామభక్తులపై కొందరు యువకులు మేకులు గుచ్చిన కర్రలు, రాళ్లతో దాడులకు తెగబడ్డారు. దీంతో పలువురు గాయపడ్డారు.

ఈ ఘటన వెనక భారీ కుట్ర ఉందని రఘురామకృష్ణరాజు ఆరోపించారు. ఈ దాడిలో స్థానికేతరుల ప్రమేయం ఉందని అన్నారు. దళిత ముసుగులో ఉన్న క్రైస్తవులు తాను రాముల వారిని దర్శనం చేసుకుంటున్న సమయంలో పెద్దగా కేకలు వేశారని, తాను అక్కడి నుంచి బయలుదేరిన వెంటనే ఆలయం వద్ద ఉన్న రామ భక్తులపై కత్తులతో దాడి చేసి చాలా మందిపై హత్యా ప్రయత్నం చేశారని ఆరోపణలు చేశారు. ఇటీవల గౌరవ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును అనుసరించి వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.



# స్వర్ణ ఆంధ్ర పీ-4 కార్యక్రమంలో పాల్గొన్న ప్రభుత్వ విప్ తోయక



పార్వతీపురం (చైతన్యరథం): మన్యం జిల్లా కురుపాం మండల కేంద్రంలోని మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో స్వర్ణ ఆంధ్ర పీ–4 ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన "జీరో పావర్టీ – పీ–4" కార్యక్రమం తొలి వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి కురుపాం ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ తోయక జగదీశ్వరి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదరిక నిర్మూలన లక్ష్యంగా ప్రభుత్వం చేపడుతున్న పీ–4 కార్యక్రమం ప్రజలకు ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ఆర్థిక అభివృద్ధి సాధించేందుకు ఇటువంటి కార్యక్రమాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకొని తమ జీవన స్థాయిని మెరుగుపరుచుకోవాలని సూచించారు. కార్యక్రమంలో 300 బంగారు కుటుంబాలు పాల్గొన్నాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి విజయనగరం జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ దొంకాడ రామకృష్ణ, ఏఎంసి చైర్ పర్సన్ కద్రక కళావతి, స్పెషల్ ఆఫీసర్ దిలీప్ చక్రవర్తి, రాష్ట్ర నాటక రంగ డైరెక్టర్ అంబటి రాంబాబు, ఏఎంసి వైస్ చైర్మన్ గార గౌరీశంకర్, గరుగుబిల్లి ఎంపీపీ ఉరిటి రామారావు, అరకు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి దత్తి లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# డైబ్యాక్ అనే ఫంగస్‌తో ఏపీలో ఎండిపోతున్న వేపచెట్లు

**●టీ దోమ అనే కీటకం ద్వారా తెగులు వ్యాప్తి... ఈ సమయంలో ఉండని వేప గింజ ఉత్పత్తి**



అమరావతి (చైతన్యరథం): ప్రతి ఏటా ఉగాదికి వేపచెట్ల పూతతో పచ్చిడి చేస్తుంటారు.. అలాంటిది ఈ ఏడాది వేపచెట్ల పరిస్థితి మారిపోయింది. ఆంధ్రప్రదేశ్‌లో వేప చెట్లు నిలువునా ఎండిపోతున్నాయి.. ఆకులు, కొమ్మలు ఎండిపోయి కిందపడిపోతున్నాయి. రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వేపచెట్లు ఎండిపోవడాన్ని చూసి జనాలు ఆందోళనలో ఉన్నారు. అయితే ఈ వేపచెట్లకు తెగులు సోకినట్లు చెబుతున్నారు.. డైబ్యాక్ అనే ఫంగస్ వల్ల వేపచెట్లు ఇలా ఎండిపోతున్నాయని వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయ ఉద్యాన శాస్త్రవేత్తలు తెలిపారు. అలాగే టీ దోమ అనే కీటకం కూడా కారణమని.. ఈ తెగులు సోకితే చెట్టు పైభాగం కొమ్మల వరకు ఇలాగే ఎండిపోతాయంటున్నారు. వేపచెట్లకు అసలు గింజ ఉత్పత్తి ఉండదంటున్నారు. ఈ కారణంగానే వేప చెట్లు ఎండిపోతున్నాయన్నారు. ఎక్కడైనా వేపచెట్లు ఇలా ఎండిపోతే.. చెట్టులో ఎండిన చోట నుంచి 15 సెంటీమీటర్ల కిందకు కొమ్మ ఆరోగ్యంగా ఉన్నచోట వరకు కత్తిరించాలని సూచిస్తున్నారు శాస్త్రవేత్తలు. అలా కత్తిరించిన కొమ్మల్ని తీసువెళ్లి తగలబెట్టాలని.. లేకపోతే ఆ డైబ్యాక్ మళ్లీ గాలి ద్వారా మిగిలిన చెట్లకు వేగంగా వ్యాపిస్తుందంటున్నారు. అలాగే వేపచెట్లకు ఒక గ్రాము కార్బెండజిమ్, రెండు మిల్లీలీటర్ల ప్రొఫెనోఫాస్‌ను లీటర్ నీళ్లలో కలిపి వేప చెట్టు చిగుళ్లు, కొమ్మలు తడిచేలా పిచికారీ చేయాలని సూచిస్తున్నారు ఉద్యాన శాస్త్రవేత్తలు. అలాగే చెట్టు మొదట్లో వేప పిండి, సేంద్రీయ ఎరువులు వేయడం మంచిదని సూచిస్తున్నారు. వేప చెట్టు కింద రాలిన ఆకులతో సాయంత్రం వేళ పొగ వేస్తే చెట్టు ఎండిపోవడానికి కారణమైన టీ దోమల్ని కూడా నియంత్రించవచ్చని సూచనలు చేస్తున్నారు. 1990లలో ఉత్తరాఖండ్ ప్రాంతంలో ఈ డైబ్యాక్ వ్యాధిని కనిపెట్టారు. ఆ తర్వాత దేశంలోని పలు ప్రాంతాల్లో కనిపించింది.. ఇప్పుడు ఏపీలో కూడా ఈ డైబ్యాక్ కనిపిస్తోంది. ఈ ఫంగస్ కారణంగా చెట్టుకు పోషకాలు ఆగిపోతాయి. టీ దోమ కొమ్మల్లో ఉండే రసాన్ని పీల్చడంతో.. ఆ ఫంగస్ చెట్టులోపలికి వెళ్లి ఎండిపోతుంది. ఒకవేళ ఈ ఫంగస్‌ను పట్టించుకోకుండా వదిలేస్తే వేప చెట్లను నాశనం చేస్తుంది.. వేప గింజల ఉత్పత్తి ఆగిపోతుందంటున్నారు. అందుకే ఉద్యాన శాస్త్రవేత్తలు నివారణ మార్గాలను సూచిస్తున్నారు.

# నందిగామలో ఏప్రిల్ 8 వరకు మాంసం విక్రయాలు బంద్



నందిగామ (చైతన్యరథం): ఎన్టీఆర్ జిల్లా నందిగామ మున్సిపాలిటీ పరిధిలో మాంసం విక్రయాలు నిలిపివేశారు. మున్సిపాలిటీ పరిధిలో ఉన్న చందాపురంలో డయేరియా ప్రబలుతోంది.. దీంతో అధికారులు మాంసం విక్రయాలపై నిషేధం విధించారు. ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నందిగామ మున్సిపాలిటీ పరిధిలో మాంసం విక్రయాలపై తాత్కాలిక నిషేధం విధించామన్నారు. మార్చి 31 నుంచి ఏప్రిల్ 8 వరకు నిషేధం అమల్లో ఉంటుందని మున్సిపల్ కమిషనర్ తెలిపారు. ఒకవేళ ఎవరైనా నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నందిగామ పురపాలక సంఘం పరిధిలోని అన్ని హోటల్స్, చికెన్ షాపులు, మటన్ షాపులు, చేపల అమ్మకాలపై నిషేధం విధించారు. అలాగే హోటల్స్, కర్రీ పాయింట్లలో నాన్‌వెజ్ వంటల విక్రయాలపై నిషేధం విధించారు.. వీటిని పూర్తిగా నిలిపివేయాలని అధికారులు ఆదేశించారు. నందిగామలోని చందాపురంలో డయేరియా ప్రబలింది.. అక్కడి జనాలు జ్వరాలు, విరేచనాలతో ఆసపత్రిలో చేరారు. కొందరికి వారి, వారి ఇళ్ల దగ్గర వైద్యం అందిస్తున్నారు.. అధికారులు పరిస్థితిని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. డయేరియా ప్రబలడంతో మున్సిపాలిటీ అధికారులు అప్రమత్తమై.. మాంసం విక్రయాలను నిషేధిస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు జనాలంతా కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని సూచిస్తున్నారు. చందాపురంలో డీఎంహెచ్‌ఓ సుహాసిని సందర్శించారు.. డయేరియాకు కారణాలపై ఆరా తీశారు. అక్కడ బాధితులకు అందిస్తున్న వైద్య సేవల్ని స్వయంగా పరిశీలించారు. మొత్తం 17మందికి నందిగామలోని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. ఓ వృద్ధురాలిని మెరుగైన వైద్యం కోసం విజయవాడ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. గ్రామంలో వైద్య సిబ్బంది ఇంటింటి సర్వేను నిర్వహించారు. గ్రామంలో సిద్ధార్థ మెడికల్ కాలేజీ వైద్య బృందం పర్యటించింది. మరికొద్ది రోజులు వైద్య, పంచాయతీ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచిస్తున్నారు అధికారులు. గ్రామంలో ప్రజలు వారి ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. అంతేకాదు నిల్వ ఉంచిన ఆహారం తీసుకోకుండా వేడి ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలన్నారు. డీహైడ్రేషన్ తగ్గేందుకు ఓఆర్ఎస్ తాగాలని సూచించారు. ప్రజలు క్లోరినేషన్ చేసిన నీటినే తాగాలని ప్రజలకు అవగాహన కల్పించారు అధికారులు. ప్రస్తుతానికి కొత్త కేసులు నమోదు కాలేదని చెబుతున్నారు.. అయినా సరే ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచిస్తున్నారు.

# కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో పేలుడు



చల్లపల్లి (చైతన్యరథం): కృష్ణా జిల్లా చల్లపల్లి పోలీస్ స్టేషన్‌లో పేలుడు కలకలం రేపింది. మంగళవారం ఉదయం ఒక్కసారిగా పేలుడు సంభవించడంతో నలుగురు సిబ్బందికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీస్ స్టేషన్‌లో ఉన్న బాణాసంచా పేలడంతో ఈ ప్రమాదం జరిగినట్లు తెలుస్తోంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన వారిలో ఎస్సై దుర్గావీరాంజనేయులు, హెడ్ కానిస్టేబుల్ తేజ, కోర్టు కానిస్టేబుల్ అబ్దుల్లా, డ్రైవర్ నాగరాజు ఉన్నారు.. తీవ్రంగా గాయపడిన నలుగుర్ని వెంటనే స్థానికంగా ఉన్న ఓ ఆస్పత్రికి తరలించారు.. డాక్టర్లు వీరికి చికిత్స అందిస్తున్నారు. ఈ పేలుడు దెబ్బకు పోలీస్ స్టేషన్‌లోని ఫర్నీచర్, బయట నిలిపి ఉంచిన వాహనాలు ధ్వంసం అయ్యాయి. పేలుడు ఘటనపై సమాచారం అందుకున్న చల్లపల్లి సీఐ కేవన్ రావు ఘటనాస్థలానికి చేరుకుని పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌లో ఈ పేలుడుకు గల కారణాలపై ఆరా తీస్తున్నారు. ప్రాథమికంగా అందుతున్న సమాచారం మేరకు.. చల్లపల్లి పోలీసులు దీపావళి సమయంలో టపాసుల్ని సీజ్ చేశారట.. వీటిని పరిశీలించి తరలించేందుకు సిద్ధమవుతున్న సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు తెలుస్తోంది. ఈ పేలుడు దెబ్బకు పోలీస్ స్టేషన్‌కు సమీపంలో ఉన్న స్థానికులు కూడా భయపడ్డారు. మరోవైపు చల్లపల్లి పోలీస్ స్టేషన్ పేలుడు ఘటనపై హోంమంత్రి వంగలపూడి అనిత స్పందించారు. జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడితో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. ఈ పేలుడు ఘటనలో గాయపడిన పోలీసులకు మెరుగైన వైద్యం అందించాలని హోంమంత్రి ఆదేశించారు.. ఈ ఘటనపై విచారణ జరుపుతున్నామని జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు తెలిపారు.

# పేద కుటుంబాలను దత్తత తీసుకోండి

**● పీ-4 వార్షికోత్సవంలో చింతలపూడి ఎమ్మెల్యే సొంగ రోషన్**



చింతలపూడి (చైతన్యరథం): సహాయం చేయడంలో తృప్తి ఉంటుందనీ, అది ఒక గొప్ప సుగుణం అని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్ పేర్కొన్నారు. పీ-4 వార్షికోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ... పేదరికాన్ని సమూలంగా నిర్మూలించాలనే లక్ష్యంతో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పీ-4 కార్యక్రమాన్ని తీసుకురావడం జరిగిందని, దీని పేద కుటుంబాలను ఆర్థికంగా ఆదుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. ధనిక, పేదల మధ్య అంతరాన్ని తగ్గించి పేదలను సైతం సంపన్నులుగా మార్చే లక్ష్యంగా పీ-4 కార్యక్రమం సాగుతోందన్నారు. అభివృద్ధి కుటమి ప్రభుత్వంతోనే సాధ్యమని, 18 మాసాల్లో ప్రజలకు సంతృప్తి చెందే స్థాయిలో అభివృద్ధి చేయగలిగామన్నారు. నియోజకవర్గంలో ఒక భారీ పరిశ్రమను నెలకొల్పి యువతకు ఉపాధి కల్పించాలని లక్ష్యంతో కృషి చేస్తున్నామని, అందుకు మీ తోడ్పాటు ఉంటే అది అనితర సాధ్యమే అవుతుందన్నారు. పీ-4 కార్యక్రమంలో పాలుపంచుకున్న పలువురు దాతలను ఎమ్మెల్యే సొంగా రోషన్‌కుమార్ దుశాల్వాతో సత్కరించి ప్రశంస పత్రాన్ని బహుకరించారు. ఈ సందర్భంగా నియోజవర్గంలోని నాలుగు మండలాలలో జరిగిన అభివృద్ధిని ఎమ్మెల్యే కృషిని నేతలు ప్రశంసించారు.

# ఏడిద జెడ్.పి హైస్కూల్‌లో ఎమ్మెల్యే వేగుళ్ళ ఆకస్మిక తనిఖీ



మండపేట (చైతన్యరథం): మండపేట మండలం, ఏడిద గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర అంచనాల కమిటీ ఛైర్మన్, ఎమ్మెల్యే వేగుళ్ళ జోగేశ్వరరావు మంగళవారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును క్షేత్రస్థాయిలో పరిశీలించారు. స్కూల్ టీచర్లు, సిబ్బందితో కలిసి వంటగది, టాయిలెట్స్, పాఠశాల పరిసరాల పరిశుభ్రతను తనిఖీ చేశారు. మధ్యాహ్న భోజన పథకానికి సంబంధించిన రికార్డుల నిర్వహణను నిశితంగా పరిశీలించారు. ఎమ్మెల్యే విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనాన్ని స్వయంగా రుచి చూశారు. రోజూ భోజనం బాగుంటుందా? కడుపునిండా మెనూ ప్రకారం అన్నం పెడుతున్నారా? అని విద్యార్థులను ఎమ్మెల్యే ప్రశ్నించారు. ప్రతిరోజూ భోజనం బాగానే ఉంటుందని విద్యార్థులు సమాధానం ఇచ్చారు. పాఠశాలల్లో విద్యార్థులకు రుచికరమైన, శుచికరమైన ఆహారం అందించడంలో ఎలాంటి అలసత్వం వహించవద్దని అధికారులకు ఎమ్మెల్యే వేగుళ్ళ ఆదేశాలు జారీ చేశారు. టాయిలెట్స్ నిర్వహణను మరింత మెరుగుపరచాలన్నారు. పాఠశాల ఆవరణతో పాటు మొత్తం ప్రాంగణం పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖ అధ్యక్షులు పర్వతిన వీర్రాజు, సర్పంచ్ బూరిగ ఆశీర్వాదం, మేకా జెజిబాబు, సొసైటి అధ్యక్షులు గొడవర్తి సత్యనారాయణ (ఎర్రబ్బు), చిట్టూరి ప్రసాద్, పదం ఆనంద్, కుర్సాని శ్యాంబాబు, పలివెల దానియేలు, పాడిశెట్టి శ్రీనివాస్, రామిశెట్టి రాజు, వాసంశెట్టి వెంకటరమణ, చల్లా మణికంఠ, గొడవర్తి వీర్రాజు, లంక రాణా, అందుకూరి పుల్లాజి, బలుసు శ్రీనివాసు, గుడాల రామనాదం, కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మండే ఎండలతో ఉక్కిరిబిక్కిరి

## అవుతున్న ప్రజలకు ఉపశమనం

అమరావతి (చైతన్యరథం): మండే ఎండలతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఉపశమనం కలగనుంది. ఉపరితల ఆవర్తనం, ద్రోణి ప్రభావంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పలు జిల్లాల్లో బుధవారం వర్షాలు కురుస్తాయని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. బుధవారం రోజున (మార్చి 31) పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ ఎండీ ప్రఖర్ జైన్ వెల్లడించారు. శ్రీకాకుళం, అల్లూరి సీతారామరాజు జిల్లా, పోలవరం, కర్నూలు, నంద్యాల జిల్లాలలో మోస్తారు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. అలాగే విజయనగరం, పార్వతీపురం మన్యం, విశాఖపట్నం, నెల్లూరు, అనంతపురం జిల్లాలలో తేలికపాటి వర్షాలు కురుస్తాయని వెల్లడించారు.

**కొన్ని జిల్లాలకు తీవ్ర వడగాల్పుల హెచ్చరిక**

మరోవైపు కొన్ని జిల్లాలలో వర్షాలు కురుస్తున్నప్పటికీ.. మరికొన్ని జిల్లాలలో తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది.రాష్ట్రవ్యాప్తంగా ఎనిమిది మండలాల్లో మంగళవారం తీవ్ర వడగాల్పులు వీచే అవకాశం ఉన్నట్లు వెల్లడించింది. పార్వతీపురం మన్యం జిల్లాలోని.. గరుగుబిల్లి, గుమ్మలక్ష్మీపురం, జియమ్మవలస, కొమరాడ, కురుపాం, సీతానగరం మండలాలతో పాటుగా .. పోలవరం జిల్లాలోని చింతూరు, కూనవరం మండలాల్లో తీవ్ర వడగాల్పులు వీస్తాయని తెలిపింది.

జోన్ - 3 (మచిలీపట్నం, విజయవాడ, గుంటూరు, బాపట్ల, నరసరావుపేట) చైతన్యరథం

# ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం

◆ వినుకొండ మండలంలో లేగదూడల ప్రదర్శన



వినుకొండ (చైతన్యరథం): మంగళవారం వినుకొండ మండలం, పెరుమాళ్లపల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ మరియు వినుకొండ మార్కెట్ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఉచిత పశు వైద్య శిబిరం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా రాష్ట్రీయ గోకుల్ మిషన్ సౌజన్యంతో లేగ దూడల ప్రదర్శనను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ప్రదర్శన రైతులకు మంచి జాతి పశువుల పెంపకంపై అవగాహన కల్పించింది. ఈ శిబిరాన్ని జీడీసీసీ బ్యాంక్ చైర్మన్ మక్కెన మల్లికార్జునరావు, వినుకొండ మార్కెట్ యార్డ్ చైర్మన్ మురళి, క్లస్టర్ ఇన్‌ఛార్జ్ ముత్తినేని ఏడుకొండలు ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ డాక్టర్ శ్రీరాములు, వినుకొండ మరియు నూజెండ్ల మండలాలకు చెందిన పశువైద్యులు డాక్టర్ అమీర్, డాక్టర్ శివాజీ, డాక్టర్ మనోజ్ పాల్గొని పశువులకు వైద్య సేవలు అందించారు.

# పెన్షన్ పంపిణీలో కార్యకర్తలందరూ చురుగ్గా పాల్గొనాలి... ఛీఫ్ విప్‌జీవీ పిలుపు



వినుకొండ (చైతన్యరథం): నేడు నిర్వహించనున్న పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి క్లస్టర్ ఇన్‌ఛార్జ్‌లు, మండల పార్టీ అధ్యక్షులు, కూటమి నాయకులు, యూనిట్ ఇన్‌ఛార్జ్‌లు గ్రామ పార్టీ అధ్యక్షులు సహా ప్రతి కార్యకర్త తప్పనిసరిగా పాల్గొనాలని ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు పిలుపునిచ్చారు. పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని పార్టీ ప్రతిష్టాత్మక సేవా కార్యక్రమంగా భావించి, ప్రతి కార్యకర్త తమ తమ పరిధిలో జరిగే పంపిణీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని లబ్ధిదారులకు సమయానికి పెన్షన్లు అందజేయాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, వికలాంగులు, విధవలు వంటి లబ్ధిదారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని, వారి ఇళ్ల వద్దకే వెళ్లి సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రభుత్వం పేదల పట్ల ఉన్న నిబద్ధతను ప్రజలకు స్పష్టంగా తెలియజేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు. ప్రతి కార్యకర్త ప్రజలతో సాన్నిహిత్యం పెంచుకుంటూ, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కార దిశగా కృషి చేయాలని సూచించారు. అలాగే, ప్రతి కార్యకర్త లబ్ధిదారులకు పెన్షన్ అందజేస్తున్న సందర్భంలో ఫోటోలు తీసి "మై టీడీపీ" యాప్‌లో తప్పనిసరిగా అప్లోడ్ చేయాలని ఆదేశించారు.

# పెసలు కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు



వేమూరు (చైతన్యరథం): వలివేరు గ్రామంలో ఏర్పాటు చేసిన పెసలు కొనుగోలు కేంద్రాన్ని వేమూరు ఎమ్మెల్యే, మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, GDCMS చైర్మన్ వడ్లమూడి హరిబాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతుల నుండి పెసలు కొనుగోలు జరుగుతున్న విధానాన్ని ప్రత్యక్షంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా నక్కా ఆనందబాబు మాట్లాడుతూ... రైతులు తమ పంటలను సరైన మద్దతు ధరకు విక్రయించుకునేలా ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు సమన్వయంతో పనిచేసి కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా, వేగవంతంగా నిర్వహించాలని ఆదేశించారు. రైతుల సంక్షేమం, అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని, వేమూరు నియోజకవర్గంలోని ప్రతి రైతు కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

**చుండూరు మండల విస్తృతస్థాయి సమావేశం**

వలివేరు గ్రామంలోని సీతారాముల కళ్యాణ మండపంలో నిర్వహించిన చుండూరు మండల తెలుగుదేశం పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. మండలానికి చెందిన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల ప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సమావేశంలో పార్టీ బలోపేతం, భవిష్యత్ కార్యాచరణ, గ్రామ స్థాయి సంస్థాగత బలోపేతం, బూత్ కమిటీల పటిష్టీకరణ, ప్రజా సమస్యలపై పోరాట కార్యాచరణ వంటి కీలక అంశాలపై సమగ్రంగా చర్చించారు.

# గన్నవరాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: యార్లగడ్డ

●హైదరాబాద్‌కు చెందిన సైంటిఫిక్ బృందంతో నియోజకవర్గ అభివృద్ధిపై చర్చలు

●ఆధునిక సాంకేతికతతో ప్రజా సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేలా ప్రణాళికలు



గన్నవరం (చైతన్యరథం): నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా సైంటిఫిక్ బృందంతో ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. నియోజకవర్గ సామాజిక, ఆర్థిక అభివృద్ధికి సంబంధించిన వివిధ ప్రణాళికలపై ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం నియోజకవర్గ శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావును హైదరాబాద్ నుండి వచ్చిన సైంటిఫిక్ బృందం విజయవాడలోని కార్యాలయంలో ఎమ్మెల్యే యార్లగడ్డ ను మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు వంటి మౌలిక వసతుల పరిస్థితిపై సమగ్రంగా చర్చించారు. గ్రామాలు, పట్టణ ప్రాంతాలలో ఎదురవుతున్న సమస్యలను వివరంగా పరిశీలించి, వాటికి శాశ్వత పరిష్కార మార్గాలపై సైంటిఫిక్ బృందం సూచనలు అందించింది. ఆధునిక సాంకేతికతను ఉపయోగించి మౌలిక వసతులను మెరుగుపరచడం ద్వారా ప్రజలకు మెరుగైన జీవన ప్రమాణాలు కల్పించాలనే దిశగా చర్చలు జరిగాయి. ప్రత్యేకంగా బ్రహ్మ లింగం చెరువు అభివృద్ధిపై విస్తృతంగా చర్చించారు. ఈ చెరువును పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయడం, ఎకో రిసార్ట్ ఏర్పాటు, నేచర్ టూరిజం ప్రోత్సాహం, సోలార్ ఎనర్జీ వినియోగం ద్వారా స్వయం సమృద్ధిగా మార్చే అంశాలపై బృందం ప్రణాళికలు వివరించింది. స్థానికంగా ఉపాధి అవకాశాలు పెరిగేలా, పర్యావరణానికి అనుకూలంగా అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. గన్నవరం నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దే దిశగా ప్రతి అవకాశాన్ని వినియోగించుకుంటామని, సైంటిఫిక్ బృందంతో ప్రణాళికలు రూపొందించి అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేస్తామని ఆయన స్పష్టం చేశారు.

# రాజధాని నిర్మాణానికి ఇక అడ్డుకట్టలేదు : మాజీ మంత్రి దేవినేని ఉమా

◆ఎన్ని అడ్డంకులు పెట్టిన పట్టాభి స్మారక భవనం నిర్మాణం



మచిలీపట్నం (చైతన్యరథం): పేర్ని నాని ఎన్ని అడ్డంకులు పెట్టినా పట్టాభి స్మారక భవనం నిర్మాణానికి పునాదులు పడుతున్నాయని మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. ఉమ్మడి కృష్ణాజిల్లా యువతను నైపుణ్యాభివృద్ధిలోకి తీసుకువెళ్లే లక్ష్యంతో యూనియన్ బ్యాంక్ సహకారంతో నిర్మించనున్న స్వాతంత్ర సమరయోధులు, ఆంధ్ర బ్యాంకు వ్యవస్థాపకులు అయిన స్వర్గీయ భోగరాజు పట్టాభి సీతారామయ్య స్మారక భవనం నిర్మాణానికి మచిలీపట్నం నగరపాలక సంస్థ స్పెషల్ ఆఫీసర్ అయిన జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆమోదం తెలిపారని చెప్పారు. ఈ మేరకు పట్టాభి స్మారక భవనానికి పునాదులు పడుతున్నాయని వెల్లడించారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు మంగళవారం మచిలీపట్నంలో పర్యటించిన సందర్భంగా పట్టాభి స్మారక భవన నిర్మాణ కమిటీ ప్రధాన కార్యదర్శి, బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి. ఫణి కుమార్ భవన నిర్మాణం కోసం పోరాటం చేసిన ఫైల్‌ను చూపించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు.

**ఎన్‌ఓసీ విషయంలో వైసీపీపై విమర్శలు**

జిల్లా కోర్టుకు వెళ్లే దారిలో వైసీపీ భవనానికి మచిలీపట్నం నగరపాలక సంస్థలో పేర్ని నాని తన పరివారం అయిన వైసీపీ మేయర్, కార్పొరేటర్లతో కలిసి ఎన్‌ఓసీ ఇచ్చారని, అయితే ప్రజలకు ఉపయోగపడే విధంగా స్వాతంత్ర సమరయోధుడు, ఆంధ్రాబ్యాంక్ వ్యవస్థాపకుడు అయిన భోగరాజు పట్టాభి సీతారామయ్య పేరిట స్మారక భవనం నిర్మించేందుకు ఎన్‌ఓసీ ఇవ్వకపోవడం దుర్మార్గమని విమర్శించారు. ప్రజలు దీనిపై ఆలోచించాలన్నారు. మంత్రి కొల్లు రవీంద్ర, ఎంపీ వల్లభనేని బాలసౌరి ఈ భవన నిర్మాణానికి కృషి చేశారని తెలిపారు.

**అమరావతి రాజధాని పై స్పష్టత**

అమరావతి రాజధాని నిర్మాణానికి జగన్మోహన్‌రెడ్డి చేసిన కుట్రలను ప్రజలు మర్చిపోలేరని, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో అమరావతి కోసం శాసనసభలో తీర్మానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. వైసీపీ నేతలు ఎన్ని ప్రయత్నాలు చేసినా అమరావతి రాజధానిని ఇక అడ్డుకోలేరని స్పష్టం చేశారు.

# చంద్రబాబు నాయకత్వంలో గిరిజనులకు అభివృద్ధి

● రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్



అమరావతి (చైతన్యరథం): రాష్ట్రంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గిరిజన సమాజానికి కొత్త ఆశలు, విశ్వాసం, అవకాశాలు కలిగాయని రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ కమిషన్ మాజీ సభ్యులు కొండారెడ్డి నరహరి వరప్రసాద్ పేర్కొన్నారు. గిరిజన సంక్షేమం, సమగ్ర అభివృద్ధి దిశగా ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు అభినందనీయమని ఆయన అన్నారు. ప్రస్తుతం ప్రవేశపెట్టిన 2026-27 ఆర్థిక సంవత్సర రాష్ట్ర వార్షిక బడ్జెట్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, యువనేత నారా లోకేష్ నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధికి ఉన్న దూరదృష్టి, సమర్థతకు ప్రతీకగా నిలిచిందని నరహరి వరప్రసాద్ అభిప్రాయపడ్డారు. గిరిజనుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ భారీగా నిధులు కేటాయించడం వారి అభివృద్ధిపై ఉన్న కట్టుబాటును స్పష్టంగా తెలియజేస్తోందన్నారు. ఈ బడ్జెట్‌లో గిరిజన సంక్షేమానికి రూ.9,190 కోట్లు కేటాయించడం చారిత్రాత్మక నిర్ణయమని పేర్కొన్నారు. అదనంగా, కేంద్ర ప్రాయోజిత పథకాల అమలుకు రూ.433.51 కోట్లు కేటాయించడం ద్వారా గిరిజన ప్రాంతాల్లో అభివృద్ధి వేగం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలను విస్తరించేందుకు కాఫీ తోటల పెంపకానికి రూ.16.88 కోట్లు కేటాయించడం ద్వారా స్థానిక యువతకు స్థిరమైన ఆదాయం లభించే అవకాశాలు మెరుగుపడతాయని చెప్పారు. విద్యారంగంలో గిరిజన విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని వసతి గృహాలు, పాఠశాలల్లో మౌలిక వసతుల అభివృద్ధికి రూ.100 కోట్లు కేటాయించడం ప్రశంసనీయమని తెలిపారు. రాష్ట్రంలోని 9 ఐటీడీఏల నిర్వహణకు రూ.28.63 కోట్లు కేటాయించడం ద్వారా గిరిజన ప్రాంతాల పరిపాలన మరింత బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.

# యువత పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి : మన్నవ మోహనకృష్ణ

గుంటూరు (చైతన్యరథం): కిట్స్ కళాశాలలో జరిగిన యువ 2కె 26 కార్యక్రమంలో ఐ.జి ఆకే రవికృష్ణతో కలిసి ఏపీ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహనకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోహన కృష్ణ మాట్లాడుతూ... నాణ్యమైన విద్యా ప్రమాణాలతో విద్యార్థులను తీర్చిదిద్దుతున్న యాజమాన్యాన్ని అభినందించారు. క్వాంటం వ్యాలీ, ఐటీ, సెమీకండక్టర్ రంగాల్లో రాష్ట్ర ప్రభుత్వం కల్పించబోయే లక్షలాది ఉద్యోగ అవకాశాలను విద్యార్థులు అందుకోవాలని పిలుపునిచ్చారు. గూగుల్ వంటి సంస్థలు ఏఐతో దూసుకుపోతున్న తరుణంలో, విద్యార్థులు కేవలం ఉద్యోగాలకే పరిమితం కాకుండా నూతన ఆవిష్కరణలతో పారిశ్రామికవేత్తలుగా ఎదగాలని సూచించారు. అలాగే ప్రతి ఏటా APTS ద్వారా నిర్వహించే సైబర్ సెక్యూరిటీ హ్యాకథాన్‌లో పాల్గొని ఉచిత శిక్షణ, ఇంటర్న్‌షిప్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు మన్నవ దిశానిర్దేశం చేశారు.

# పార్లపల్లిలో విపిఆర్ ఫౌండేషన్ 'అమృత ధార' వాటర్ ప్లాంట్

**●విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 200 వాటర్ ప్లాంట్ల ద్వారా ప్రజలకు సురక్షిత తాగునీరు**

**●పార్లపల్లిలో గ్రామంలో 20 నెలల్లో 1 కోటి 2 లక్షలతో అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి**



కోవూరు (చైతన్యరథం): రాజకీయాల్లోకి రాకముందు నుంచే తాము ప్రజా సేవకులమని పదవుల కోసం కాకుండా ప్రజలకు మరింత చేరువై సేవ చేయాలన్న ఉద్దేశంతోనే రాజకీయాల్లోకి వచ్చామని కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి వ్యాఖ్యానించారు. విడవలూరు మండలం పార్లపల్లి గ్రామంలో విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'అమృత ధార' ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ... ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి పవిత్ర సంకల్పంతో 2016లో ఉదయగిరిలో ప్రారంభమైన అమృత ధార ప్రస్థానం నేడు జిల్లా అంతటా విస్తరించిందని తెలిపారు. ప్రస్తుతం జిల్లా వ్యాప్తంగా సుమారు 200 వాటర్ ప్లాంట్ల ద్వారా ప్రజల దాహార్తిని తీరుస్తున్నామన్నారు. కోవూరు నియోజకవర్గంలో ఇది 26వ ప్లాంట్ అని, దీని నిర్వహణ బాధ్యతను కూడా విపిఆర్ ఫౌండేషనే చూసుకుంటుందని ఆమె హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పార్లపల్లి గ్రామంలో చేసిన అభివృద్ధి పనులను వివరిస్తూ జల్ జీవన్ మిషన్ ద్వారా 36 లక్షలతో ఓవర్ హెడ్ ట్యాంక్, 11 లక్షలతో డ్రెయిన్ల నిర్మాణం, 3 లక్షలతో సామాజిక మరుగుదొడ్ల నిర్మాణం చేసిన విషయాన్ని ఆమె తెలిపారు. ఎంపీ లాడ్స్, ఉపాధి హామీ మరియు పంచాయతీ నిధులతో కలిపి మొత్తం 9 సి.సి. రోడ్ల నిర్మాణం చేసామన్నారు. ఆరగాణి కాలువపై 10 లక్షలతో కల్వర్టు, CSR నిధులతో స్మశాన వాటికల్లో షెల్టర్ల నిర్మాణం గురించి చెబుతూ గడిచిన 20 నెలల పార్లపల్లి గ్రామంలో 1 కోటి 2 లక్షలతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలను ఆమె వివరించారు. దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న స్మశాన వాటిక భూమి సమస్య పరిష్కారానికి తన వంతుగా రూ. 2.50 లక్షల ఆర్థిక సాయం అందించినట్లు తెలిపారు.

ముగ్గురు అనారోగ్య బాధితులకు CMRF ద్వారా రూ.2 లక్ష 76 వేల ఆర్థిక సహాయం అందజేశామన్నారు. 1 కోటి 70లక్షల రూపాయలతో పార్లపల్లి నుండి చవటపాలెం వరకు కనెక్టింగ్ రోడ్డు మరియు కల్వర్టు నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేశామని, త్వరలోనే ఈ పనులను మంజూరు చేయించి ప్రారంభిస్తామని ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి ఈసందర్భంగా హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం కూటమి నాయకులు, కార్యకర్తలతో పాటు పెద్ద సంఖ్యలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఫ్రెష్ వేస్ట్ ప్రాసెస్ కేంద్రాలపై స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ ప్రత్యేక శ్రద్ధ

**●సత్వరం పనులు చేపట్టాలని ఏజన్సీలకు చైర్మన్ పట్టాభిరామ్ ఆదేశాలు**

అమరావతి (చైతన్యరథం): 'స్వర్ణాంధ్ర-స్వచ్ఛాంధ్ర' కార్యక్రమాలలో భాగంగా పర్యావరణ పరిరక్షణకు ఫ్రెష్ వేస్ట్ ప్రాసెస్ చేసే కార్యక్రమాలను స్వచ్ఛ ఆంధ్ర కార్పోరేషన్ వేగవంతం చేసింది. తడి చెత్త, పొడి చెత్త ప్రాసెస్ చేసే షెడ్ల నిర్మాణాలను త్వరితగతిన చేపట్టేందుకు ఆయా ఏజన్సీల ప్రతినిధులతో స్వచ్ఛఆంధ్ర కార్పోరేషన్ చైర్మన్ కొమ్మారెడ్డి పట్టాభిరామ్ మంగళవారం అమరావతిలోని కార్పోరేషన్ కార్యాలయంలో సమావేశమయ్యారు. గృహ, వాణిజ్య వ్యర్థాల నుంచి ప్లాస్టిక్, కాగితం, లోహాలు, గాజు వంటి వస్తువులను వేరు చేసి, శుద్ధి చేసి, ప్యాక్ చేసి, రీసైక్లింగ్ పరిశ్రమలకు విక్రయించే ఫ్రెష్ వేస్ట్ ప్రాసెస్ కేంద్రాల ఏర్పాటుకు కావలసిన భూమి సమకూర్చడం, స్టోరేజీ ట్యాంకులు, షెడ్ల నిర్మాణం తదితర అంశాలపై చర్చించారు. ఫ్రెష్ వేస్ట్ ప్రాసెస్ కేంద్రాలలో తయారయ్యే కంపోస్ట్‌ని వ్యవసాయశాఖ ద్వారా రైతులకు అందజేస్తారు. వేరుచేసిన ప్లాస్టిక్, ఇతర పొడి వ్యర్థాలను రీసైక్లింగ్ యూనిట్స్‌కు పంపుతారు. మొత్తం 107 నగరాలు, పట్టణాలలో 58 చోట్ల ఈ కేంద్రాల ఏర్పాటుకు కావలసిన భూమి అందుబాటులో ఉన్నట్లు చైర్మన్ పట్టాభిరామ్ తెలిపారు. మిగిలిన ప్రాంతాలలో కూడా మున్సిపల్ కమిషనర్లు, ఆయా జిల్లాల కలెక్టర్లతో మాట్లాడి త్వరితగతిన భూమి కేటాయించేలా చూస్తామని చెప్పారు. మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడి ఈ కేంద్రాలకు విద్యుత్, నీరు, రోడ్ల సౌకర్యం కల్పించే ఏర్పాటు చేస్తామన్నారు. ఏజన్సీల ప్రతినిధులు భూముల స్వాధీనం విషయమై ఆయా కమిషనర్లు, రీజినల్ డైరెక్టర్లను కలిసి, సమన్వయంతో పనులు మొదలుపెట్టాలని ఆదేశించారు. భూములు కేటాయించిన ప్రాంతాలలో



వెంటనే సాయిల్ టెస్ట్ చేయమని చెప్పారు. వేగంగా పనులు మొదలు పెట్టాలని చెప్పారు. ఈ యూనిట్లలో వినియోగించే మిషనరీలను మంచి పేరున్న కంపెనీల నుంచి కొనుగోలు చేయాలని సూచించారు. తొలుత కార్పోరేషన్ అధికారులు ఎంఆర్ఎఫ్ కేంద్రాలు, షెడ్ల నిర్మాణం ఎలా ఉండాలో పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో మొత్తం 10 ఏజన్సీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ప్రమాద బాధితులకు అండగా ఎమ్మెల్యే ముత్తుముల

**● బాధిత కుటుంబాలకు రూ.10 లక్షల భీమా చెక్కులు పంపిణీ**

గిద్దలూరు (చైతన్యరథం): ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలవడమే ధ్యేయంగా గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి మానవత్వాన్ని చాటుకున్నారు. ఇటీవల ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన ఇద్దరు టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ప్రమాద భీమా కింద మంజూరైన రూ.10 లక్షల విలువైన చెక్కులను ఆయన మంగళవారం పంపిణీ చేశారు. గిద్దలూరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో రోడ్డు ప్రమాదంలో మరణించిన కంభం పట్టణానికి చెందిన అప్పరబోయిన శ్రీనివాసులు మరణించగా వారి సతీమణి రంగలక్ష్మమ్మకు రూ.5 లక్షలు, అలాగే బేస్తవారిపేట పట్టణానికి చెందిన మట్టిమల్ల చిన్న రంగయ్య మరణించగా వారి సతీమణి ఎస్తేరమ్మకు రూ.5 లక్షల భీమా చెక్కులను ఎమ్మెల్యే స్వయంగా అందజేశారు. ఇద్దరి కార్యకర్తల కుటుంబాలకు మొత్తం పది లక్షల రూపాయలు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదంలో మరణించిన వారి కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. "కుటుంబ పెద్దను కోల్పోవడం ఎంతో బాధాకరం, అలాంటి క్లిష్ట సమయంలో తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు వెన్నంటి ఉంటుందన్నారు. టీడీపీ సభ్యత్వం తీసుకొని ప్రమాదవశాత్తు మరణించిన టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, యువ నాయకులు నారా లోకేష్ కల్పించిన ఈ భీమా సౌకర్యం ఆర్థికంగా కొంత వెసులుబాటునిస్తుందన్నారు. బాధిత



కుటుంబాలు ఏ అవసరం వచ్చినా నేరుగా తనను సంప్రదించాలని, బాధిత కుటుంబాలకు తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని" ఆయన వారికి భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో కంభం మండల పార్టీ అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసరావు, హాస్పిటల్ మాజీ చైర్మన్ శ్రీనివాసులు, ఇల్లా సోమయ్య, భూపాల్, రవి, బెస్తవారిపేట పట్టణ అధ్యక్షులు దూదేకుల సైదులు, మట్టా రమేష్ పాల్గొన్నారు.

# సర్వేపల్లి సమగ్ర అభివృద్ధే మా ఆకాంక్ష

**● వైసీపీ పాలనలో కాకాణి కక్ష కట్టి అడ్డుకున్న పనులన్నీ పూర్తి చేస్తాం**



సర్వేపల్లి (చైతన్యరథం): సర్వేపల్లి సమగ్ర అభివృద్ధే మా ఆకాంక్ష అని, వైసీపీ పాలనలో మంత్రిగా పనిచేసిన కాకాణి గోవర్ధన్‌రెడ్డి కక్ష కట్టి అడ్డుకున్న పనులన్నీ పూర్తి చేస్తామని నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వ్యాఖ్యానించారు. స్వచ్ఛ ఆంధ్ర – స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. స్వర్ణ ఆంధ్ర – స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా మంగళవారం పొదలకూరులో 37 స్వచ్ఛ రథాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రతి ఒక్కరూ పరిసరాల పరిశుభ్రత పాటించాలని, చెత్తను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా నిర్ణీత ప్రదేశంలోనే వేయాలన్నారు. కూటమి ప్రభుత్వం ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తోందని, తల్లికి వందనం పథకంతో గిరిజనుల్లో బడికి వెళ్లే బిడ్డల సంఖ్య పెరిగిందన్నారు. గత వైసీపీ పాలనలో ఒక్క బిడ్డకే అమ్మఒడి పరిమితం చేశారని, కూటమి ప్రభుత్వంలో తల్లికి వందనం ద్వారా ఎంత మంది బిడ్డలుంటే అందరికీ ప్రయోజనం కలుగుతోందన్నారు. నెల్లూరు జిల్లాలో గిరిజనులు చాలా మంది చాలా దుర్భరమైన పరిస్థితిలో ఉన్నారని, చల్లా యానాదుల పరిస్థితి మరీ దారుణంగా ఉందన్నారు. ఈ సమస్యను ఇటీవల జిల్లాకు వచ్చిన జాతీయ ఎస్టీ కమిషన్ దృష్టికి తీసుకెళ్లామని, ఏజెన్సీ ప్రాంతాల్లో అమలు చేస్తున్న కేంద్ర పథకాలను నెల్లూరు మైదాన ప్రాంతంలోని గిరిజనుల కోసం కూడా అమలు చేయాలని కోరడం జరిగిందని సోమిరెడ్డి తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో పొదలకూరు మండలంలోనూ అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని, పొదలకూరు మండలానికి చేసేందేమీ లేకపోగా 2014-19 మధ్య టీడీపీ ప్రభుత్వ హయాంలో చేపట్టిన అనేక పనులను వైసీపీ పాలనలో వైసీపీ నాయకుడు కాకాణి గోవర్ధన్‌రెడ్డి అర్థంతరంగా నిలిపేశాడని మండిపడ్డారు. కాకాణి అడ్డుకున్న పనులన్నింటిని పూర్తి చేస్తామని, త్వరలోనే అదానీ ఫౌండేషన్ ప్రతినిధులతో కలిసి మెగా వాటర్ ప్లాంటు, తోడేరు స్టేడియంను పరిశీలిస్తామన్నారు. అదానీ ఫౌండేషన్ సహకారంతో మెగా వాటర్ ప్లాంటును పునరుద్ధరించే ప్రయత్నంలో ఉన్నామని, సోమశిల దక్షిణ కాలువ పెండింగ్ పనులు పూర్తి చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు.

# కూటమి ప్రభుత్వం రైతు పక్షపాతి

**●ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించిన కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి**



నెల్లూరు రూరల్ (చైతన్యరథం): నియోజకవర్గ పరిధిలోని కలివెలపాలెం గ్రామంలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నందు ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని టీడీపీ యువ నాయకుడు కోటంరెడ్డి గిరిధర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. అన్నం పెట్టే రైతు బాగుండాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆకాంక్ష అని అన్నారు. రైతు ఎక్కడా నష్టపోకూడదు, ఇబ్బంది పడకూడదనే ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారని అన్నారు. క్షేత్రస్థాయిలో రైతులకు ఏ ఇబ్బంది కలగకూడదని రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాల మేరకు రైతులతో నేరుగా మాట్లాడాలనే ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించడం జరిగిందన్నారు. దేశంలో ఏ రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వని విధంగా, రైతులకు అత్యంత గౌరవం ఇచ్చిన ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని, రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజ మీద వారి పేరు ఉండేలా, ఎక్కడ పండించిందో తెలిసేలా ప్రత్యేకంగా క్యూఆర్ కోడ్‌ను ముద్రించి రైతుల శ్రమను భావితరాలకు తెలిసేలా చేసిన ఘనత కూటమి ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. చరిత్రలో ఎన్నడూ లేని విధంగా ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రం మొత్తం మీద 51 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కూటమి ప్రభుత్వం సేకరించిందని, ధాన్యం సేకరించడమే కాదు 24 గంటల్లో రైతు ఖాతాలకు ధాన్యం డబ్బులు జమ చేసి రైతులకు అండగా నిలిచిందన్నారు.

# సమాజ సేవ అభినందనీయం: ఎమ్మెల్యే నసీర్

గుంటూరు (చైతన్యరథం): ప్రతి ఒక్కరూ సమాజసేవలో తమ వంతు భాగస్వాములు కావాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం గుంటూరులో వివిధ కార్యక్రమాలలో ఎమ్మెల్యే నసీర్ పాల్గొన్నారు. తొలుత కోర్టు ప్రాంగణంలో జనసేన నాయకులు దార్ల మహేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీని ఎమ్మెల్యే ప్రారంభించారు. వేసవికాలంలో మజ్జిగ, మంచి నీరు పంపిణీ చేయడం మంచి విషయమని చెప్పారు. వివిధ ప్రాంతాల నుంచి నగరానికి వచ్చే ప్రజల కోసం చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. అనంతరం కాకాని రోడ్డులోని వాసవి కన్యకా పరమేశ్వరి కాంప్లెక్స్, సంగడిగుంటలోని రెడ్ల రామాలయం వద్ద శ్రీరామనవమి వేడుకల్లో భాగంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో ఎమ్మెల్యేల పాల్గొన్నారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ స్వయంగా అన్నదానం చేశారు.

జోన్-5
(నంద్యాల, కర్నూలు, హిందూపూరం, అనంతపురం, కడప)
చైతన్యరథం

## శ్రీశైలం మల్లన్న సేవలో ఎమ్మెల్యే పరిటాల సునీత

**●స్వామివారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆకాంక్ష**



రాప్తాడు (చైతన్యరథం): రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత శ్రీశైల మల్లికార్జున స్వామి సేవలో గడిపారు. మంగళవారం తన కుటుంబ సభ్యులతో కలిసి శ్రీశైల క్షేత్రాన్ని దర్శించుకున్నారు. ముందుగా ఎమ్మెల్యేకు ఆలయ మర్యాదలతో అధికారులు, అర్చకులు స్వాగతం పలికారు. మొదట ఆమె మల్లికార్జున స్వామి వారి హారతి, అభిషేక సేవ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆ తర్వాత స్వామివారిని స్పర్శ దర్శనం చేసుకున్నారు. అనంతరం శ్రీ భ్రమరాంబిక అమ్మవారికి కుంకుమార్చన, ఇతర పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అర్చకులు ఎమ్మెల్యే సునీతకు తీర్థప్రసాదాలు, ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శ్రీశైల మల్లికార్జున స్వామి వారిని దర్శించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. స్వామి వారి ఆశీస్సులు రాష్ట్ర ప్రజలపై ఉండాలని ఆమె ఆకాంక్షించారు. మల్లికార్జున స్వామి భ్రమరాంబికాదేవి అమ్మవారి ఆశీస్సులతో ముఖ్యమంత్రి చంద్రబాబు రాష్ట్రాన్ని మరింత అభివృద్ధి పథంలో నడుపుతారని అన్నారు. ఆలయంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలు కూడా చాలా బాగున్నాయని ఎమ్మెల్యే సునీత అన్నారు.

## విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి : ఎమ్మెల్యే అమిలినేని

**● ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే**

**● భోజనం సరిగా లేదు, మెనూ పాటించలేదు అంటూ నిర్వాహకులపై ఆగ్రహం**



కళ్యాణదుర్గం (చైతన్యరథం): పాఠశాలలో చదివే విద్యార్థులకు మంచి చదువుతో పాటు నాణ్యమైన భోజనం అందించాలనే లక్ష్యంతో విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ సన్నబియ్యంతో, మంచి మెనూతో భోజనం అందించాలని చెప్పిన కొన్ని చోట్ల నిర్వాహకులు, ఉపాధ్యాయులు సరిగా పట్టించుకోకుండా విద్యార్థుల ఆకలితో ఆడుకుంటున్నారని ఎక్కడైనా సరే విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించకుండా, మెనూ పాటించకపోయినా కఠిన చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు పేర్కొన్నారు. మంగళవారం కంబదూరు మండలం రాళ్లనంతపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు ఆకస్మిక తనిఖీ చేపట్టారు. తరగతి గదులను, కుంగిపోయిన ఫ్లోర్ లను పరిశీలించి విద్యార్థుల మధ్య కూర్చుని వారి సమస్యలను, భోజనం గురించి, చదువు, పుస్తకాలు, యూనిఫామ్ గురించి అడిగి తెలుసుకోగా విద్యార్థులు మార్నింగ్ స్కూల్ కావున తమకు మధ్యాహ్న 12.30 తరువాత భోజనం పెడుతున్నారని దాని వల్ల మాకు ఇబ్బందిగా ఉందని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం ప్రతి గదిని, వంటకు వాడే బియ్యం, సరుకులు, కోడిగుడ్లు, వంట గది అందులో నేడు చేసిన వంటను తనిఖీ చేశారు. నేటి మెనూ పులిహోర, టమోటా చెట్నీ, ఎగ్ ఫ్రై ఇవ్వాల్సి ఉండగా పులిహోర సరిగా లేదని వంట నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులతో కలసి ఎమ్మెల్యే స్వయంగా ప్లేట్ కడుక్కుని, విదద్యార్థుల మధ్య కూర్చుని భోజనం తిన్నారు. అందులో కూడా నాణ్యత తక్కువగా ఉందని ఇక నుంచైనా మంచిగా చేయాలని, అలాగే ఎగ్ ఫ్రై చేయాల్సి ఉండగా ఉడకపెట్టిన గుడ్డు పెట్టడంతో మెనూ ఎందుకు పాటించలేదని అడగ్గా సమాధానం చెప్పలేదు. అనంతరం గతంలో పాఠశాలను తనిఖీ చేసినప్పుడు విద్యార్థులు తమకు యోగా చేసుకునేందుకు అవసరమైన మ్యాట్లు అందించాలని కోరగా నేడు విద్యార్థులకు 80 యోగా మ్యాట్లు 26 వేల రూపాయల స్వంత నిధులతో అందజేశారు.

## పేదవారిని బంగారు కుటుంబాలుగా మార్చుదాం

### మీ సహకారంలో 50 శాతం నేను పంచుకుంటా

**● గుంతకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వెల్లడి**



గుంతకల్ (చైతన్యరథం): నియోజకవర్గంలో పేదరిక నిర్మూలన దిశగా కీలక అడుగులు వేస్తున్నామని, పేదవారిని బంగారు కుటుంబాలుగా మార్చుకునేందుకు మీ సహకారంలో 50 శాతం నేను పంచుకుంటానని గుంతకల్ శాసనసభ్యులు గుమ్మనూరు జయరాం ప్రజలకు పిలుపునిచ్చారు. మంగళవారం గుంతకల్‌లోని శంకరానంద డిగ్రీ కాలేజీలో కూటమి ప్రభుత్వం చేపట్టిన "పీ-ఫోర్" కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సమావేశంలో గుంతకల్ మండల టీడీపీ ఇన్‌ఛార్జ్ గుమ్మనూరు నారాయణస్వామితో కలిసి ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయరాం మాట్లాడుతూ... నియోజకవర్గంలో ఒకపూట భోజనం కూడా కష్టంగా ఉన్న 7,591 పేద కుటుంబాలు ఉన్నాయని, వీరిలో ఇప్పటికే 2,368 కుటుంబాలను 470 మంది మార్గదర్శకులు దత్తత తీసుకుని సహాయం అందిస్తున్నారని, వారికి అభినందనలు తెలిపారు. మిగిలిన 5,223 కుటుంబాలను కూడా దత్తత తీసుకోవడానికి స్వచ్ఛందంగా ముందుకు రావాలని ప్రజలకు పిలుపునిచ్చారు. 2047 నాటికి పేదరిక నిర్మూలన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతుందని తెలిపారు. పీ-4 కార్యక్రమం ద్వారా ప్రతి వ్యక్తికి కనీస జీవన ప్రమాణాలు కల్పించడం, ఆకలి, నిరుద్యోగం, నిరాశ్రయత్వం వంటి సమస్యలను పూర్తిగా తొలగించడం లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ప్రభుత్వం, ప్రైవేట్ మరియు ప్రజల భాగస్వామ్యంతో పేదరిక నిర్మూలన సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మార్గదర్శకులుగా ముందుకు వచ్చే వారికి తమ సహకారం అందించడంలో భాగంగా, వారు చేసే సహాయంలో 50% నేను కూడా పంచుకుంటాను అని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎమ్మెల్యే దగ్గుపాటి

అనంతపురం అర్బన్ (చైతన్యరథం): అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం తెల్లవారుజామున 5 గంటలకే ఆకస్మిక తనిఖీలు చేపట్టారు నియోజకవర్గ టీడీపీ ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్. సుమారు రెండు గంటలపాటు ఆసుపత్రి మొత్తం కలియతిరిగిన ఎమ్మెల్యే... ఆసుపత్రిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఎమర్జెన్సీ వార్డుకి వెళ్లిన ఎమ్మెల్యే... ప్రతి రోగితో ప్రత్యేకంగా మాట్లాడి వారి వివరాలు సేకరించారు. ఆసుపత్రిలో అందుతున్న చికిత్సలు, మందులు, సెక్యూరిటీ, పరిశుభ్రత వంటి వాటి గురించి ఆరా తీశారు. ఆసుపత్రిలో అందుతున్న సేవలపై రోగులు సంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు చాలా బాగున్నాయని, గత కొన్ని రోజులుగా వార్తాపత్రికల్లో ఆసుపత్రిపై వార్తలు వస్తున్నాయని, వాస్తవాలు తెలుసుకునేందుకే ఆకస్మిక తనిఖీలు చేపట్టడం జరిగిందన్నారు. 560 పడకల ఆసుపత్రిలో 1200 మందికి సేవలు అందిస్తున్నారని, ప్రతిరోజు 2500 మందికి ఓపి సేవలు అందుతున్నాయని, ఇంత ఒత్తిడి ఉన్నా.. వైద్యులు బాగా పనిచేస్తున్నారని కితాబు ఇచ్చారు. ఆస్పత్రిలో పరిశుభ్రత, శానిటేషన్‌పై కూడా ఎమ్మెల్యే సంతృప్తి వ్యక్తం చేశారు. త్వరలోనే ఆసుపత్రిలో



ఏసీల కొనుగోలుకు టెండర్లు పిలుస్తామని, పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని మంత్రి సత్య కుమార్‌ను కోరుతామని ఎమ్మెల్యే దగ్గుపాటి వెంటేశ్వర ప్రసాద్ తెలిపారు.

## తుంగభద్ర డ్యామ్ గేట్ల బిగింపు పనులు పరిశీలించిన మంత్రి

హోసపేటె (చైతన్యరథం): కర్ణాటకలోని తుంగభద్ర డ్యామ్ గేట్ల బిగింపు పనులను ఏపీ మంత్రి పయ్యావుల కేశవ్ పరిశీలించారు. డ్యామ్ సైట్ నుంచి సీఎం చంద్రబాబుకు ఫోన్ చేసి.. కొత్త గేట్లు అమరుస్తున్న పనులను వివరించారు. గేట్ల బిగింపు ప్రక్రియ పూర్తయ్యేందుకు ఇంకా ఎన్ని రోజుల సమయం పడుతుందని సీఎం ఆరా తీశారు. ఏప్రిల్ నెలాఖరుకు పనులు పూర్తికానున్నట్లు పయ్యావుల చెప్పారు. ఏపీ ప్రభుత్వం చొరవతో కర్ణాటక కూడా త్వరితగతిన పనులు చేపట్టిందని వివరించారు. గేట్ల బిగింపు ప్రక్రియ పనులు పూర్తయితే కర్నూలు, అనంతపురం జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుందని సీఎం అన్నారు. సీమ జిల్లాలకు మేలు కలిగేలా నిధులు కేటాయింపుపై ముఖ్యమంత్రికి పయ్యావుల ధన్యవాదాలు తెలిపారు.



## రూ.5 లక్షల ప్రమాద బీమా పత్రాలను అందజేసిన మంత్రి సవిత



పెనుకొండ (చైతన్యరథం): నియోజకవర్గంలోని పరిగి మండలం హొన్నంపల్లి గ్రామానికి చెందిన కేశవరెడ్డి రోడ్డు ప్రమాదంలో మరణించిన నేపథ్యంలో, వారి కుటుంబానికి రూ. 5 లక్షల ప్రమాద బీమా సాయం అందజేశారు. ఈ బీమా సదుపాయం తెలుగుదేశం పార్టీ సభ్యత్వం ద్వారా మంజూరైంది. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సంక్షేమ, చేనేత జౌళి శాఖల మంత్రి సవిత బాధిత కుటుంబాన్ని పరామర్శించి, ప్రమాద బీమా పత్రాలను అందజేశారు. కుటుంబ పెద్దను కోల్పోవడం ఎంతో విషాదకరమని, అలాంటి క్లిష్ట సమయంలో పార్టీ కార్యకర్తలకు అండగా నిలబడటం తమ బాధ్యత అని తెలిపారు. తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు, యువ నాయకుడు నారా లోకేష్ ప్రవేశపెట్టిన ఈ బీమా పథకం కార్యకర్తల కుటుంబాలకు ఆర్థికంగా కొంత ఊరటనిస్తుందని మంత్రి పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా బాధిత కుటుంబాలకు ఏ అవసరం వచ్చినా తాను అందుబాటులో ఉంటానని భరోసా ఇచ్చారు.

## విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యను అందించాలి

**● కపడ ముత్తురాస్‌పల్లి జెడ్పీహెచ్‌ఎస్ హైస్కూల్‌లో ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎమ్మెల్యే ఆర్. మాధవి**

కడప (చైతన్యరథం): నగరంలోని ముత్తురాస్ పల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే రెడ్డప్పగారి మాధవి ఆకస్మిక తనిఖీలు చేపట్టారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనతో పాటు పౌష్టికాహారం అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమన్నారు. మంగళవారం కడప నగరంలోని ముత్తురాస్ పల్లి జడ్పీహెచ్ఎస్ హైస్కూల్‌ను ఆమె ఆకస్మికంగా సందర్శించిన ఆమె... ఈ సందర్భంగా పాఠశాలలో అమలువుతున్న 'డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకాన్ని' ఆమె స్వయంగా పరిశీలించారు. వంట గదిని, భోజన నాణ్యతను తనిఖీ చేసిన ఎమ్మెల్యే... విద్యార్థులతో మాట్లాడి. భోజనం ఎలా ఉంది? మెనూ ప్రకారం పెడుతున్నారా? అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం పాఠశాల ఆవరణను పరిశీలించిన ఆమె, విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్నారు. ముఖ్యంగా మరుగుదొడ్ల నిర్వహణ సరిగా లేకపోవడం, పరిశుభ్రత లోపించడంపై ఆమె తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. విద్యార్థుల ఆరోగ్యం దృష్ట్యా మరుగుదొడ్లను ఎప్పటికప్పుడు శుభ్రం చేయించాలని, తాగునీటి వసతిపై కూడా ప్రత్యేక శ్రద్ధ వహించాలని అక్కడి అధికారులను మరియు సిబ్బందిని ఆదేశించారు. పరిశుభ్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని, విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ఆమె స్పష్టం చేశారు. ప్రభుత్వం పేద విద్యార్థుల కోసం ప్రవేశపెట్టిన పథకాలు సక్రమంగా లబ్ధిదారులకు అందేలా చూడాల్సిన బాధ్యత అధికారులపై ఉందని, క్రమశిక్షణతో కూడిన విద్యను అందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని ఆమె సూచించారు.



ప్రవాసాంధ్ర
చైతన్యరథం



# అలరించిన 'షాడో' అక్షర ప్రయాణం

**'టాంటెక్స్' వేదికగా మధుబాబు మధురస్మృతులు**

**50 ఏళ్ల అనుభవాలను పంచుకున్న ప్రముఖ రచయిత**

**వైభవంగా 224వ 'నెలనెలా తెలుగు వెన్నెల'**

**డల్లాస్:** ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) సాహిత్య వేదిక ఆధ్వర్యంలో 'నెల నెలా తెలుగు వెన్నెల' 224వ సాహిత్య సదస్సు డల్లాస్-టెక్సాస్ వేదికగా అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ నవలా రచయిత, 'షాడో' సృష్టికర్త మధుబాబు ప్రసంగం సాహిత్యప్రియులను విశేషంగా అలరించింది.

**సాహితీ దిగ్గజాలతో అనుబంధం**

కార్యక్రమాన్ని సాహితీ వేదిక సమన్వయకర్త, పాలకమండలి అధిపతి దయాకర్ మాడ స్వాగత వచనాలతో ప్రారంభించారు. తొలుత 'రామ నన్ను బ్రోవరా' అనే ప్రార్థనా గీతాన్ని సమన్విత మాడ ఆలపించగా దివంగత కవి వడ్డేపల్లి కృష్ణ రాసిన 'నెల నెలా తెలుగు వెన్నెల' గీత విశిష్టతను దయాకర్ మాడ వివరించారు. గత మూడేళ్లుగా ఈ కార్యక్రమ నిర్వహణ తనకు ఎంతో తృప్తినివ్వడమే కాకుండా ఎందరో సాహితీ దిగ్గజాలతో సాన్నిహిత్యాన్ని పెంచిందని ఆయన పేర్కొన్నారు.

ముఖ్య అతిథి షాడో మధుబాబు (వల్లూరు మధుసూదనరావు) తన 50 ఏళ్ల రచనా ప్రస్థానాన్ని, విద్యార్థి దశ విశేషాలను జూమ్ వేదికగా పంచుకున్నారు.

**ప్రేరణ:** విశ్వనాథ సత్యనారాయణ, అడవి బాపిరాజు, నోరి నరసింహశాస్త్రి చారిత్రక నవలలు, శరత్ సాహిత్యం, మద్రాసులోని అమెరికన్ లైబ్రరీలో చదివిన ఆంగ్ల సాహిత్యం, కాశీ మజిలీ కథలు తనను రచయితగా తీర్చిదిద్దాయని మధుబాబు తెలిపారు.



ప్రయాణం: గత 60 ఏళ్లుగా నిరంతరం రాస్తూనే ఉన్నానని, డిటెక్టివ్ నవలా యుగం అంతరించాక జానపద నవలా రచన కొనసాగిస్తున్నానని చెప్పారు. తుదిశ్వాస వరకు రాస్తూనే ఉంటానని... అధ్యయనం, అభ్యాసం, ఊహాశీలత ఉన్నప్పుడే రచయితలు పాఠకులను రంజింపజేయగలరని మధుబాబు నొక్కి చెప్పారు.

## మురిపించిన సాహితీ చమత్కారాలు

కార్యక్రమంలో భాగంగా డాక్టర్ బీరం సుందరరావు 'సాహిత్యంలో చమత్కారాలు' అంశంపై ప్రసంగించారు. ప్రముఖ కవి త్యాగరాజు నాటక శైలిలో పద్యాలను పాడి వినిపించగా, మధుబాబు పాండిత్యాన్ని కొనియాడుతూ అక్కిరాజు సుందర రామకృష్ణ పద్య గానం చేశారు. టాంటెక్స్ అధ్యక్షురాలు మాధవి లోకిరెడ్డి జూమ్ ద్వారా ప్రసంగిస్తూ మధుబాబు రచనా పటిమను ప్రశంసించారు.

ఈ కార్యక్రమాన్ని డాక్టర్ తోటకూర ప్రసాద్, ప్రొఫెసర్ డాక్టర్ పూదూరు జగదీశ్వరన్, డాక్టర్ నరసింహారెడ్డి ఊరిమిండి, జొన్నలగడ్డ సుబ్రహ్మణ్యం, లెనిన్ వేముల, సతీష్ బండారు, కిరణ్ నిడిగంటి, పవన్ నర్రా, లెనిన్ బందా, ఎస్కేఎస్ రాజు, రామ్ డొక్కా, డాక్టర్ బల్లూరి ఉమాదేవి, చంద్రహాస్ మద్దుకూరి, అనంత్ మల్లవరపు, చిన్న సత్యం వీర్నపు, చంద్ర కాటుబోయిన, హరి సింగం, నవీన్ గొడవర్తి, నిడిగంటి గోవర్ధనరావు తదితర ప్రముఖులు వీక్షించారు.

ఈ కార్యక్రమాన్ని ఉత్తర టెక్సాస్ తెలుగు సంఘం (టాంటెక్స్) ప్రస్తుత అధ్యక్షురాలు మాధవి లోకిరెడ్డి, సమన్వయకర్త దయాకర్ మాడా, సంస్థ పాలకమండలి, అధికార కార్యవర్గ బృందం సభ్యులు విజయవంతంగా నిర్వహించారు.



---

**చిన్నారుల కోసం 'టామా'**

# తెలుగు బాల పోటీలు

**అల్ఫారెట్టా:** తెలుగు భాషా సంస్కృతులను తర్వాతి తరాలకు అందించే లక్ష్యంతో తెలుగు అసోసియేషన్ ఆఫ్ మెట్రో అట్లాంటా చిన్నారుల కోసం ప్రత్యేకంగా 'తెలుగు బాల పోటీలు' నిర్వహిస్తోంది. ఈ వేడుక 2026 ఏప్రిల్ 11 (శనివారం) మధ్యాహ్నం ఒంటి గంట నుంచి అల్ఫారెట్టాలోని డెన్మార్క్ హైస్కూలు వేదికగా జరగనుంది.

వయసు విభాగాలు:

ఈ పోటీలను మూడు విభాగాల్లో నిర్వహిస్తున్నారు.

బుడతలు: 5 నుంచి 8 ఏళ్ల లోపు.

సిసింద్రీలు: 9 నుంచి 12 ఏళ్ల లోపు.

చిరుతలు: 13 నుంచి 16 ఏళ్ల లోపు.

**పోటీల వివరాలు:**

అక్షరాల అల్లరి: తెలుగు పదాలు చదవడం, రాయడం, ఇంగ్లీష్-తెలుగు అనువాదం.

పద్య ప్రపంచం: పద్యాల పఠనం, వాటి తాత్పర్యం వివరించడం.

మాటల సందడి: సామాజిక మాధ్యమాలు, కుటుంబ విలువలు (లేదా) రామాయణ, మహాభారత పాత్రలపై 2-3 నిమిషాల ప్రసంగం.

**రిజిస్ట్రేషన్:** ఆసక్తి గల వారు పోస్టర్‌పై ఉన్న గూగుల్ ఫామ్ లింక్ లేదా క్యూఆర్ కోడ్ ద్వారా పేర్లు నమోదు చేసుకోవచ్చు.

**నిర్వాహకులు:**

ఈ కార్యక్రమాన్ని ప్రెసిడెంట్ సునీత పొట్నూరు (404-988-9429), చైర్మన్ మధుకర్ యార్లగడ్డ (+1 913-609-3563) పర్యవేక్షిస్తున్నారు. మరిన్ని వివరాలకు నరేన్ నల్లూరి (972-971-9753), శేఖర్ కొల్లు (570-299-9163)లను సంప్రదించవచ్చు.




---

# చికాగోలో జీసీఐసీ వాలీబాల్ టోర్నీ

## క్రీడా స్ఫూర్తి చాటిన ఇండో-అమెరికన్ యువత





**వుడ్రిడ్జ్, ఇల్లినాయిస్:** గ్రేటర్ చికాగో ఇండియన్ కమ్యూనిటీ (GCIC) ఆధ్వర్యంలో నిర్వహించిన 2026 ఇండోర్ వాలీబాల్ టోర్నమెంట్ ఉత్సాహభరిత వాతావరణంలో ముగిసింది. వుడ్రిడ్జ్‌లోని ఏఆర్సీ సెంటర్ వేదికగా జరిగిన పోటీల్లో చికాగో, పరిసర ప్రాంతాలకు చెందిన వందలాది మంది క్రీడాకారులు, క్రీడాభిమానులు పాల్గొన్నారు.

క్రీడాకారుల నైపుణ్యం ఆధారంగా ఈ టోర్నమెంటును ఇంటర్మీడియట్, బిగినర్స్ అనే రెండు విభాగాలుగా నిర్వహించారు. ఉదయం ప్రారంభమైన మొదటి సర్వీస్ నుంచి ఫైనల్ పాయింట్ వరకు హోరాహోరీ ర్యాలీలతో, ప్రేక్షకుల కేరింతలతో మైదానం దద్దరిల్లింది.

ఈ సందర్భంగా జీసీఐసీ ప్రెసిడెంట్ శశాంక్ సదునేని మాట్లాడుతూ.. "స్థానిక క్రీడాకారుల ప్రతిభను చాటేందుకు, వారిలోని క్రీడా స్ఫూర్తి పెంపొందించేందుకు ఈ వేదికను ఏర్పాటు చేశాం. ఈరోజు ఇక్కడ కనిపించిన శక్తి, క్రీడాకారుల క్రమశిక్షణ నిజంగా స్ఫూర్తిదాయకం" అని పేర్కొన్నారు.

**విజేతలు వీరే...**

ఇంటర్మీడియట్ కేటగిరీ:

ఛాంపియన్స్: ఎక్స్-మెన్

రన్నరప్: బూమింగ్టన్

మూడవ స్థానం: పంజాబ్ వారియర్స్

బిగినర్స్ కేటగిరీ:

ఛాంపియన్స్: అపోలో

రన్నరప్: చికాగో బుల్స్

మూడవ స్థానం: బూమింగ్టన్-2

కార్యక్రమం ముగింపులో విజేతలకు శశాంక్ సదునేని ట్రోఫీలను అందజేశారు. టోర్నమెంటు విజయవంతానికి సహకరించిన స్పాన్సర్లు, వాలంటీర్లకు ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ 2027లో ఈ టోర్నమెంటును మరింత భారీ స్థాయిలో నిర్వహిస్తామని ప్రకటించారు.





---

**ప్రవాస భారతీయుల కోసం**

**ప్రతి నెలా చివరి శనివారం**

# లీగల్ సెమినార్

**యుఎస్ఏ:** అమెరికాలో నివసిస్తున్న తెలుగు కమ్యూనిటీకి చట్టపరమైన అంశాలపై అవగాహన కల్పించేందుకు మన అమెరికా తెలుగు సంఘం (MATA) నడుంబిగించింది. ప్రతినెలా చివరి శనివారం ప్రత్యేక 'మంత్లీ లీగల్ సెమినార్' నిర్వహిస్తామని సంస్థ ప్రకటించింది.

**సమయం:** ప్రతి నెలా చివరి శనివారం మధ్యాహ్నం 12 నుంచి ఒంటి గంట వరకు (EST) సెమినార్ జరుగుతుంది.

**చర్చాంశాలు:** ప్రధానంగా ఇమ్మిగ్రేషన్ సమస్యలు, H-1B వీసా సవాళ్లు, గ్రీన్‌కార్డ్ బ్యాక్‌లాగ్, సిటిజన్‌షిప్, ఫ్యామిలీ లా, రియల్ ఎస్టేట్ చట్టాలపై నిపుణులు అవగాహన కల్పిస్తారు.

**నిపుణుల ప్యానెల్:** ప్రముఖ న్యాయనిపుణులు మధురిమ పాతూరి, ప్రేమ రొద్దం, సంతోష్ ఆర్.సోమిరెడ్డి సందేహాలను నివృత్తి చేస్తారు.

**ప్రత్యేకతలు:** OPT సవాళ్లు, వీసా స్టాంపింగ్ స్లాట్ల లభ్యత వంటి 'హాట్ టాపిక్స్'పై ప్రత్యేకంగా ప్రశ్నోత్తరాల సమయం ఉంటుంది.

ఏప్రిల్ 25, మే 30, జూన్ 27, జూలై 25, ఆగస్టు 29 (2026) తేదీల్లో సెమినార్లు జరుగుతాయి. ఆసక్తి ఉన్నవారు జూమ్ ద్వారా పాల్గొనవచ్చు.

వచ్చే ఏడాది జూన్ 19, 20, 2026 తేదీల్లో పెన్సిల్వేనియాలోని ఓక్స్‌లో గ్రేటర్ ఫిలడెల్ఫియా ఎక్స్‌పో సెంటర్‌లో 'మాటా' రెండో మహాసభలు జరుగుతాయని సంస్థ ప్రకటించింది.

ప్రవాస భారతీయులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు సంబంధించి సరైన నిర్ణయాలు తీసుకోవాలని 'మాటా' ప్రతినిధులు కోరారు.

# 'కొత్త' కష్టాలు.. సుఖాలు

## - నేటి నుంచి నూతన ఆర్థిక సంవత్సరం




మనమంతా కొత్త ఆర్థిక సంవత్సరం (2026-27)లోకి వచ్చేశాము. ఈ నేపథ్యంలో ఆదాయపు పన్ను, బ్యాంకింగ్ నియమాలు, నిత్యావసర ధరల్లో కీలక మార్పులు చోటుచేసుకోనున్నాయి. సామాన్యుల నుంచి వ్యాపారవేత్తల వరకు ప్రతి ఒక్కరినీ ప్రభావితం చేసే ఆ టాప్-10 అప్‌డేట్స్ ఇవే..

**ముఖ్యమైన ఆర్థిక మార్పులు:**

1. కొత్త పన్ను విధానమే 'రాజమార్గం': ఇకపై ఆదాయపు పన్ను చెల్లింపుల్లో New Tax Regime డీఫాల్ట్‌గా ఉంటుంది. పాత పద్ధతి కావాలనుకునే వారు ప్రత్యేకంగా ఎంచుకోవాల్సిందే.
2. క్రెడిట్ కార్డుల కత్తిమీద సాము: అద్దె చెల్లింపులు, ఇన్సూరెన్స్ ప్రీమియంలపై రివార్డ్ పాయింట్లను బ్యాంకులు భారీగా తగ్గించాయి. కొన్ని చోట్ల అదనపు సర్వీస్ చార్జీలు కూడా పడొచ్చు.
3. ఇన్సూరెన్స్.. ఇక అంతా ఈ-మయమే: పేపర్ పాలసీల కాలం చెల్లింది. ఇవాళ్టి నుంచి లైఫ్, హెల్త్ లేదా జనరల్ ఇన్సూరెన్స్ ఏదైనా సరే.. e-Insurance Account (eIA) ద్వారా డిజిటల్ రూపంలోనే అందుతాయి.

బ్యాంకింగ్ & ఇన్వెస్ట్‌మెంట్ అప్‌డేట్స్:

4. మ్యూచువల్ ఫండ్స్ గడువు ముగిసింది: మీ కేవైసీ అప్డేట్ కాకపోతే మీరు మ్యూచువల్ ఫండ్స్‌లో కొత్తగా పెట్టుబడి పెట్టలేరు, ఉన్నవాటిని వెనక్కి తీసుకోలేరు.
5. పెరగనున్న డెబిట్ కార్డ్ చార్జీలు: మెయింటెనెన్స్ పేరుతో బ్యాంకులు మీ అకౌంట్ నుంచి కోసే వార్షిక రుసుములను ఏప్రిల్ 1 నుంచి పెంచుతున్నాయి.
6. ఎన్‌పీఎస్ (NPS)కు ఆధార్ రక్షణ: పెన్షన్ ఖాతా లాగిన్ అవ్వాలంటే కేవలం పాస్‌వర్డ్ ఉంటే సరిపోదు. ఆధార్ బేస్డ్ 2-Factor Authentication తప్పనిసరి.

నిత్యావసరాలు, ఇతరాలు:

7. గ్యాస్ ధరల సెగ: ప్రతి నెలా ఒకటో తేదీన చమురు సంస్థలు ఎల్‌పీజీ ధరలను సవరిస్తాయి. కమర్షియల్, డొమెస్టిక్ గ్యాస్ ధరల్లో మార్పులు ఉండే చాన్స్ ఉంది.
8. సేవింగ్స్ స్కీమ్స్ వడ్డీ రేట్లు: సుకన్య సమృద్ధి, పీపీఎఫ్ వంటి పథకాల కొత్త వడ్డీ రేట్లు రేపటి నుంచి అమలులోకి వస్తాయి.
9. ఫాస్ట్‌ట్యాగ్ డెడ్‌లైన్: కేవైసీ లేని ఫాస్ట్‌ట్యాగ్‌లు పనిచేయవు. టోల్‌గేట్ల వద్ద ఇబ్బంది పడకుండా ఉండాలంటే వెంటనే చెక్ చేసుకోండి.
10. మందుల ధరలకు రెక్కలు: అత్యవసర మందుల జాబితాలో ఉన్న పెయిన్ కిల్లర్స్, యాంటీ బయోటిక్స్ ధరలు హోల్‌సేల్ ఇండెక్స్ ప్రకారం స్వల్పంగా పెరగనున్నాయి.

# కాంగ్రెస్ 'రాజకీయ రాబందు'లా వ్యవహరిస్తోంది

### ప్రధాని మోదీ ధ్వజం



పశ్చిమాసియాలో నెలకొన్న యుద్ధ ఉద్రిక్తతలను అడ్డుపెట్టుకుని కాంగ్రెస్ పార్టీ నీచ రాజకీయాలకు పాల్పడుతోందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విమర్శించారు. రాజకీయ లబ్ధి కోసం ఆ పార్టీ 'రాజకీయ రాబందు'లా కాచుకుని కూర్చుందని ఆయన మండిపడ్డారు. గుజరాత్ రాష్ట్రంలోని వావ్-థరాద్ జిల్లాలో నిర్వహించిన బహిరంగ సభలో ప్రధాని ఈ వ్యాఖ్యలు చేశారు.

**ప్రజలను రెచ్చగొట్టే కుట్ర**

ప్రపంచవ్యాప్తంగా అస్థిరత నెలకొన్న తరుణంలో ప్రజల్లో భయాందోళనలు సృష్టించేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని మోదీ ఆరోపించారు. "యుద్ధం వల్ల ఇంధన ధరలు పెరుగుతున్న వేళ, పెట్రోలు బంకుల వద్ద ప్రజలు క్యూ కట్టేలా చేసి అల్లకల్లోలం సృష్టించాలని కాంగ్రెస్ చూస్తోంది. దేశంలో సంక్షోభం తలెత్తాలని కోరుకుంటూ, దాని ద్వారా లబ్ధి పొందాలని ఆ పార్టీ భావిస్తోంది" అని ధ్వజమెత్తారు. పశ్చిమాసియా ఉద్రిక్తతల వల్ల ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు దాదాపు 10 శాతం పెరిగినప్పటికీ, ఆ భారం సామాన్యులపై పడకుండా ప్రభుత్వం అన్ని జాగ్రత్తలు తీసుకుంటోందని ప్రధాని హామీ ఇచ్చారు.

"ప్రపంచం మొత్తం సతమతమవుతున్నా.. భారత్ తన పటిష్టమైన విదేశాంగ విధానం, ప్రజల ఐక్యతతో ఏ సంక్షోభాన్నైనా ఎదుర్కోగలదు." అన్నారు ప్రధాని మోదీ. ప్రస్తుత క్లిష్ట పరిస్థితుల్లోనూ భారత్ సమర్థవంతంగా వ్యవహరిస్తోందని మోదీ ధీమా వ్యక్తం చేశారు. కొన్ని రాజకీయ పార్టీలు పరిస్థితులను అవకాశంగా మార్చుకుని ప్రజలను రెచ్చగొడుతున్నాయన్నారు. అంతర్జాతీయంగా ధరలు పెరిగినా, దేశీయంగా ప్రభావం పడకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని స్పష్టం చేశారు.

## బ్యాంక్ లాకర్లలోని వస్తువులకు

# బీమా సాధ్యం కాదు



**కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్**

భారతీయ బ్యాంకుల్లో ఖాతాదారులు అత్యంత భద్రంగా దాచుకునే లాకర్ల పరిహారం అంశంపై కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ లోక్‌సభ వేదికగా కీలక ప్రకటన చేశారు. లాకర్లలో దాచుకున్న విలువైన వస్తువులకు, వాటి వాస్తవ విలువ ఆధారంగా బీమా కల్పించడం ఏమాత్రం సాధ్యం కాదని ఆమె స్పష్టం చేశారు.

లాకర్లలో ఏముందో బ్యాంకులకు తెలియదు

పార్లమెంట్ సమావేశాల్లో భాగంగా లోక్‌సభలో జరిగిన ప్రశ్నోత్తరాల సమయంలో పలువురు సభ్యులు బ్యాంక్ లాకర్ల భద్రత, దొంగతనాలు జరిగితే ఇచ్చే పరిహారం గురించి లేవనెత్తిన ప్రశ్నలకు ఆర్థిక మంత్రి వివరంగా సమాధానం ఇచ్చారు. ఖాతాదారులు తమ లాకర్లలో ఏమేమి దాచుకుంటున్నారో చూసే లేదా తనిఖీ చేసే అధికారం బ్యాంకు సిబ్బందికి ఏమాత్రం ఉండదని ఆమె తెలిపారు. "లాకర్లలో ఉంచే వస్తువుల వివరాలను ఏ బ్యాంకూ అధికారికంగా రికార్డు చేయదు. అలా చేయడం ప్రస్తుత బ్యాంకింగ్ నిబంధనలకు పూర్తి విరుద్ధం. లాకర్‌లో ఏముందో, దాని విలువ ఎంతో కచ్చితంగా తెలియనప్పుడు, ఆ వస్తువుల విలువ ఆధారంగా ఇన్సూరెన్స్ సంస్థలు బీమా కవరేజీని ఎలా అందించగలవు?" అని నిర్మలా సీతారామన్ సభకు వివరించారు.

అయితే లాకర్లలోని వస్తువులకు బీమా లేకపోయినప్పటికీ, ఖాతాదారులకు నష్టం వాటిల్లినప్పుడు బ్యాంకులు పూర్తిగా బాధ్యత వహిస్తాయని మంత్రి గుర్తు చేశారు. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బీఐ) మార్గదర్శకాల ప్రకారం.. దొంగతనాలు, భారీ అగ్నిప్రమాదాలు (లేదా) బ్యాంక్ సిబ్బంది మోసాలకు పాల్పడటం వంటి అసాధారణ పరిస్థితుల్లో లాకర్లలోని వస్తువులు గల్లంతైతే, ఖాతాదారులకు నిర్దిష్ట పరిహారం అందుతుంది. ఇటు వంటి విపత్కర పరిస్థితుల్లో సదరు లాకర్‌కు ఖాతాదారుడు చెల్లిస్తున్న వార్షిక అద్దెకు కచ్చితంగా 100 రెట్లు సమానమైన మొత్తాన్ని బ్యాంకు పరిహారంగా చెల్లిస్తుందని ఆమె స్పష్టం చేశారు. ఉదాహరణకు, లాకర్ అద్దె సంవత్సరానికి రూ. 2వేలు ఉంటే నష్టం జరిగినప్పుడు రూ. 2లక్షలు పరిహారంగా లభిస్తుంది.

లాకర్ల బీమా కవరేజీకి సంబంధించి భవిష్యత్తులో నిబంధనలు మార్చే ఆలోచన ఏమైనా ఉందా అన్న సభ్యుల ప్రశ్నకు ఆర్థిక మంత్రి బదులిస్తూ.. "ప్రస్తుతానికి ప్రభుత్వం వద్ద లేదా ఆర్బీఐ వద్ద బ్యాంక్ లాకర్ల బీమాకు సంబంధించి ఎలాంటి కొత్త ప్రతిపాదనలూ పరిశీలనలో లేవు" అని కుండబద్దలు కొట్టారు.

## 75 ఏళ్ల వయసులో విడాకులు

*హిమాచల్‌ప్రదేశ్‌లో అరుదైన కేసులు*




హిమాచల్‌ప్రదేశ్‌లో తాజాగా వెలుగులోకి వచ్చిన రెండు విడాకుల కేసులు దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ కేసుల్లో ముఖ్యంగా ఆశ్చర్యానికి గురిచేసే విషయం ఏమిటంటే విడాకులు తీసుకున్న ఇద్దరు మహిళల వయసు 75 సంవత్సరాలు కావడం. అంతేకాకుండా వారి భర్తల వయసు వారి కంటే చాలా తక్కువగా ఉండటం ఈ ఘటనలను మరింత ప్రత్యేకంగా నిలిపింది.

మొదటి కేసులో 75 ఏళ్ల మహిళ, 59 ఏళ్ల వ్యక్తి మధ్య వివాహ బంధం 1990లో ఏర్పడింది. ఆ సమయంలో మహిళకు 39 ఏళ్లు, వ్యక్తికి 23 ఏళ్లు మాత్రమే. వయసులో పెద్ద తేడా ఉన్నప్పటికీ వారు ఇష్టపూర్వకంగా వివాహం చేసుకున్నారు. కొన్నేళ్లపాటు సజావుగా జీవించినా తర్వాత వారి మధ్య అభిప్రాయ భేదాలు పెరిగాయి. ఈ విభేదాలు కాలక్రమేణా తీవ్రరూపం దాల్చడంతో 2010 తర్వాత నుంచి వారు వేర్వేరుగా నివసించడం ప్రారంభించారు. కుటుంబ సభ్యులు, స్నేహితులు మధ్యవర్తిత్వం చేసినా సమస్యలు పరిష్కారం కాలేదు. చివరకు ఇద్దరూ పరస్పర అంగీకారంతో కోర్టును ఆశ్రయించారు.

కోర్టులో జరిగిన విచారణలో భర్త, తన భార్యకు ప్రతి నెలా రూ. 5వేలు భరణం చెల్లించేందుకు, ఆమె నివాసం కోసం వంటగది, వాష్‌రూమ్ సదుపాయాలతో గది ఏర్పాటు చేయడానికి అంగీకరించాడు. దీనిని పరిగణలోకి తీసుకున్న కుటుంబ న్యాయస్థానం ఇద్దరికీ విడాకులు మంజూరు చేసింది.

ఇక రెండో కేసులో కూడా పరిస్థితి ఇలాగే ఉంది. 75 ఏళ్ల మహిళ, 39 ఏళ్ల వ్యక్తి 2008లో వివాహం చేసుకున్నారు. పెళ్లి సమయంలో ఆమె వయసు 57 కాగా అతడికి 21 ఏళ్లు మాత్రమే. వీరికి ముగ్గురు పిల్లలు కూడా ఉన్నారు. ప్రారంభంలో వారి జీవితం సాఫీగా సాగినప్పటికీ కొంతకాలానికి విభేదాలు మొదలయ్యాయి. 2021 జూన్ నుంచి వారు విడివిడిగా జీవిస్తున్నారు. ఇద్దరూ తమ సంబంధాన్ని కొనసాగించడం కష్టమని భావించి పరస్పర అంగీకారంతో విడాకులు తీసుకోవాలని నిర్ణయించుకున్నారు. కోర్టులో విచారణ సమయంలో కూడా ఈ విషయాన్ని స్పష్టంగా తెలిపారు. పిల్లలు తండ్రితోనే ఉండాలని కోరుకోగా తల్లి వారిని కలుసుకునేందుకు భర్త అనుమతిస్తానని చెప్పాడు.

రెండు కేసులను పరిశీలించిన కోర్టు ఈ జంటల మధ్య సయోధ్యకు అవకాశం లేదని నిర్ధారించింది. ఎటువంటి వివాదాలు లేకుండా పరస్పర అంగీకారంతో విడిపోవాలనే నిర్ణయాన్ని గౌరవిస్తూ ఈ రెండు జంటలకు విడాకులు మంజూరు చేసింది. ఈ ఘటనలు సమాజంలో వివాహ బంధాలపై కొత్త చర్చకు దారితీశాయి. వయసు, పరిస్థితులు ఎలా ఉన్నా సంబంధం నిలబడటానికి పరస్పర అర్థం చేసుకోవడం ఎంత ముఖ్యమో ఈ కేసులు స్పష్టం చేస్తున్నాయి.

## శీతలా మాతా ఆలయంలో తొక్కిసలాట

**ఎనిమిది మంది మహిళా భక్తుల మృతి**

బిహార్ రాష్ట్రంలోని నలంద జిల్లాలో మంగళవారం పెను విషాదం చోటుచేసుకుంది. ప్రసిద్ధ శీతలా మాతా ఆలయంలో జరిగిన తొక్కిసలాట ఎనిమిది మంది భక్తుల ప్రాణాలను బలితీసుకుంది. మృతులంతా మహిళలే కావడంతో ఆ ప్రాంతంలో విషాదఛాయలు అలముకున్నాయి.

నలంద జిల్లా మాఘ్రా గ్రామంలోని శీతలా మాతా ఆలయానికి చైత్రమాసం చివరి మంగళవారం కావడంతో భక్తులు వేలాదిగా తరలివచ్చారు. తెల్లవారుజాము నుంచే దర్శనం కోసం బారులు తీరారు. క్యూలైన్లలో ఉన్నట్టుండి తోపులాట జరగడంతో మహిళలు కిందపడిపోయారు. వారిపై నుంచి ఇతరులు వెళ్లడంతో ఊపిరాడక ఎనిమిది మంది అక్కడికక్కడే ప్రాణాలు విడిచారు. ఈ ఘటనలో పలువురికి తీవ్ర గాయాలయ్యాయి. వెంటనే స్పందించిన పోలీసులు, స్థానికులు బాధితులను సమీపంలోని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

"మేము పాట్నా నుంచి అమ్మవారి దర్శనం కోసం వచ్చాం. ప్రతి మంగళవారం ఇక్కడ రద్దీ ఉంటుంది కానీ, ఈసారి సరైన ఏర్పాట్లు లేవు. కళ్లముందే తోపులాట జరిగి పలువురు చనిపోయారు" అని ప్రత్యక్ష సాక్షి మమతాదేవి ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటనపై బీహార్ ఉప ముఖ్యమంత్రి సామ్రాట్ చౌదరీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు ప్రభుత్వం తరపున ప్రగాఢ సానుభూతి తెలిపారు. బాధిత కుటుంబాలను అన్ని విధాలా ఆదుకుంటామని, క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

# మా దగ్గర కొనండి..
# లేదూ హర్మూజ్‌కు వెళ్లండి



## చమురుపై దేశాలకు ట్రంప్ హెచ్చరిక

పశ్చిమాసియా ఘర్షణలతో హర్మూజ్‌లో తీవ్ర అంతరాయాలు నెలకొన్న సంగతి తెలిసిందే. ఇంధన కొరతతో ఇబ్బంది పడుతున్న దేశాలతోపాటు ఈ యుద్ధంలో అగ్రరాజ్యం పిలుపును నిరాకరించిన పలు దేశాలను ఉద్దేశిస్తూ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కీలక వ్యాఖ్యలు చేశారు. "హర్మూజ్ జలసంధి కారణంగా ఇంధనం కొరత ఎదుర్కొంటున్న దేశాలకు.. ఇరాన్‌పై చేస్తోన్న యుద్ధంలో కలిసిరాని యూకేవంటి దేశాలకు నాదొక సూచన. మొదటిది.. అమెరికా నుండి చమురు కొనాలి. అది మా దగ్గర పుష్కలంగా ఉంది. రెండవది.. కొంత ఆలస్యమైనా ధైర్యం కూడగట్టుకుని ఆ జలసంధికి వెళ్లి.. దానిని స్వాధీనం చేసుకోండి. మీ కోసం మీరే పోరాడటం నేర్చుకోవాలి. మీరు మాకు అండగా రావడం లేదు.. అలాగే మీకు సహాయం చేయడానికి అమెరికా మీతో రాదు. ఇరాన్ దాదాపుగా నాశనమైంది. కష్టమైన పని పూర్తయింది.. వెళ్లి మీ చమురును మీరే తెచ్చుకోండి" అని పోస్టులో హెచ్చరించారు.

## ఉగ్రదాడులకు పాల్పడితే
# మరణ శిక్షే



### పాలస్తీనీయులకు వర్తించేలా ఇజ్రాయెల్ కొత్తచట్టం

దేశంలో ఉగ్రదాడులకు పాల్పడిన పాలస్తీనీయులకు మరణశిక్ష విధించేలా కొత్త చట్టాన్ని ఇజ్రాయెల్ పార్లమెంట్ అమల్లోకి తెచ్చింది. దాదాపు పన్నెండు గంటల చర్చ తర్వాత దీనిని ఆమోదించారు. దీని ప్రకారం.. ఉగ్ర దాడులకు పాల్పడిన వారందరికీ మరణశిక్ష విధించే అధికారం అక్కడి కోర్టులకు ఉంటుంది. శిక్ష విధించిన 90 రోజులలోపు దానిని అమలుచేయాలి. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో మాత్రం న్యాయస్థానం నిందితులకు యావజ్జీవ కారాగార శిక్ష విధిస్తుంది. ఉగ్రవాదాన్ని అంతం చేయాలనే స్పష్టమైన లక్ష్యంతో ఈ చట్టాన్ని అమల్లోకి తీసుకువచ్చినట్లు ఇజ్రాయెల్ అధికారులు పేర్కొన్నారు. 2023 అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌లోని ఓ ప్రాంతంపై హమాస్ చేసిన ఉగ్రదాడులకు వ్యతిరేకంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అయితే ఆ దాడులకు పాల్పడిన నిందితులకు ఈ చట్టం వర్తించదన్నారు. ఇజ్రాయెల్ పౌరులు, నివాసితులను ఈ చట్టంనుంచి మినహాయించినప్పటికీ.. ప్రత్యేక నిబంధన ప్రకారం ఉగ్ర కార్యకలాపాలతో ఒక వ్యక్తి మరణానికి కారణమైన ఇజ్రాయెలీలకు సైతం ఈ చట్టం వర్తిస్తుందని అధికారులు వెల్లడించారు. ఇజ్రాయెల్ పార్లమెంట్ నిర్ణయాన్ని అమెరికా స్వాగతించింది. సొంత చట్టాలను ప్రవేశపెట్టుకొనే హక్కు ఇజ్రాయెల్ పార్లమెంటుకు ఉందని పేర్కొంది.

### వార్షిక బడ్జెటు ఆమోదం

సుదీర్ఘ సమావేశం అనంతరం ఇజ్రాయెల్ పార్లమెంట్ వార్షిక బడ్జెట్‌ను ఆమోదించింది. సాధారణంగా ప్రభుత్వ పదవీకాలం పూర్తికాకముందే ఇజ్రాయెల్లో ఎన్నికలు నిర్వహిస్తారు. నెతన్యాహు ప్రభుత్వం నాలుగేళ్ల పదవీకాలం మరికొన్ని నెలల్లో పూర్తికానుంది. అక్టోబర్ నెలాఖరులోగా ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. ఈ సమయంలో వార్షిక బడ్జెట్ ప్రవేశపెట్టడం గమనార్హం.

## కువైట్ చమురు ట్యాంకర్‌పై ఇరాన్ దాడి: భారీగా మంటలు

ఇరాన్ గల్ఫ్ దేశాలపై తన దాడులను తీవ్రతరం చేసింది. తాజాగా కువైట్‌కు చెందిన ఓ చమురు ట్యాంకర్‌పై భీకర దాడిచేసింది. ఈ ఘటనలో భారీగా మంటలు చెలరేగాయి. కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ఈ ఘటనను ఒక ప్రకటనలో ధ్రువీకరించింది. కువైట్‌కు చెందిన 'అల్ సల్మీ' అనే భారీ ముడిచమురు నౌక దుబాయ్ పోర్టు వద్ద ఉంది. దీనిపై ఇరాన్ డ్రోన్‌తో దాడి చేయగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. వీటిని అదుపులోకి తీసుకొచ్చేందుకు రెస్క్యూ సిబ్బంది ప్రయత్నిస్తున్నారు. ఘటన తీవ్రత ఎక్కువగా ఉన్నప్పటికీ 24మంది సిబ్బంది సురక్షితంగానే ఉన్నారని, ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని అధికారులు ధ్రువీకరించారు. అయితే దాడి సమయంలో ట్యాంకర్ నిండా చమురు ఉన్నట్లు తెలుస్తోంది. సముద్ర జలాల్లో చమురు ఒలికే ప్రమాదం ఉందని కువైట్ పెట్రోలియం కార్పొరేషన్ ఆందోళన వ్యక్తంచేసింది. ఈ ఘటనను దుబాయ్ అధికారులు కూడా ధ్రువీకరించారు. రెస్క్యూ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చినట్లు వెల్లడించారు.



## జడ్జి చూస్తుండగానే..
# నిందితుడు జంప్!

*- యూకేలో అనూహ్య ఘటన*



ఓ కేసుకు సంబంధించి కోర్టులో విచారణ జరుగుతుండగానే పోలీసులు, జడ్జి కళ్లముందు నుంచే నిందితుడు పరారయ్యాడు. ఈ అనూహ్య ఘటన యూకేలోని క్రోడాన్ క్రౌన్ కోర్టులో చోటుచేసుకుంది. డ్రగ్స్ కేసులో విచారణ జరుగుతున్న సమయంలో నిందితుడు న్యాయస్థానం నుంచి పరారైనట్టు పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనకు సంబంధించిన దృశ్యాలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. యూకే పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మత్తు పదార్థాలకు బానిసైన 26 ఏళ్ల అబు ఫాయేను ఇటీవల పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితుడిపై దాదాపు పది కేసులు నమోదయ్యాయి. మాదకద్రవ్యాలను కలిగి ఉండటమే గాక.. డ్రగ్స్ సరఫరా చేస్తున్నాడనే ఆరోపణలు ఉన్నాయి. ఇందుకు సంబంధించిన కేసుల్లో ఇటీవల అతడిని కోర్టులో ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా తాను మత్తు పదార్థాలు తీసుకుంటున్నట్టు నిందితుడు కోర్టు ముందు అంగీకరించాడు. దాంతో అతడిని పోలీసుల కస్టడీకి అప్పగించాలని జడ్జి నిర్ణయించారు. ఈ క్రమంలోనే నిందితుడు భయంతో హఠాత్తుగా కోర్టు తలుపులు తెరుచుకొని పరారయ్యాడు. దాంతో పోలీసులతోపాటు అక్కడున్నవారంతా అవాక్కయ్యారు. నిందితుడిని పట్టుకునేందుకు కోర్టు వద్ద భద్రతాసిబ్బంది ప్రయత్నించినప్పటికీ లాభం లేకుండా పోయింది. దాంతో పోలీసులు అతడి కోసం ముమ్మర గాలింపుచర్యలు చేపట్టారు. తూర్పు లండన్‌లోని హాక్నీ ప్రాంతానికి చెందిన అబు ఫాయేకి కేంబ్రిడ్జి, పెంగే ప్రాంతాలతో సంబంధాలున్నాయి. దాంతో అతడు అక్కడే నక్కి ఉంటాడని పోలీసులు అనుమానిస్తున్నారు.

# ట్రంప్‌నకు దేశాల షాక్

### నిన్న స్పెయిన్.. నేడు ఇటలీ



*ఇరాన్‌పై యుద్ధం కొనసాగిస్తోన్న అమెరికాకు కొన్ని దేశాలు షాక్ ఇస్తున్నాయి. యుద్ధంలో పాల్గొనే అమెరికా విమానాలకు తమ గగనతలాన్ని మూసివేయడానికి ఇటలీ చర్యలు తీసుకుంటున్నట్టు అంతర్జాతీయ మీడియా వర్గాలు వెల్లడించాయి. సిసిలీలోని తమ కీలక వైమానిక స్థావరాన్ని అమెరికా విమానాలు ఉపయోగించుకోవడానికి అనుమతి నిరాకరిస్తున్నట్టు ఇటలీ ప్రకటించింది. పశ్చిమాసియాకు వెళ్లే ముందు సిసిలీలోని వైమానిక స్థావరంలో యూఎస్ బాంబర్ విమానాలను నిలపడానికి అమెరికా.. ఇటలీ అనుమతి కోరినట్టు స్థానిక మీడియా వర్గాలు వెల్లడించాయి. ఈ నేపథ్యంలో ఈ కథనాలు వెలువడడం గమనార్హం. ఇటీవల స్పెయిన్ సైతం ఇదే తరహా ప్రకటన చేసింది. ఇరాన్‌తో జరుగుతోన్న యుద్ధంలో పాలుపంచుకొనే విమానాలను తమ గగనతలంలో అనుమతించబోమని ఆ దేశ రక్షణ మంత్రి మార్గరెటా రొబెల్స్ ప్రకటించారు. ఇరాన్‌పై దాడుల్లో జోక్యం చేసుకోవడానికి ఈయూ దేశాలు ఇష్టపడటం లేదు.*

# తన పనిలో జోక్యం చేసుకోను

### అమెరికా ఉపాధ్యక్షుడు వాన్స్ సతీమణి ఉష



*అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్సుకు తాను ఓ నమ్మకమైన సలహాదారులా వ్యవహరిస్తానని ఆయన సతీమణి ఉషా వాన్స్ వెల్లడించారు. వ్యక్తిగత విషయాల్లో తన అభిప్రాయాన్ని తన భర్త తప్పకుండా తీసుకుంటారన్నారు. ఈమేరకు ఓ మీడియా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఉష ఆసక్తికర విషయాలను పంచుకున్నారు. "నచ్చని విషయంలో నా భర్తతో అంగీకరించను. ఒక్కోసారి ఆ నిర్ణయాలు కూడా విశాల దృక్పథంతో ఆలోచించేలా చేస్తాయి. ఆయన ప్రపంచంలో ఏం జరుగుతుందో అర్థం చేసుకోవడానికి ప్రయత్నిస్తాను. అతడు దేనిపై దృష్టిపెట్టాడు. ఏం చేయాలనుకుంటున్నాడో నేను తెలుసుకోవాలి. ఎందుకంటే ఇది వివాహ బంధం. ప్రతి పనిలోనూ నా భర్తకు అండగా ఉండి సాయం చేయాలనుకుంటా.*

*ఒకవేళ నాకు ఆయన ఏం చేస్తున్నారో తెలియకపోతే మరి సాయం చేయడం ఎలా సాధ్యమవుతుంది" అని ఉషా వాన్స్ పేర్కొన్నారు. "నా భర్త చుట్టూ ఎంతోమంది సలహాదారులు, భద్రతా సిబ్బంది ఉన్నా.. ఇబ్బంది పెట్టే అంశాలు, వ్యక్తిగత విషయాలు పంచుకోవాలంటే నా దగ్గరికే వస్తారు. అలా అని నేను ఆయన సహోద్యోగిని కాదు. పని విషయాల్లో జోక్యం చేసుకోను. మా ఇద్దరికీ ఒకేరకమైన అభిప్రాయం ఉండాల్సిన అవసరం కూడా లేదు. ఏదీ దాచుకోకుండా స్వేచ్ఛాయుతంగా ఎవరి అభిప్రాయాలను వాళ్లు పంచుకుంటాం. ఇది మీరు ప్రేమించే వారికి, మిమ్మల్ని ప్రేమించే వారి ఎదుగుదలకు ఉపయోగపడుతుంది" అంటూ తన భర్తతో ఉన్న అనుబంధాన్ని ఉష పంచుకున్నారు.*

స్పోర్ట్స్
చైతన్యరథం

# ఐపీఎల్ 2026లో పంజాబ్ కింగ్స్‌కు శుభారంభం

**3 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్ విజయం**

ఐపీఎల్ 2026 సీజన్‌లో పంజాబ్ కింగ్స్ శుభారంభం చేసింది. ముల్లాన్‌పూర్ వేదికగా మంగళవారం జరిగిన తమ తొలి మ్యాచ్‌లో సమష్టిగా రాణించిన పంజాబ్ కింగ్స్ 3 వికెట్ల తేడాతో గుజరాత్ టైటాన్స్‌ను ఓడించింది. ఆఖరి ఓవర్ వరకు ఉత్కంఠగా సాగిన ఈ మ్యాచ్‌లో కూపర్ కానల్లీ అసాధారణ బ్యాటింగ్ ప్రదర్శనతో పంజాబ్ గెలుపొందింది. మిగతా బ్యాటర్లు విఫలమైన వేళ.. ఆఖరి వరకు క్రీజులో నిలిచి పంజాబ్ విజయ లాంఛనాన్ని పూర్తి చేశాడు.

ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన పంజాబ్ కింగ్స్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 162 పరుగులు చేసింది. కెప్టెన్ శుభ్‌మన్ గిల్(27 బంతుల్లో 6 ఫోర్లతో 39), జోస్ బట్లర్(33 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్స్‌లతో 38), గ్లేన్ ఫిలిప్స్(17 బంతుల్లో ఫోర్, సిక్సర్‌తో 25) టాప్ స్కోరర్‌గా నిలిచారు. పంజాబ్ కింగ్స్ బౌలర్లలో విజయ్‌కుమార్ వైశాక్(3/34) మూడు వికెట్లు తీయగా.. యుజ్వేంద్ర చాహల్(2/28) రెండు వికెట్లు పడగొట్టాడు.


మార్కో జాన్సెన్‌కు ఒక వికెట్ దక్కింది.

అనంతరం పంజాబ్ కింగ్స్ 19.1 ఓవర్లలో 7 వికెట్లకు 165 పరుగులు చేసి గెలుపొందింది. కూపర్ కానల్లీ(44 బంతుల్లో 5 ఫోర్లు, 5 సిక్సర్లతో 72 నాటౌట్) అజేయ హాఫ్ సెంచరీతో చిరస్మరణీయ విజయాన్ని అందించాడు.

ప్రభ్ సిమ్రాన్ సింగ్(24 బంతుల్లో ఫోర్, 4 సిక్స్‌లతో 37) పర్వాలేదనిపించగా.. శ్రేయస్ అయ్యర్(18), నెహాల్ వధేరా(3), శశాంక్ సింగ్(4), మార్కస్ స్టోయినీస్(0), మార్కో జాన్సెన్(9) తీవ్రంగా నిరాశపర్చారు. గ్జేవియర్ బార్ట్‌లెట్(5 బంతుల్లో సిక్సర్‌తో 11 నాటౌట్) విలువైన పరుగులు జోడించాడు. గుజరాత్ టైటాన్స్ బౌలర్లలో ప్రసిధ్ కృష్ణ(3/15) మూడు వికెట్లు తీయగా.. కగిసో రబడా, అశోక్ శర్మ, రషీద్ ఖాన్, వాషింగ్టన్ సుందర్ తలో వికెట్ తీసారు.

గుజరాత్ టైటాన్స్ లోయర్డర్ వైఫల్యం ఆ జట్టు కొంపముంచింది. వాషింగ్టన్ సుందర్(16 బంతుల్లో 18), రాహుల్ తెవాటియా(10 బంతుల్లో 11 నాటౌట్) జిడ్డు బ్యాటింగ్ గుజరాత్ టైటాన్స్ భారీ స్కోర్ అవకాశాలను దెబ్బతీసింది. దాంతో ఈ మ్యాచ్‌లో గుజరాత్ ఓటమి చవిచూసింది. లోయరార్డర్ బ్యాటర్లు కాస్త దూకుడుగా ఆడి 15-20 పరుగులు అదనంగా చేసి ఉంటే ఫలితం మరోలా ఉండేది.

## ఆ భయంతో త్వరగా నిద్రపోయాను

**- వైభవ్ సూర్యవంశీ**



టీమిండియా యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఐపీఎల్ 2026 సీజన్లో రికార్డుల వేటను ప్రారంభించాడు. చెన్నై సూపర్‌కింగ్స్‌తో జరిగిన మ్యాచ్‌లో ఓ రికార్డుతో తన వేటను ఆరంభించాడు. ఈ మ్యాచ్‌లో ఈ రాజస్థాన్ రాయల్స్ ఓపెనర్ కేవలం 15 బంతుల్లోనే అర్ధ సెంచరీ చేశాడు. అతిపిన్న వయసులో వేగవంతమైన హాఫ్ సెంచరీ చేసిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇదిలా ఉంటే.. సీఎస్‌కే మ్యాచ్ అనంతరం తనకు సంబంధించిన ఓ ఆసక్తికర విషయాన్ని వైభవ్ వెల్లడించాడు. మార్చి 27న తన పుట్టినరోజు వేడుకను కూడా చేసుకోలేదు. అందుకు గల కారణాలను కూడా అతడు వెల్లడించాడు.

'చెన్నై సూపర్‌కింగ్స్‌తో మ్యాచ్ ఉన్న నేపథ్యంలో పుట్టిన రోజు వేడుకలను ప్రత్యేకంగా ఏమీ చేసుకోలేదు. నా కోసం కేక్ కటింగ్ కూడా ఏర్పాటు చేశారు. కానీ ఆ కేకును నాకు పూసేస్తారని భయపడ్డాను. దాన్నుంచి తప్పించుకునేందుకు త్వరగా నిద్రపోయాను. అలా నా పుట్టినరోజు సాధారణంగానే గడిచింది. ఇక మ్యాచ్ విషయానికి వస్తే.. నేను కొత్తగా ఏమీ చేయలేదు. పవర్‌ప్లేలో దూకుడుగా ఆడటమే నా లక్ష్యం. ఇన్నింగ్స్ ప్రారంభంలో కాస్త బ్యాటింగ్‌కు కష్టమనిపించింది. కానీ బంతి పాతబడిన కొద్దీ ఈజీగా మారిపోయింది. అందరిలా నేను కూడా డిఫెన్స్ గురించి ఆలోచిస్తుంటాను' అని వైభవ్ తెలిపాడు.

'ఈ మ్యాచ్‌లో మాత్రం పవర్‌ప్లేలోనే ఆధిపత్యం ప్రదర్శించాలని భావించాం. లక్ష్యం చిన్నదైనప్పటికీ ప్రత్యర్థి బౌలర్లు కాస్త కట్టుదిట్టంగా బంతులేస్తే పెద్దదిగా మారిపోయే ప్రమాదం ఉంది. అందుకే పవర్‌ప్లేలో చాలా దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించాం. మా కోచ్‌లు నా సహజసిద్ధమైన ఆటను ఆడాలని చెప్పారు. ప్రతి బంతి తర్వాత నా సహచర ఆటగాడు యశస్వి జైస్వాల్ మాట్లాడుతూనే ఉంటాడు. అతడే సింగిల్స్ తీసి స్ట్రైకింగ్ ఇచ్చాడు. భారీ షాట్లు కొట్టేందుకు ప్రోత్సహించాడు' అని వైభవ్ సూర్యవంశీ వెల్లడించాడు.

## బ్యూటీ వార్

కావ్య vs అనన్య



ఐపీఎల్‌లో ఇప్పుడు కొత్త చర్చ మొదలైంది. ప్రముఖ ప్లేయర్లతో పాటుగా ఫ్రాంచైజీ ఓనర్లు అంతకంటే ఎక్కువ క్రేజ్ సంపాదిస్తున్నారు. ఇప్పటివరకు ఐపీఎల్‌లో కావ్య మారన్‌కు ఒక ప్రత్యేక గుర్తింపు ఉంది. కావ్య మ్యాచ్ వేళ ఇచ్చే ఎక్స్‌ప్రెషన్స్ ఫ్యాన్స్ ను ఆకట్టుకుంటాయి. ఇప్పుడు కావ్యకు పోటీగా ఆర్సీబీ సొంతం చేసుకున్న అనన్యా బిర్లా క్రికెట్ వ్యాపారంలో సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్‌గా నిలుస్తున్నారు. దీంతో ఇప్పుడు కావ్య-అనన్య మధ్య పోరు మొదలైంది.

**ఎవరి ఆస్తులు ఎంత..**

**ఎవరి వ్యాపారం ఏంటి..**

సన్‌రైజర్స్ హైదరాబాద్ ఓనర్ కావ్య మారన్‌కు ఐపీఎల్‌లో మంచి క్రేజ్ ఉంది. కొన్నేళ్లుగా ఐపీఎల్‌లో మోస్ట్ పాపులర్ లేడీ ఓనర్‌గా ఆమె కొనసాగుతున్నారు. వేలంలో గ్రౌండ్‌లో టీమ్ గెలిచిన సమయంలో ఇచ్చే చిరునవ్వుకు ఫిదా కావాల్సిందే. తాజాగా ప్రముఖ పారిశ్రామికవేత్త కుమారమంగళం బిర్లా కుమార్తె అనన్యా బిర్లా ఆర్సీబీ మేనేజ్‌మెంట్‌లో చేరడం లీగ్‌లో హాట్ టాపిక్‌గా మారింది. ఆదిత్య బిర్లా గ్రూప్ ఏకంగా రూ.16,706 కోట్లతో ఈ జట్టును దక్కించుకోవడంతో అనన్య ఇప్పుడు ఆర్సీబీకి ప్రధాన ఆకర్షణగా నిలుస్తున్నారు. నెటిజన్లు ఆమెను 'నేషనల్ క్రష్' అని, ఆర్సీబీకి దొరికిన 'లక్కీ చార్మ్' అంటూ పోస్టింగ్స్ చేస్తున్నారు. ఆర్సీబీ వర్సెస్ ఎస్ఆర్‌హెచ్ ఓపెనింగ్ మ్యాచ్‌లో ఆట కంటే కూడా అనన్య, కావ్య మీదనే కెమెరాలు ఎక్కువగా ఫోకస్ చేశాయి. సోషల్ మీడియా వేదికగా ఇద్దరి మద్దతుదారులు తమ అనుకూల పోస్టింగ్స్ తో చెలరేగారు.

ఇక.. అనన్యా బిర్లా వ్యాపారవేత్తతో పాటుగా ఇంటర్నేషనల్ పాప్ సింగర్. ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీలో చదువుకున్న ఆమె 17 ఏళ్ల వయసులోనే 'స్వతంత్ర మైక్రోఫిన్' సంస్థను స్థాపించి సక్సెస్ అయ్యారు. సంగీత రంగంలోనూ పట్టుంది. డబ్బుపరంగా చూస్తే అనన్యా బిర్లా, కావ్య మారన్ కంటే చాలా ముందున్నారు. బిర్లా కుటుంబానికి సుమారు 19.1 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉంటే, మారన్ కుటుంబానికి 2.57 బిలియన్ డాలర్ల ఆస్తులు ఉన్నాయి. వ్యక్తిగత ఆస్తులపరంగా చూసినా అనన్య టాప్‌లో ఉన్నారు.

అయితే ఐపీఎల్ మేనేజ్మెంట్‌లో మాత్రం కావ్య సీనియర్. ఇప్పుడు వీరిద్దరూ ఐపీఎల్ టీం ఓనర్లు గానే కాకుండా సోషల్ మీడియా ఐకాన్స్‌గా మారి పోయారు. ఈ ఇద్దరి బ్యూటీ వార్ వల్ల ఐపీఎల్‌కు గ్లామర్ ప్యూయర్‌షిప్ పెరుగుతోందని విశ్లేషణలు అంటున్నారు. దీంతో ఇరు జట్లు ఈసారి ఐపీఎల్‌లో ఏ స్థాయిలో ఆకట్టుకుంటారు..విజేతగా

## బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ వేదికలపై దుమారం

**బీసీసీఐ నిర్ణయాన్ని సమర్థించిన 'దాదా'**



వచ్చే ఏడాది (2026-27) జరగనున్న ప్రతిష్ఠాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీ (ఇండియా వర్సెస్ ఆస్ట్రేలియా) వేదికల ఎంపికపై సోషల్ మీడియాలో వస్తున్న విమర్శలపై టీమ్ ఇండియా మాజీ కెప్టెన్, బెంగాల్ క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షుడు సౌరవ్ గంగూలీ స్పందించారు. ఈ విషయంలో బీసీసీఐ నిర్ణయం సరైనదేనని ఆయన స్పష్టం చేశారు.

**వేదికల మార్పుపై అభ్యంతరాలు..**

ఈసారి ఐదు టెస్టుల సిరీస్‌కు నాగపూర్, చెన్నై, గౌహతి, రాంచీ, అహ్మదాబాద్‌లను వేదికలుగా బీసీసీఐ ఖరారు చేసింది. అయితే చారిత్రక స్టేడియాలైన కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్, ముంబైలోని వాంఖడేలకు చోటు దక్కకపోవడంపై నెటిజన్లు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు.

**అందరికీ అవకాశం ఇవ్వాలి: గంగూలీ**

ఈ వివాదంపై గంగూలీ సానుకూలంగా స్పందిస్తూ... "ఈడెన్ గార్డెన్స్‌లో టెస్ట్ మ్యాచ్ జరగాలని నేను కూడా కోరుకుంటాను. కానీ దేశవ్యాప్తంగా మనకు అద్భుతమైన స్టేడియాలు ఉన్నాయి. సంప్రదాయ వేదికలతో పాటు గౌహతి, రాంచీ వంటి నగరాలకు కూడా అవకాశం ఇవ్వడం అభినందనీయం. అన్ని ప్రాంతాల అభిమానులకు టెస్ట్ క్రికెట్‌ను చేరువ చేయడం ముఖ్యం" అని పేర్కొన్నారు.

2001లో ఈడెన్ గార్డెన్స్‌లో ఆస్ట్రేలియాపై సాధించిన చారిత్రక విజయాన్ని గంగూలీ ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. ఆ నాటి జట్టు సభ్యులంతా మళ్లీ కలవాలని భావించినట్లు ఆయన తెలిపారు.

"మేమంతా ఈ నెలలోనే కలవాల్సి ఉంది. కానీ మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ కుమారుడి వివాహం ఉన్నందున ఈ వేడుకను వాయిదా వేశాం. త్వరలోనే కొత్త తేదీని ప్రకటిస్తాం" అని దాదా వెల్లడించారు.

**సెహ్వాగ్ 'ట్రిపుల్ సెంచరీ' జ్ఞాపకాలు..**

తన కెరీర్‌లో నాట్‌వెస్ట్ ట్రోఫీ కంటే టెస్ట్ విజయాలే ఎక్కువ సంతృప్తినిచ్చాయని గంగూలీ చెప్పారు. ముఖ్యంగా పాకిస్థాన్ పర్యటనలో వీరేంద్ర సెహ్వాగ్ కొట్టిన ట్రిపుల్ సెంచరీ గురించి చెబుతూ.. "సెహ్వాగ్ 294 పరుగుల వద్ద ఉన్నప్పుడు సింగిల్ తీయమని చెప్పాను. కానీ వాడు వినకుండా సిక్సర్‌తోనే ట్రిపుల్ సెంచరీ పూర్తి చేశాడు. అలాంటి ఇన్నింగ్స్‌లు మళ్లీ మళ్లీ రావు" అంటూ నాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు.

## టెన్నిస్ కోర్టు నుంచి రాజకీయ క్షేత్రంలోకి..



**కమలం గూటికి టెన్నిస్ స్టార్ లియాండర్ పేస్**

**పశ్చిమ బెంగాల్ బీజేపీలో కొత్త జోష్**

అసెంబ్లీ ఎన్నికల వేళ పశ్చిమ బెంగాల్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. భారత టెన్నిస్ దిగ్గజం లియాండర్ పేస్ క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. భారతీయ జనతా పార్టీలో చేరారు. ఆ పార్టీ తీర్థాన్ని పుచ్చుకున్నారు. కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు, బీజేపీ రాష్ట్ర మాజీ అధ్యక్షుడు సుకాంత మజుందార్ సమక్షంలో కాషాయ కండువా కప్పుకున్నారు.

అనంతరం పేస్ మీడియాతో మాట్లాడుతూ... గత 40 ఏళ్లుగా టెన్నిస్ కోర్టులో దేశం తరఫున ఆడానని, ఇప్పుడు రాజకీయాల ద్వారా దేశానికి, ముఖ్యంగా యువతకు సేవ చేసేందుకు సిద్ధంగా ఉన్నానని ప్రకటించారు. ప్రధాని మోదీ నేతృత్వంలోని 'ఖేలో ఇండియా' ఉద్యమం అద్భుతమైన పథకమని, అది క్రీడాకారులకు ఎంతో మేలు చేస్తోందని కొనియాడారు. పశ్చిమ బెంగాల్‌తో తనకున్న విడదీయలేని అనుబంధాన్ని గుర్తుచేసుకుంటూ రాబోయే రోజుల్లో ఆ రాష్ట్రంలో బీజేపీ తరఫున విస్తృతంగా ప్రచారం చేస్తానని వెల్లడించారు. దేశం తనపై ఉంచిన ఈ పెద్ద బాధ్యతను చిత్తశుద్ధితో నెరవేరుస్తాననిధీమా వ్యక్తం చేశారు.

ఇది బెంగాల్‌లో బీజేపీకి పెద్ద బూస్ట్ అని సుకాంత మజుందార్, క్రీడల అభివృద్ధికి ప్రభుత్వం తీసుకున్న చర్యలే పేస్‌ను ఆకర్షించాయని కిరణ్ రిజిజు పేర్కొన్నారు. ఇదిలా ఉంటే క్రీడా రంగంలో ఎన్నో మైలురాళ్లను అందుకున్న పేస్ ఇప్పుడు రాజకీయ రంగంలో ఏ విధంగా రాణిస్తారో అని క్రీడ, రాజకీయ విశ్లేషకులు ఆసక్తిగా గమనిస్తున్నారు.

చైతన్య రథం
# సినిమా
బుధవారం 1 ఏప్రిల్ 2026 X

## మూడు ప్రాజెక్టుల లైనప్‌తో నితిన్



టాలీవుడ్ యాక్టర్ నితిన్ పుట్టినరోజు సందర్భంగా కొత్త సినిమాను అనౌన్స్ చేశాడని తెలిసిందే. ఈ చిత్రాన్ని టాలీవుడ్ లీడింగ్ ప్రొడ్యూసర్ సూర్యదేవర నాగవంశీ సితార ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై నిర్మించనున్నారు. ప్రొడక్షన్ నంబర్ 43గా వస్తున్న ఈ చిత్రానికి దర్శకుడెవరనేది మూవీ లవర్స్‌లో క్యూరియాసిటీ పెంచేసింది. తాజాగా దీనిపై క్లారిటీ వచ్చేసింది. ఈ మూవీని కొత్త డైరెక్టర్ టేకోవర్ చేయబోతున్నాడట. ఇదిలావుంటే నితిన్ మరోవైపు ఆయ్ ఫేం అంజి కే మణిపుత్ర డైరెక్షన్‌లో కూడా ఓ సినిమాను చేయబోతుండగా.. దీనికి సంబంధించి చాలారోజుల కిందే అధికారికంగా ప్రకటన కూడా వెలువడింది. అయితే ఈ సినిమా ఎప్పుడు సెట్స్‌పైకి వెళుతుందనేది క్లారిటీ రావాల్సి ఉంది. ఈ మూవీని రుచిర ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై నిఖితా రెడ్డి నిర్మించనుంది. నితిన్ నటించిన ఎక్స్‌ట్రార్డినరీ మ్యాన్, రాబిన్ హుడ్, తమ్ముడు చిత్రాలు బాక్సాఫీస్ వద్ద మూవీ లవర్స్‌ను నిరాశపరిచాయి. కొంతకాలంగా సరైన హిట్ కోసం ఎదురుచూస్తున్నాడు నితిన్. మరి ఇలా బ్యాక్ టు బ్యాక్ త్రీ మూవీస్‌ను లైన్‌లో పెట్టిన నితిన్ ఈసారైనా మంచి బ్రేక్ అందుకుంటాడా..? అన్నది చూడాలి.

## హనుమజ్జయంతికి రామాయణ టీజర్




దర్శకుడు నితేష్ తివారీ తెరకెక్కిస్తున్న ప్రెస్టీజియస్ 'రామాయణ' సినిమాపై అంచనాలు భారీగా ఉన్నాయి. ఇందులో రణ్‌బీర్ కపూర్ రాముడిగా, సాయిపల్లవి సీతగా నటిస్తుండటంతో ప్రేక్షకుల్లో సినిమాపై అదిరిపోయే అంచనాలు క్రియేట్ అయ్యాయి. ఇక ఈ సినిమానుంచి సాలిడ్ ట్రీట్ ఇచ్చేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు. తాజాగా సినిమా టీజర్‌ను హనుమాన్ జయంతి సందర్భంగా ఏప్రిల్ 2న రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అయ్యారు. తాజాగా ఈ టీజర్‌ను అమెరికాలోని లాస్ ఏంజిల్స్‌లో ఒక స్పెషల్ షో వేశారు. ఈటీజర్ సుమారు 2 నిమిషాల 38 సెకన్ల పాటు ఉండబోతున్నట్లు తెలుస్తోంది. ఇందులో రాముడు, సీతతో పాటు రావణుడిగా నటిస్తున్న యష్, హనుమంతుడిగా సన్నీ డియోల్ పాత్రలను పరిచయం చేయనున్నారు. ఈ సినిమాను ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చేందుకు హిందీతో పాటు ఇంగ్లీష్ భాషలో కూడా టీజర్‌ను విడుదల చేస్తున్నారు.

హాలీవుడ్ స్థాయిలో విజువల్స్ ఉండబోతున్నాయని టాక్. ఈ సినిమాకు ఏఆర్ రెహమాన్ మరియు హాలీవుడ్ మ్యూజిక్ డైరెక్టర్ హన్స్ జిమ్మెర్ కలిసి సంగీతం అందిస్తున్నారు. ఇక ఈ చిత్రం తొలి భాగం 2026 దీపావళికి రిలీజ్ చేసేందుకు మేకర్స్ రెడీ అవుతున్నారు.

## అనుష్క మెప్పిస్తుందా?

టాలీవుడ్ స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి 'బాహుబలి' తర్వాత సినిమాల ఎంపికలో జాగ్రత్తగా ముందుకు సాగుతున్న సంగతి తెలిసిందే. అడపాదడపా సినిమాలు చేస్తూ వస్తున్న ఆమె ఇటీవల 'ఘాటీ' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చినా ఆశించిన విజయాన్ని అందుకోలేకపోయింది. అయితే ఇప్పుడు భారీ అంచనాల మధ్య మలయాళంలో తెరకెక్కుతున్న పీరియాడిక్ మూవీ 'కథనార్'తో మరోసారి ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమవుతోంది. శ్రీ గోకులం మూవీస్ బ్యానర్‌పై గోకులం గోపాలన్ నిర్మాణంలో, దర్శకుడు రోజిన్ థామస్ తెరకెక్కిస్తున్న చిత్రంలో అనుష్కతోపాటు జయసూర్య, ప్రభుదేవ , సనూప్ సన్, వినీత్, శాండీ మాస్టర్, హరీష్ ఉత్తమన్ తదితరులు కీలక పాత్రలు పోషిస్తున్నారు. మలయాళంలో రూపొందుతున్న సినిమాను పాన్ ఇండియా స్థాయిలో తెలుగు, తమిళం, కన్నడ, హిందీ భాషల్లో విడుదల చేయాలని మేకర్స్ ప్లాన్ చేస్తున్నారు. తాజాగా విడుదలైన 'కథనార్' ట్రైలర్ ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. విజువల్స్, సెట్టింగ్స్, పీరియాడిక్ బ్యాక్‌డ్రాప్ సినిమాకు ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ట్రైలర్‌లో అనుష్క కనిపించిన తీరు, ఆమె పాత్రలో ఉన్న గంభీరత, మిస్టరీ ఎలిమెంట్స్ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ప్రత్యేకంగా చెప్పాలంటే, ఈ సినిమాలో ఫాంటసీ, హారర్, థ్రిల్లర్ అంశాలను మేళవించి రూపొందించినట్లు ట్రైలర్ ద్వారా స్పష్టమవుతోంది. హాలీవుడ్‌స్థాయి విజువల్ ఎఫెక్ట్స్‌తో సినిమాను రూపొందిస్తున్నట్టు మేకర్స్ చెబుతున్నారు. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై అంచనాలు మరింత పెరిగాయి.

## ప్రస్తుతానికి టైటిల్ పోస్టరే!



పుష్ప-2 ది రూల్ తర్వాత అల్లు అర్జున్ నటిస్తోన్న చిత్రం ఏఏ 22. కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది. అల్లు అర్జున్ బర్త్ డే సందర్భంగా ఏప్రిల్ 8న స్పెషల్ గ్లింప్స్ వీడియో ఉండబోతుందంటూ నెట్టింట వార్తలు హల్‌చల్ చేస్తున్న విషయం తెలిసిందే. అయితే అలాంటిదేమి లేదట. తాజా టాక్ ప్రకారం బర్త్ డేను ఎలాంటి వీడియో కంటెంట్ లేకుండా కేవలం టైటిల్ పోస్టర్‌ను మాత్రమే వదలబోతున్నారట. ఈ విషయాన్ని నిర్మాత బన్నీ వాసు ఓ ఈవెంట్‌లో చెప్పాడు. టైటిల్, పోస్టర్ రాబోతుంది. నాకు తెలిసినంతవరకు విజువల్ కంటెంట్ ఏం రిలీజ్ చేయడం లేదు. ఇది ప్రత్యేకమైన సినిమా అని ప్రకటించినప్పటికీ ప్రస్తుతానికి ఎలాంటి విజువల్ కంటెంట్‌ను రిలీజ్ చేయకుండా వెనక్కి తగ్గారని చెప్పాడు. కాగా ఫాంటసీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌కు సంబంధించి తాజా వార్తతో అభిమానులు నిరాశకు లోనవుతున్నారు. డ్యూడ్ సినిమాతో బ్లాక్ బస్టర్ హిట్టందుకున్న సాయి అభ్యాంకర్ ఈ చిత్రానికి మ్యూజిక్ డైరెక్టర్‌గా పనిచేస్తున్నాడు. అల్లు అర్జున్, అట్లీ కాంబోలో తొలిసారి వస్తున్న సినిమా కావడం.. లీడింగ్ బ్యానర్ అయిన సన్ పిక్చర్స్‌లో వస్తుండటంతో ఈ చిత్రంపై అంచనాలు భారీగానే ఉన్నాయి. ఈ చిత్రాన్ని సన్ పిక్చర్స్ బ్యానర్‌పై కళానిధి మారన్ నిర్మిస్తున్నారు. ఈ మూవీలో బాలీవుడ్ భామ దీపికా పదుకొనే ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. ఇతర నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలపై క్లారిటీ రావాల్సి ఉంది.

## స్పిరిట్.. ఇంకా ఇంకా లేట్



పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ వరుస సినిమాలతో బిజీగా ఉన్న సంగతి తెలిసిందే. బ్లాక్‌బస్టర్ దర్శకుడు సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రాబోతున్న 'స్పిరిట్' చిత్ర షూటింగ్ ఇప్పటికే ప్రారంభించాడు ఈస్టార్ హీరో. అయితే, ఈ చిత్ర షూటింగ్ మరోసారి వాయిదా పడింది. నిజానికి సినిమా గత ఏడాదే మొదలవ్వాలి. కానీ ప్రభాస్ ఇతర సినిమాలవల్ల 2026కి వెళ్ళింది. ఇప్పుడు 'రాజా సాబ్' తర్వాత పరిస్థితులు మారడంతో,సినిమా షూటింగ్ మరికొంత కాలం ఆలస్యం కానుంది. ప్రస్తుతం ప్రభాస్ 'ఫౌజీ' సినిమాకు ప్రాధాన్యత ఇస్తున్నాడు. ఈ సినిమాపై భారీగా డబ్బు ఖర్చు చేయడంతో, దీనిని త్వరగా పూర్తిచేసి ఈ ఏడాదే విడుదల చేయాలని ఆయన నిర్ణయించుకున్నారు. అలాగే, 'కల్కి 2898 ఏడి' సీక్వెల్ షూటింగ్ కూడా ఫిబ్రవరిలో మొదలైంది. అమితాబ్ బచ్చన్, కమల్ హాసన్‌వంటి స్టార్స్ డేట్స్ ఇచ్చి ఉండటంతో, ప్రభాస్ త్వరలోనే ఆ సెట్స్‌లో జాయిన్ కానున్నాడు. ఈ రెండు సినిమాలవల్ల 'స్పిరిట్' ఆలస్యమైనా, షూటింగ్ మాత్రం ఆగలేదు. ఇప్పటికే ప్రభాస్ లేకుండా గోవాలో ఒక షెడ్యూల్ పూర్తి చేశాడు సందీప్ రెడ్డి వంగా. చిన్న చిన్న ఆలస్యాలు ఉన్నప్పటికీ, ముందుగా ప్లాన్ చేసినట్లుగానే మార్చి 5, 2027న 'స్పిరిట్' సినిమాను విడుదల చేసేందుకు చిత్ర యూనిట్ సిద్ధమవుతోంది.

## ఓటీటీకి 'హే బలవంత్'



టాలీవుడ్ లో తనదైన నటనతో గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరో సుహాస్ నటించిన తాజా చిత్రం 'హే బలవంత్'. విడుదలకు ముందు ఈ సినిమా టైటిల్ 'హే భగవాన్' నుండి'హే బలవంత్'గా మారడంతో ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. గోపి అచ్చర దర్శకత్వం వహించిన ఈచిత్రంలో సుహాస్ తన గత సినిమాలకంటే భిన్నమైన పాత్రలో కనిపించి మెప్పించే ప్రయత్నం చేశారు. థియేటర్లలో ఈ సినిమాకు మిశ్రమ స్పందన లభించినప్పటికీ,సుహాస్ నటనకు మాత్రం మంచి మార్కులే పడ్డాయి.ప్రస్తుతం ఈ సినిమా ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫారమ్ జీ 5లో స్ట్రీమింగ్ అవుతోంది. థియేటర్లలో మిస్ అయిన ప్రేక్షకులకు ఇది ఒక మంచి అవకాశం. తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో కూడా ఈ చిత్రం అందుబాటులోకి వచ్చింది. ఇక హిందీ వెర్షన్ త్వరలోనే మరో ఓటీటీ ప్లాట్‌ఫారమ్ ద్వారా విడుదలయ్యే అవకాశం ఉంది. డిజిటల్ వేదికపై ఈ సినిమాకు వైడర్ ఆడియన్స్ లభిస్తారని చిత్రయూనిట్ ధీమాగా ఉంది. త్రిశూల్ విజనరీ స్టూడియోస్ బ్యానర్‌పై రూపొందిన ఈచిత్రంలో శివాని నగరం హీరోయిన్‌గా నటించగా,సీనియర్ నటుడు వి.కె. నరేష్ కీలక పాత్ర పోషించారు. వెన్నెల కిషోర్, సుదర్శన్, బాబు మోహన్, అన్నపూర్ణమ్మ తదితరులు ఈ సినిమాలో ఇతర పాత్రల్లో నటించారు. వివేక్ సాగర్ అందించిన సంగీతం సినిమాకు అదనపు బలాన్ని చేకూర్చింది. విభిన్నమైన కథాంశంతో సాగే ఈ 'హే బలవంత్' ఓటీటీ ప్రేక్షకులను ఏమేరకు ఆకట్టుకుంటుందో చూడాలి.

## నాగ్ సరసన ఐశ్వర్య రాజేష్



అక్కినేని నాగార్జున కెరీర్‌లో ఎంతో ప్రతిష్టాత్మకమైన 100వ చిత్రం 'లాటరీ కింగ్' గురించి ఒక ఆసక్తికరమైన వార్త బయటకు వచ్చింది. ఈ భారీ ప్రాజెక్ట్‌లో టాలెంటెడ్ నటి ఐశ్వర్య రాజేష్ హీరోయిన్‌గా ఎంపికైనట్టు సమాచారం. యాక్షన్ మరియు ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న సినిమాలో సీనియర్ నటి టబు కూడా కీలక పాత్రలో నటిస్తుండటం విశేషం. వెంకటేష్ సరసన 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఐశ్వర్య రాజేష్, ఇప్పుడు కింగ్ నాగార్జునతో జోడీ కట్టడంపై ఫిల్మ్ నగర్ వర్గాల్లో ఆసక్తి నెలకొంది. వీరిద్దరి కాంబినేషన్ ఈ సినిమాకు కొత్తదనాన్ని ఇస్తుందని భావిస్తున్నారు. ఈ చిత్రానికి రా కార్తీక్ దర్శకత్వం వహిస్తున్నారు. నాగార్జునవంటి స్టార్ హీరో తన ల్యాండ్‌మార్క్ మూవీ కోసం ఒక యువ తమిళ దర్శకుడిని నమ్మడం ఇప్పుడు టాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. 'లాటరీ కింగ్'లో నాగార్జున అత్యంత స్టైలిష్‌గా కనిపించబోతున్నారని తెలుస్తోంది. గతంలో ఆయన నటించిన శివ, రక్షకుడు, కూలీవంటి చిత్రాల గెటప్పుల స్ఫూర్తితో ఇందులో రకరకాల వేరియేషన్స్ ఉంటాయని సమాచారం. ఐశ్వర్య రాజేష్ నటనకు స్కోప్ ఉన్న పాత్రలో కనిపిస్తుండగా, టబు ఉండటం సినిమాపై అంచనాలను మరింత పెంచింది. నాగార్జున కెరీర్‌లో ఈ 100వ చిత్రం ఒక చిరస్మరణీయమైన సినిమాగా నిలుస్తుందని అభిమానులు ఆశిస్తున్నారు.